RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 22 సంచిక : 138 ఆదివారం, నవంబర్ 08, 2026 , పేజీలు - 12 వెల : 2/-

మాట తప్పడు.. మడమ తిప్పడు..
బెదిలింపులకు బయపడడు..
కుట్రలకు వెనుకడుగు వెయ్యడు..
ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని..
రైతు రాజ్యమే తన లక్ష్యమని..
తపించే జననాయకుడు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

గౌ॥ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి

జన్మదిన శుభాకాంక్షలు

డా॥ ఆర్వపల్లి శ్రీనివాస్ వంజరి
గోషామహల్ కాంగ్రెస్ నాయకులు
తెలంగాణ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (జేపీసీ)
ప్రధాన కార్యదర్శి

RV Graphics 9966688839

హుగ్గేల్లి వద్ద కారు బోల్తా ఇద్దరికి గాయాలు





జహీరాబాద్ నవంబర్ 7 ప్రజాబలం ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ :మండలంలోని హుగ్గెల్లి వద్ద 65వ నంబరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ కారు అదుపు తప్పి బోల్తా పడటంతో ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని బీదర్ జిల్లా మనెల్లికి చెందిన సిద్దన్న, మొగులప్ప కారులో హైదరాబాద్ నుంచి తమ స్వగ్రామానికి బయలుదేరారు. హుగ్గెల్లి వద్దకు రాగానే దట్టమైన పొగమంచు కారణంగా కారు అదుపుతప్పి బోల్తా పడింది. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది శ్రీనివాస్, విజయ్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మర్పల్లి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

కొమిశేడ్పల్లి బి ఆర్ఎస్ నాయకులు నాయబ్ గౌడ్ తెలిపారు



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 7(ప్రజా బలం) వికారాబాద్ జిల్లా:మర్పల్లి మండలం అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మర్పల్లి మండలశీ కొంషేడ్పల్లి బి.ఆర్.ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.పట్టభద్రుల ఓటరు నమోదు, అవగాహన కార్యక్రమం గురించిమాట్లాడారుహైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను పట్టభద్రుల ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు.పట్టభద్రుల నియోజకవర్గ ఓటరుగా నమోదుకు ఎన్నికల నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారు ఫారం--18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సాధారణంగా సంబంధిత అర్హత తేదీకి కనీసం మూడు సంవత్సరాల ముందు డిగ్రీ లేదా సమానమైన అర్హత పొందిన వారు సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసితులై ఉంటే పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో నమోదు చేసుకునే అర్హత కలిగి ఉంటారని అన్నారు .మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులను గుర్తించి, వారికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని కోరారు పట్టభద్రుడు ఓటరు నమోదుకు దూరం కాకుండా గ్రామాల వారీగా ప్రత్యేక దృష్టి పెట్టి యువత నమోదు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలోసారించాలని మర్పల్లి మండలమాజీ బి ఆర్ఎస్ నాయకుడు మండల రైతు సమన్వయ మాజీ అధ్యక్షులు నాయబ్ గౌడ్, విలేజ్ ప్రెసిడెంట్ వీరన్న గౌడ్, యువ నాయకుడు రమేష్ గౌడ్, యువ నాయకుడు దేవరాజ్, రూప్ చంద్, తెలిపారు

ప్రతి గ్రామానికీ తాగునీరు అందించేందుకు పటిష్ఠ చర్యలు

- రామప్ప జలాశయంలో ఏడాదికి సరిపడా నీటి నిల్వలు
- రూ.18 కోట్లతో 97 గ్రామాల్లో తాగునీటి సరఫరా బలోపేతానికి ప్రతిపాదనలు
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 07 కలెక్టరేట్ : ములుగు జిల్లాలో ప్రతి గ్రామానికి తాగునీటిని అందించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాతోపాటు స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఎల్నినో పరిస్థితుల వల్ల వర్షపాతం, భూగర్భ జలాలు, ఉపరితల నీటి వనరులపై పడే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ చైర్మన్గా జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ ద్వారా గ్రామీణ ఆవాసాలు, పట్టణ స్థానిక సంస్థల పరిధిలో తాగునీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి లేదా అవసరమైనప్పుడు సమావేశమై నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, సరఫరా పరిస్థితిని సమీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నీటి కొరత తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి, ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. జిల్లాకు ప్రధానంగా రామప్ప జలాశయం, గోదావరి నది నుంచి తాగునీరు అందుతోందని తెలిపారు. రామప్ప జలాశయం ద్వారా ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాల్లోని 152 గ్రామాలకు, ములుగు మున్సిపాలిటీకి మిషన్ భగీరథ నీటి సరఫరా జరుగుతోందని వివరించారు. ప్రస్తుతం రామప్ప జలాశయంలో ఒక సంవత్సరానికి సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. గోదావరి నదిపై ఉన్న రెండు ఇంటేక్ వెల్స్, మూడు నీటి శుద్ధి కేంద్రాల ద్వారా తాడ్వాయి, కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాలకు తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు.మిషన్ భగీరథ నీటి సరఫరాకు ప్రత్యామ్నాయంగా స్థానిక నీటి వనరులను వినియోగిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 171 గ్రామ పంచాయతీల పరిధిలో 477 ఆవాసాలకు సంబంధించి 1,639 చేతిపంపులు, 810 సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ మోటార్లు, 335 బావులు ఉన్నాయని వివరించారు. 53 గుత్తికోయ గ్రామాల్లో 48 గ్రామాలకు చేతిపంపుల ద్వారా నీటిని అందిస్తున్నామని, మిగిలిన ఐదు గ్రామాల్లో అవసరాన్ని బట్టి ట్యాంకర్ల ద్వారా ఉచితంగా నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు.తాగునీటి సరఫరాను మరింత బలోపేతం చేసేందుకు రూ.18 కోట్లతో 97 గ్రామాల్లో వాటర్ ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల విస్తరణ, కొత్త బోర్లు, పంపుసెట్ల ఏర్పాటు తదితర పనులకు ప్రతిపాదనలు రూపొందించామని తెలిపారు. ప్రస్తుతం ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల సహకారంతో పంచాయతీ నిధుల ద్వారా ఇప్పటికే 261 చేతిపంపులు, 62 పంపుసెట్లకు మరమ్మతులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించామని వివరించారు.భూగర్భ జలమట్టం తగ్గడం, మరమ్మతులు తదితర కారణాలతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. అవసరమైన చోట సమీప వ్యవసాయ బావులు, బోర్లను అద్దెకు తీసుకోవడం, బోర్లను ఫ్లషింగ్ చేయించడం, బావుల్లో పూడిక తొలగించడం, ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో మరమ్మతులు, నీటి వనరుల పునరుద్ధరణ పనులు చేపట్టి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు.నవంబర్ 15 నుంచి డిసెంబర్ 30 వరకు తాగునీటి సరఫరాపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నవంబర్ రెండో వారంలోగా ఎంపీడీఓల ఆధ్వర్యంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత ఏఈఈలు, ఏఈలు, ఎంపీఓలతో మండల స్థాయి సమావేశాలు నిర్వహించి గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ ఏఈఈలు, ఏఈలు, ఎంపీఓలు, సంబంధిత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో మండల బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యక్రమానికి రోజువారీ కార్యాచరణ రూపొందించాలని సూచించారు.జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ అధికారుల పర్యవేక్షణలో సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో గుర్తించిన సమస్యలను రోజువారీగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైతే ప్రజలు సంబంధిత పంచాయతీ కార్యదర్శి లేదా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీత 91001 20952, జేఈ శిరీష 8712035486 నెంబర్ లకు తెలియజే యాలని కలెక్టర్ సూచిం చారు. తాగునీటిని అవసరమైనంత మేరకే వినియోగించాలని, కుళాయిలను అనవసరంగా తెరిచి ఉంచవద్దని కోరారు. నీటి లీకేజీలు కనిపిస్తే వెంటనే సంబంధిత సిబ్బందికి సమాచారం అందించాలని, నీటి వృథాను అరికట్టేం దుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

నైపుణ్యాభివృద్ధితో యువతకు ఉద్యోగ అవకాశాలు

- టాస్క్ ఉచిత శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి
- ములుగు టాస్క్ కేంద్రం ద్వారా 220 మందికి శిక్షణ.. దాదాపు 100 మందికి ఉద్యోగాలు
- ఉద్యోగాలు పొందిన వారికి సగటున నెలకు రూ.25 వేల వరకు వేతనం
- బీఎఫ్ఎస్ఐ అనుసంధానంతో కొనసాగనున్న ఉచిత శిక్షణ
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 07ములుగు : శనివారం ములుగులోని తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించే బీఎఫ్ఎస్ఐ ప్లేస్మెంట్ లింక్డ్ ట్రైనింగ్, 'మేక్ ఇండియా కేపబుల్' ఉచిత ఉద్యోగ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయడంతో పాటు, ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగాలు సాధించేలా టాస్క్ కేంద్రాల ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందిస్తోందని వివరించారు. ములుగు జిల్లాలోని టాస్క్ కేంద్రం ద్వారా ఇప్పటివరకు 220 మందికి ఉచిత శిక్షణ అందించినట్లు మంత్రి తెలిపారు. ప్రతి బ్యాచ్లో 50 నుంచి 60 మంది శిక్షణ పొందుతున్నారని, శిక్షణ పొందిన వారిలో దాదాపు 100 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఉద్యోగాలు పొందిన వారికి సగటున నెలకు రూ.25 వేల వరకు వేతనం లభిస్తోందని తెలిపారు. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాలకు సంబంధించిన బీఎఫ్ఎస్ఐ అనుసంధానంతో ఉచిత శిక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు మంత్రి వివరించారు. బీఎఫ్ఎస్ఐ ప్లేస్మెంట్ లింక్డ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, 'మేక్ ఇండియా కేపబుల్' కార్యక్రమాల ద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.నిరుద్యోగ యువత తమకు అవసరమైన ఐటీ, ఇతర ఉద్యోగ నైపుణ్య శిక్షణను టాస్క్ కేంద్రంలో పొందాలని మంత్రి సూచించారు. శిక్షణతో పాటు ప్లేస్మెంట్ అవకాశాలు కూడా అందుబాటులో ఉన్నందున యువత ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. నైపుణ్యాలను పెంపొందించుకొని, ఆత్మవిశ్వాసంతో ఉద్యోగాలు సాధించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, టాస్క్ సెంటర్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

ప్రకృతి పరిరక్షణ.. గిరిజనుల ఉపాధే ధ్యేయంగా ఎకో టూరిజం అభివృద్ధి

- పర్యాటక రంగంతో ఆదివాసీలకు స్థిరమైన ఆదాయం.. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు.
- ప్రకృతి వనరులను కాపాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంత్రి సీతక్క.

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 07కలెక్టరేట్ :శనివారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ స్టేట్ ఛాంబర్ లో అటవీ, పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్తో కలిసి మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అటవీ, పర్యావరణ పరిరక్షణ, ఎకో టూరిజం అభివృద్ధి, ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, ఆదివాసీ గిరిజనుల జీవనోపాధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అటవీ, పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా జిల్లాకు వచ్చిన జయేష్ రంజన్కు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ములుగు జిల్లాలోని దట్టమైన అడవులు, కొండలు, వాగులు, జలపాతాలు, సహజసిద్ధమైన ప్రకృతి ప్రాంతాలు పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం కలిగి ఉన్నాయని అన్నారు. జిల్లా భౌగోళిక పరిస్థితులు, ప్రకృతి వనరుల ప్రత్యేకతలకు అనుగుణంగా ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ప్రకృతి అందాలను ఆస్వాదించేలా పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.పర్యాటక అభివృద్ధిలో స్థానిక ప్రజలను, ముఖ్యంగా ఆదివాసీ గిరిజనులను భాగస్వాములను చేయాలని మంత్రి సూచించారు. స్థానికంగా లభించే అటవీ ఉత్పత్తులు, సంప్రదాయ కళలు, ఆహార ఉత్పత్తులను పర్యాటక రంగంతో అనుసంధానం చేయడం ద్వారా వారికి స్థిరమైన ఆదాయ మార్గాలు కల్పించవచ్చని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అటవీ, పర్యావరణ పరిరక్షణ నిబంధనలను పాటిస్తూనే ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు తదితర అత్యవసర సదుపాయాల కోసం చేపట్టే అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల్లో అనవసర జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అటవీ, పర్యావరణ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని జయేష్ రంజన్ను మంత్రి కోరారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలకు మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు.జిల్లా ప్రకృతి సంపదను భవిష్యత్ తరాలకు కాపాడుతూ, స్థానిక ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ దిశగా అటవీ, పర్యావరణ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా



ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



హైదరాబాద్ సంపుటి : 22 సంచిక : 138 ఆదివారం, నవంబర్ 08, 2026 , పేజీలు - 12 వెల : 2/-

ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో గ్లోబల్

పెట్టుబడులకు ప్రోత్సాహం

ప్రపంచస్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

హైదరాబాద్, నవంబరు 7 :

హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఫిన్‌టెక్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు (వ్యాఖ్యానించారు. ఇండస్ట్రీయల్ అండ్ టెక్నాలజీ ఎకోసిస్టమ్ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. హైటెక్ సిటీలో ఆర్థాఫిన్‌టెక్ కార్యాలయాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రపంచస్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్‌లో పరిశోధన, అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యవంతమైన మానవ వనరుల తయారీకి రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్--2047



విజన్‌లో భాగంగా గ్లోబల్ కంపెనీలకు హైదరాబాద్‌ను గమ్యస్థానంగా మారుస్తామని ఉద్ఘాటించారు. బ్యాంకింగ్, అంతర్జాతీయ చెల్లింపులు, డిజిటల్ వాలెట్లలో ఆర్థాఫిన్‌టెక్ సేవలు అందిస్తాయని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

మేడిగడ్డ వద్ద పాతిపెట్టడమే


వాళ్లకు సరైన శిక్ష

- మేడిగడ్డ తామే కట్టామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నేతలు, అది కూలిపోతే మాత్రం బాధ్యత తీసుకోవడం లేదని ముఖ్యమంత్రి విమర్శించారు.
- పాలమూరు జిల్లాను పట్టించుకున్నవాళ్లే లేరు
- కట్టామని చెప్పుకుంటారు
- కూలితే మాత్రం బాధ్యత తీసుకోరు



పాలమూరు :పదేళ్లలో పాలమూరు జిల్లాలో ఏ ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయలేదని, పదేళ్లలో రూ.20 లక్షల కోట్ల బడ్జెట్ చేతికి వచ్చినా ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ వరప్రదాయనిగా మారే ప్రాణ హిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టారని, ప్రాజెక్టు పేరు మార్చి, స్థలం మార్చి, అంచనాలు పెంచి కాళేశ్వరం కట్టారని, కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ హయాంలోనే కట్టారని, అప్పుడే కుప్పకూలిందని విమర్శలు చేశారు. కొడంగల్ నియోజకవర్గం హకీంపేటలో సీఎం పర్యటి చారు. హకీంపేటలో అగ్రి ఎక్స్‌పో స్టాళ్లను పరిశీలించారు. రైతుమేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను సీఎం ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మట్లాడుతూ గత ప్రభుత్వంపై నిప్పులు కురిపించారు.ఎల్‌నినో విషయంలోనూ బీఆర్ఎస్ నేతలు తప్పుడు మిగతా 4లో...

భాగ్యనగరంలో నీటి యుద్ధం



- అక్టోబర్‌లోనే 2.2 లక్షల ట్యాంకర్ల బుకింగ్స్..
- గణాంకాలు చెబుతున్న భయానక నిజాలు..

హైదరాబాద్, నవంబరు 7 :

ఆకాశహర్మ్యాలు, గ్లోబల్ ఐటీ కంపెనీలు, లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలతో అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్న హైద రాబాద్ మహానగరంలో సరికొత్త సంక్షోభం ముంచు కొస్తోంది. నగరంలో భవనాలు ఎంత వేగంగా పైపైకి లేస్తున్నాయో. అంతే వేగంగా భూగర్భ జలాలు అగాధం లోకి జారిపోతున్నాయి. సాధారణంగా ఎండకాలంలో కనిపించే నీటి ఎద్దడి, ఈసారి మిగతా 4లో...

17 ఏళ్ల నిరీక్షణకు తెర

కూకట్‌పల్లి ప్లాట్లపై సుప్రీం కీలక ఆదేశాలు

- కూకట్‌పల్లి ప్లాట్లపై 17 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదం
- కొనుగోలుదారులకు అత్యున్నత న్యాయస్థానంలో భారీ ఊరట
- 14 శాతం వడ్డీ వసూలుపై హైకోర్టుదే తుది నిర్ణయమని స్పష్టీకరణ



హైదరాబాద్, నవంబరు 7 :

కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ఫేజ్-15లో ఇళ్ల కోసం గత 17 ఏళ్లుగా నిరీక్షిస్తున్న కొనుగోలు దారులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వివాదంలో ఉన్న 101 ప్లాట్లను ఈ నెల 23వ తేదీలోగా కొనుగోలుదారుల పేరి ట రిజిస్ట్రేషన్ చేయాలని తెలం గాణ హౌసింగ్ బోర్డును సర్వోన్న త న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ అరుణ్ పల్లిలతో కూడిన ధర్మాసనం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. వాయిదాల మిగతా 4లో...

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల కుటుంబాల్లో

దీపావళి వెలుగులు



సిద్దిపేట జిల్లా, నవంబరు 7:

దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న పేదల సొంతింటి కలను తమ ప్రభుత్వంలో సాకారం చేస్తున్నామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపామని పేర్కొన్నారు. ఈరోజు (శనివారం) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 12వ వార్డులో 'మన ఇందిరమ్మ ఇళ్ల'ల్లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల యజమాని పొన్నం కోమల, సమ్మయ్య ముదిరాజ్ కుటుంబానికి బట్టలు పెట్టి, స్వీట్లు తినిపించి, మంత్రి పొన్నం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దీపావళి సందర్భంగా లబ్ధిదారుడి ఇంట్లో క్రాకర్స్, బాణాసంచా కాల్చి పండుగను చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో పూర్తయిన 2,500కు పైగా ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి సంబరాలు జరుపుతున్నామని మంత్రి పొన్నం తెలిపారు. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. మిగతా 4లో...

'బీజేపీ మన ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా

డ్యామేజ్ చేసింది'?

- గత 12 ఏళ్ల బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య సంస్థలు బలహీనపడ్డాయని సోనియా గాంధీ ఆరోపించారు.
- వ్యవస్థలను పునరుద్ధరించడానికి రాజకీయ పార్టీలు కృషి చేయాలని సోనియా అన్నారు.



హైదరాబాద్: దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ సంస్థలు గత 12 ఏళ్లలో తీవ్రంగా దెబ్బతిన్నాయని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఆరోపిం చారు. అధికార బీజేపీ ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పి ంచారు. దేశ మౌలిక స్వరూపానికి, ప్రజాస్వామ్యానికి జరి గిన నష్టాన్ని ప్రజలు క్రమంగా గుర్తిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో ప్రజాస్వామ్య వ్యవస్థలను పునరు ద్ధరించడానికి రాజకీయ పార్టీలు సమష్టిగా కృషి చేయాల్సి అభిప్రాయపడ్డారు. మీ ప్రముఖ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.
గత పన్నెండేళ్లలో దేశ మౌలిక స్వరూపం, ప్రజాస్వామ్యం, సంస్థలకు తీవ్ర నష్టం జరిగిందని సోనియా గాంధీ అన్నారు. ఈ పరిణామాలను ప్రజలు ఇప్పుడు అర్థం చేసుకోవడం ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని, సుపరిపాలనను తిరిగి తీసుకురాగల సామర్థ్యం భారత ఓటర్లకు ఉందని మిగతా 4లో...

ధరణి పేరిట దోపిడీ- మళ్లీ అధికారానికి ఇప్పటి నుంచే కలలు


- సిఎం కుర్చీ కోసం ప్రతిపక్ష నేత ప్రమాణస్వీకార రిహార్సల్స్
- నందిగామకు ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాలు మంజూరు
- ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగులు నింపుదాం
-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:పేదల కష్టనష్టాలను గమనించి గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తే పదేళ్లపాటు రాష్ట్రంలో పాలన సాగించిన బిఆరఎస్ ప్రభుత్వం పేదల ఇళ్లు, స్థలాలను కొల్లగొట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధరణి పేరిట దోపిడీ, కాళేశ్వరం పేరిట అవినీతికి పాల్పడి రాష్ట్రానికి 8.25లక్షల కోట్ల అప్పులు మిగిల్చిన దొరవారి ప్రభుత్వం కారణంగా నెలకు 6,500 కోట్ల రూపాయిలను ఈ ప్రజా ప్రభుత్వం చెల్లిస్తోందని వివరించారు.

రంగారెడ్డి జిల్లా నందిగామలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రూ. 35 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య, అంగన్‌వాడీ భవనాలు, రూ. 2కోట్లతో జడ్‌పీహెచఎస్ పాఠశాల అదనపు తరగతి గదులు, రూ.10 లక్షలతో ప్రాథమిక పాఠశాల భవనం, రూ.1. 75 కోట్లతో నిర్మించిన ఎంపీడివో కార్యాలయ భవనాలకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగా నూతన తహశీల్దార్ కార్యాలయ భవనం, పాత ఎన్‌హెచ్-7 దిగామ నుండి నర్సప్పగూడ వరకు బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కష్టపడుతుంటే.మరో వైపు రానున్న కాలంలో తానే తొలిసారిగా ముఖ్యమంత్రిని అవుతానన్న భ్రమతో ఓ మాజీమంత్రి ఇప్పటి నుంచే ప్రమాణస్వీకారోత్సవాన్ని రిహార్సల్స్ చేస్తున్నారని ఎద్దేవా







చేశారు. అంతేగాక గతంలో రెండేసి జిల్లాలను పంచుకొని దోపిడీకి పాల్పడిన ఆనాటి మంత్రులు, ప్రముఖులు ఇప్పుడు కనీసం నాలుగేసి జిల్లాలు కావాలంటూ అప్పుడే ఆ నేతపై వత్తిడి తెస్తున్నారని అయితే వారి కలలు కలలుగాక తప్పదని మంత్రి పొంగులేటి జోస్యం చెప్పారు. ముందు నీ నియోజకవర్గంలో గెలువు తర్వాత ముఖ్యమంత్రి పీఠం గురించి ఆలోచించవచ్చునని మంత్రి ఆ నాయకునికి హితవు పలికారు.

ఇప్పటికే రాష్ట్రంలో 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా ఇప్పటికి 2,25,100 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని,అందులో భాగంగా నేటి నుంచి అన్ని ఇందిరమ్మ ఇళ్ళ ముందు మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పేరిట కార్యక్రమాలు నిర్వహించాలని ,దీనిలో ప్రజా ప్రతినిధులు,అధికారులు,కమిటీల సభ్యులు ఇలా అందరూ పాల్గొనాలని మరోసారి మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు.

నందిగామకు మంత్రి వరాల వెల్లువ

స్థానిక శాసనసభ్యులు శంకర్ గారి అభ్యర్థన మేరకు ఈ ప్రాంతానికి ఒక ఆర్డీవో కార్యాలయ భవనం, ఎమ్మార్వో కార్యాలయ భవనం మంజూరు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. అంతేగాక సిద్దాపురంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయకుండా వేరే ప్రాంతానికి తరలిస్తామని,ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. వెంగిరాల గ్రామంలోని భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వేదికపై నుంచే రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. వెంజెళ్లలో కూడా భూసమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం టెండర్లలోనూ మంత్రి పొంగులేటి

కంపెనీకి అనుచిత లబ్ధి



హైదరాబాద్ : కోడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలోనూ మంత్రి పొంగులేటి కంపెనీకి అనుచిత లబ్ధి చేకూర్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియా వేదిక ద్వారా ఆరోపించారు. మంత్రి పొంగులేటి సొంత కంపెనీ టెండర్లలో పాల్గొని, మిగతా కంపెనీలన్నీ నామమాత్రపు పోటీదారులేనని విమర్శించారు.రూ.1,450 కోట్ల నుంచి రూ.6,825 కోట్లకు పెరిగిన ప్రాజెక్టు వ్యయాన్ని పెంచారని పేర్కొన్నా రు. ఎత్తిపోతల పథకం కింద ఉన్న రైతాంగానికి చుక్క నీరు అందకముందే అంచనా వ్యయా న్ని ఐదు రెట్లకు పెంచారని వెల్లడించారు. ట్యాంకర్ల కోసం ప్రజలు ఎదురుచూస్తుంటే ప్రాజెక్టుల మిగతా 4లో...

సంపాదకీయం

బీసీల భవిత మారాలంటే అధికారంలో వాటా కల్పించాలి!

రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న బీసీలు.. విద్య, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగాల్లో ఇంకా వెనుకబాటే.. ఎన్నికల హామీలు అమలయ్యేదెప్పుడు?



తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో బీసీల పాత్ర అత్యంత కీలకమైనది. వ్యవసాయం నుంచి పారిశ్రామిక రంగం వరకు, చేతివృత్తుల నుంచి వ్యాపార రంగం వరకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నుంచి పట్టణ అభివృద్ధి వరకు బీసీ వర్గాలు తమ శ్రమతో సమాజ నిర్మాణంలో కీలక భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర జనాభాలో గణనీయమైన వాటా కలిగిన బీసీలు మాత్రం నేటికీ సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ఆశించిన స్థాయిలో అభివృద్ధి సాధించలేకపోతున్నారు. తరతరాలుగా కష్టపడుతూ సమాజానికి సేవలందిస్తున్న ఈ వర్గాలకు విద్య, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక స్వావలంబన వంటి రంగాల్లో సమాన అవకాశాలు అందకపోవడం సామాజిక న్యాయానికి సవాలుగా మారుతోంది. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ రాజకీయ పార్టీలు బీసీల అభ్యున్నతి గురించి గొప్పగా మాట్లాడుతున్నాయి. అధికారంలో వాటా కల్పిస్తామని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేస్తామని, కులవృత్తులను అభివృద్ధి చేస్తామని హామీలు ఇస్తున్నాయి. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ హామీల అమలులో మాత్రం ఆశించిన పురోగతి కనిపించడం లేదు.**కులగణనతో బీసీలకు కొత్త ఆశలు**తెలంగాణలో బీసీ కులగణన చేపట్టడం సామాజిక న్యాయం దిశగా ఒక కీలక పరిణామం. ఇప్పటివరకు బీసీల జనాభా, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులపై అనేక చర్చలు జరిగినప్పటికీ కులగణన ద్వారా మరింత స్పష్టమైన గణాంకాలు అందుబాటులోకి వచ్చాయి. ఏ వర్గం ఎంతమంది ఉన్నారు? వారి విద్యా స్థాయి ఎలా ఉంది? ఉద్యోగాలు, ఉపాధి, ఆర్థిక పరిస్థితుల్లో ఎలాంటి వెనుకబాటుతనం ఉంది? అనే అంశాలను అర్థం చేసుకోవడానికి ఈ గణాంకాలు ఉపయోగపడతాయి. అయితే కులగణన నిర్వహించడంతోనే ప్రభుత్వ బాధ్యత పూర్తయినట్లు కాదు. సేకరించిన వివరాల ఆధారంగా బీసీలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో తగిన అవకాశాలు కల్పించాలి. జనాభాను లెక్కించడం ఎంత ముఖ్యమో, ఆ జనాభాకు తగిన అభివృద్ధి ఫలాలు అందించడం అంతకంటే ముఖ్యం. కులగణన గణాంకాలు కేవలం ప్రభుత్వ రికార్డులకే పరిమితం కాకుండా బీసీల జీవితాల్లో వాస్తవ మార్పులకు పునాదిగా మారాలి.**రాజకీయ ప్రాతినిధ్యమే సామాజిక న్యాయానికి పునాది**బీసీలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ చాలాకాలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ రాష్ట్రవ్యాప్తంగా బలంగా ఉంది. ఈ విషయంలో శాసనపరమైన, న్యాయపరమైన అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించాలి. బీసీలకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం జరగకుండా చూడాలి. గ్రామపంచాయతీల నుంచి మండల, జిల్లా పరిషత్‌ల వరకు బీసీలకు తగిన ప్రాతినిధ్యం లభించాలి. శాసనసభ, శాసనమండలి, పార్లమెంటులోనూ వారి గొంతుక వినిపించే అవకాశం ఉండాలి. రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా పరిగణించకుండా పార్టీ నిర్ణయాలు, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో భాగస్వాములను చేయాలి. జనాభాలో గణనీయమైన వాటా ఉన్నప్పటికీ అధికార నిర్ణయాల్లో తగిన స్థానం లేకపోవడం బీసీ సమాజంలో అసంతృప్తికి కారణమవుతోంది. రాజకీయంగా బలపడినప్పుడే తమ సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాలు సాధించుకునే అవకాశం ఉంటుంది.**విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఏదీ?**బీసీ సమాజ అభివృద్ధికి విద్య అత్యంత ముఖ్యమైన ఆయుధం. పేదరికం, నిరక్షరాస్యత, ఆర్థిక ఇబ్బందులను అధిగమించాలంటే విద్యకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. అయితే బీసీ విద్యార్థులు నేటికీ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఉపకార వేతనాల చెల్లింపులో జాప్యం కారణంగా పేద విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించే తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆశపడుతున్నారు. కానీ ప్రభుత్వ సహాయం సకాలంలో అందకపోవడంతో అప్పులు చేసి ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొంతమంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువులకు దూరమవుతున్నారు. ఇది వారి భవిష్యత్తుపైనే కాకుండా మొత్తం సమాజ అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. అందువల్ల ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో విడుదల చేయాలి. బీసీ గురుకుల పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలను విస్తరించాలి. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ, డిజిటల్ విద్యా సదుపాయాలు కల్పించాలి. పేద విద్యార్థులు ఆర్థిక కారణాలతో ఉన్నత విద్యకు దూరం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.**ఉన్నత విద్య ఉన్నా ఉద్యోగాలు కరువు**బీసీ యువతలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. డిగ్రీలు, పీజీలు, సాంకేతిక విద్యలు పూర్తిచేసినప్పటికీ తగిన ఉద్యోగాలు లభించక చాలామంది యువత నిరాశకు గురవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. మరోవైపు ప్రైవేటు రంగంలోనూ ఆశించిన అవకాశాలు లభించడం లేదు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండటంతో కొంతమంది యువత తమ చదువుకు తగిన ఉద్యోగాలు కాకుండా తక్కువ వేతనాలకు పనిచేయాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని మార్చేందుకు బీసీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాలి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమలు, వ్యాపార రంగాల్లోకి అడుగుపెట్టే యువతకు ఆర్థిక సహాయం అందించాలి. బ్యాంకు రుణాలు, సబ్సిడీలు సులభంగా లభించేలా చర్యలు తీసుకోవాలి. కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి బీసీ యువత ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సహించాలి.**కులవృత్తులకు ఆధునిక సాంకేతికత జోడించాలి**బీసీ వర్గాల్లో అనేక కులాలు తరతరాలుగా సంప్రదాయ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నాయి. నాయీబ్రాహ్మణులు, రజకులు, కుమ్మరులు, కమ్మరులు, వడ్రంగులు, మేదరులు, గౌడలు, యాదవులు, ముదిరాజులు, పద్మశాలీలు తదితర వృత్తిదారులు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారు. ఒకప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఈ వృత్తులు ఆధునికీకరణ, యంత్రాల వినియోగం, మార్కెట్ పోటీ కారణంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. పెట్టుబడి లేకపోవడం, ఆధునిక పనిముట్లు అందుబాటులో లేకపోవడం, ఉత్పత్తులకు సరైన ధర లభించకపోవడం వల్ల వృత్తిదారుల ఆదాయం తగ్గుతోంది. యువత సంప్రదాయ వృత్తులపై ఆసక్తి కోల్పోతుండటంతో కొన్ని వృత్తులు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కులవృత్తుల పరిరక్షణకు ప్రత్యేక విధానం తీసుకురావాలి. ఆధునిక యంత్రాలు, పనిముట్లు, నైపుణ్య శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి. వృత్తిదారులు తయారుచేసే వస్తువులకు మార్కెట్‌లో తగిన గుర్తింపు, ధర లభించేలా సహకరించాలి. సంప్రదాయ వృత్తులను ఆధునిక వ్యాపారాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి.

(మొదటి పేజీ తరువాయి)

మేడిగడ్డ వద్ద పాతిపెట్టడమే



ప్రచారం చేస్తున్నారని, దానివల్ల ప్రపంచవ్యాప్తంగా కరవు వస్తే తెలంగాణలోనే వచ్చినట్లు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పక్కనుండి కట్టించానని హరీశ్‌రావు గొప్పగా చెప్పుకున్నారని, తన పేరు హరీశ్‌రావు కాదని, కాళేశ్వరరావు అని నాటి గవర్నర్‌తో భజన చేయించుకున్నారని ఎద్దేవా చేశారు. తామే కట్టామని గొప్పలు చెప్పుకున్న వాళ్లు ఇప్పుడు మేడిగడ్డ కూలిపోతే ఎందుకు బాధ్యత వహించట్లేదని నిలదీశారు.మేడిగడ్డ వద్ద వాళ్లను పాతిపెట్టడమే వాళ్లకు సరైన శిక్ష అని సీఎం నిప్పులు చెరిగారు. మేడిగడ్డ బ్యారేజీలో నీళ్లు నిల్వ లేకపోతే కన్నెపల్లి పంపులు పనిచేయవని, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల్లోనూ నీళ్లు నిల్వ చేయలేని దుస్థితి అని పేర్కొన్నారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ నేతలు అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. మేడిగడ్డతో సంబంధం లేకుండా నీళ్లు ఎత్తిపోసేది ఉంటే మరి అది ఎందుకు కట్టినట్లు? అని నిలదీశారు. పదేళ్లపాటు పాలమూరు జిల్లాను పట్టించుకున్నవాళ్లే లేరని వెల్లడించారు.

భాగ్యనగరంలో నీటి యుద్ధం

వర్షాకాలం ముగిసే అక్టోబర్ నాటికే తీవ్రరూపం దాల్చడం నగర భవిష్యత్తుకు ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. స్నానాలకు, వంటలకు నీళ్లు దొరక్క హాస్టళ్లు, ఐటీ ఉద్యోగులు, సాధారణ పౌరులు అల్లాడుతుండగా.. వాటర్ ట్యాంకర్ల కోసం నగరవాసులు రోడ్డెక్కాల్సిన దుస్థితి ఏర్పడింది.భూగర్భ జలశాఖ సేకరించిన తాజా అధ్యయనాలు నగరంలో క్షీణిస్తున్న నీటి నిల్వల వాస్తవాలను తేటతెల్లం చేస్తున్నాయి.రాష్ట్ర సగటు: తెలంగాణ వ్యాప్తంగా 554 మండలాల్లో పరిశీలిస్తే సగటు భూగర్భ జలమట్టం 8.28 మీటర్లు (సుమారు 27 అడుగులు)గా ఉంది.హైదరాబాద్ పరిస్థితి: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సగటు నీటిమట్టం 7.17 మీటర్లు (సుమారు 23.5 అడుగులు) కాగా, నగరంలోని దాదాపు 31 శాతం ప్రాంతాల్లో నీటిమట్టం ప్రమాదకర స్థాయి కంటే ఎక్కువ లోతుకు పడిపోయింది.కూకట్‌పల్లిలో తీవ్ర సంక్షోభం: కూకట్‌పల్లి పరిశీలన కేంద్రంలో జలమట్టం ఏకంగా 48.35 మీటర్ల లోతుకు (దాదాపు 159 అడుగులు) పడిపోయింది. ఇది సుమారు 16 అంతస్తుల భవనం ఎత్తుకు సమానం. ఒక్క ఏడాది వ్యవధిలోనే ఇక్కడ నీటిమట్టం మరో 3.86 మీటర్లు (దాదాపు 12.7 అడుగులు) అడుగంటింది.జలమండలి చరిత్రలోనే రికార్డు: అక్టోబర్‌లోనే 2.2 లక్షల ట్యాంకర్లు! నగరంలో నీటి కొరత తీవ్రతను ట్యాంకర్ల బుకింగ్ గణాంకాలు స్పష్టంగా రుజువు చేస్తున్నాయి. గతేడాది అక్టోబర్‌లో 87 వేల ట్యాంకర్లు బుక్ కాగా.. ఈ ఏడాది అక్టోబర్‌లో ఏకంగా 2.2 లక్షల ట్యాంకర్లు బుక్ అయ్యాయి.సాధారణ వర్షాకాలంలో రోజుకు 1,500 నుంచి 2,000 ట్యాంకర్ల డిమాండ్ ఉండగా, ప్రస్తుతం ప్రతిరోజూ 7 వేలకు పైగా ట్యాంకర్లు బుక్ అవుతున్నాయి.మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, మణికొండ, కూకట్‌పల్లి, అమీర్‌పేట్ వంటి ఐటీ, రెసిడెన్షియల్ ప్రాంతాల్లో బుక్ చేసిన ట్యాంకర్ రావడానికి 2 నుంచి 3 రోజుల సమయం పడుతోంది.డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్యాంకర్ ఆపరేటర్లు ఒక్కో ట్యాంకర్‌కు ?2,000 నుంచి ?3,000 వరకు వసూలు చేస్తూ సామాన్యుల జేబులను గుల్ల చేస్తున్నారు. హాస్టళ్లు, పీజీలలో నీటి కొరత తాళలేక తాత్కాలికంగా మూసివేసే ఆలోచనలో నిర్వాహకులు ఉన్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

'బీజేపీ మన ప్రజాస్వామ్యాన్ని



తనకు విశ్వాసం ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలో నుంచి వెళ్లిపోయిన తర్వాత కూడా వ్యవస్థలను పునరుద్ధరించడం అంత సులభం కాదని అభిప్రాయపడ్డారు. ఇందుకు కొంత సమయం పడుతుందని, రాజకీయ పార్టీల నుంచి గట్టి ప్రయత్నం అవసరమని చెప్పారు. ప్రజలు ప్రస్తుతం అసహనానికి గురవుతున్నారని, దేశంలో జరుగుతున్న పరిణామాలను గుర్తిస్తున్నారని అన్నారు. అయినప్పటికీ తాను ఆశావాదంతో ఉన్నానని, దేశంలో మళ్లీ మంచి పాలన రావడాన్ని ప్రజలు స్వాగతిస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.
ఎమర్జెన్సీపై ఇందిరా గాంధీ నిర్ణయం
1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీపై కూడా సోనియా గాంధీ తన అభిప్రాయాలను వెల్లడించారు. ఆ 21 నెలల కాలంలో ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షలు విధించినప్పటికీ, ఆ తర్వాత ఇందిరా గాంధీ పరిస్థితిని గుర్తించి ప్రజాస్వామ్య మార్గంలోనే ముందుకెళ్లారని చెప్పారు. ఎమర్జెన్సీ ముగిసిన తర్వాతే, ఆ సమయంలో జరిగిన పరిణామాల తీవ్రత తనకు పూర్తిగా అర్థమైందని తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేయడంతో పాటు హెబియస్ కార్పస్ హక్కును కూడా నిలిపివేశారని గుర్తుచేశారు. అయితే అప్పటి చర్యలన్నీ రాజ్యాంగబద్ధంగానే జరిగాయని ఆమె వ్యాఖ్యానించారు.
ఆ కాలం నాటి పరిస్థితులను ఇందిరా గాంధీ కోణంలో పరిశీలిస్తే, ఆమె ఎదుర్కొన్న సవాళ్లు అర్థమవుతాయని సోనియా అన్నారు. హింసాత్మక నిరసనలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా రవాణా వ్యవస్థలకు నిప్పు పెట్టడం, విస్తృత స్థాయిలో అశాంతి నెలకొనడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయని వివరించారు. అంతేకాకుండా అధికార యంత్రాంగం, సాయుధ దళాలు ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించాలనే పిలుపులు కూడా వచ్చాయని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ విధించినప్పటికీ, ఆ తర్వాత ఇందిరా గాంధీ ప్రజాస్వామ్య ప్రక్రియకు తిరిగి వచ్చారని సోనియా గుర్తుచేశారు. పరిస్థితులను స్వయంగా సమీక్షించి 1977 మార్చిలో సార్వత్రిక ఎన్నికలకు పిలుపునిచ్చారని చెప్పారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన అరాచకాలు, దురాగతాలపై అనంతరం బహిరంగంగా విచారం వ్యక్తం చేసి క్షమాపణలు చెప్పారని తెలిపారు. గతంలో జరిగిన పరిణామాలను, ఆ తర్వాతే సరైన దృక్పథంతో విశ్లేషించగలమని సోనియా అభిప్రాయపడ్డారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన తప్పులను గుర్తించి ఎన్నికలకు వెళ్లిన విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.
తన ఆత్మకథలో ప్రేమకథ
ఇంటర్వ్యూలో తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' గురించి కూడా సోనియా గాంధీ మాట్లాడారు. ఈ పుస్తకం కేవలం తన వ్యక్తిగత ప్రేమకథ మాత్రమే కాదని, తన జీవితంలో చోటుచేసుకున్న అనేక కీలక పరిణామాలను వివరిస్తుందని చెప్పారు. మాజీ ప్రధాని, తన భర్త రాజీవ్ గాంధీతో పరిచయం, ఆయన కుటుంబంతో ఏర్పడిన అనుబంధం, ఆ కుటుంబం ద్వారా భారతదేశంతో తనకు ఏర్పడిన సంబంధం వంటి విషయాలను ఇందులో వివరించినట్లు తెలిపారు. రాజీవ్ కుటుంబాన్ని, ఈ దేశాన్ని ప్రేమించడం మొదలుపెట్టిన తీరు ఇందులో ఉంటుందని చెప్పారు.
రాజీవ్ గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు, ఆ త్యాగాల వెనుక ఉన్న లక్ష్యాలకు ముప్పు ఏర్పడటం, కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతున్న పరిస్థితులు తనను ప్రజా జీవితంలోకి వచ్చేలా చేశాయని సోనియా వెల్లడించారు. ఇంతకాలం తన జీవితంలోని ఈ విషయాల గురించి మాట్లాడాలనే ఆసక్తి తనకు లేదని, అయితే ఇప్పుడు వాటిని పుస్తక రూపంలో పంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పేరుతో వెలువడిన ఈ స్వీయచరిత్రలో సోనియా గాంధీ జీవిత ప్రయాణాన్ని వివరించారు. యుద్ధానంతర ఇటలీలో గడిపిన బాల్యం నుంచి భారతదేశానికి రావడం వరకు జరిగిన పరిణామాలను ఇందులో పొందుపరిచినట్లు ఆమె పేర్కొన్నారు.

ఎత్తిపోతల పథకం టెండర్లలోనూ మంత్రి

పేరుతో తెలంగాణ సంపదను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు.2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం రూ.6,825 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో అంచనా వ్యయాన్ని భారీగా పెంచుతూ, టెండర్ల ప్రక్రియను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. టెండర్లలో పారదర్శకతకు తావులేకుండా, తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు దక్కేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని మండిపడ్డారు.ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచి కాంట్రాక్టుల ద్వారా లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌కు క్రోనీ క్యాపిటలిజం, బహిరంగ దోపిడీ అనే పదాలు కూడా సరిపోవని అన్నారు.ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించి, ఇలాంటి దోపిడీకి సరిపోయే కొత్త పదాన్ని సూచించాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేస్తూ, టెండర్ల ప్రక్రియలోనూ తమకు అనుకూలమైన కంపెనీలకే ప్రయోజనం చేకూర్చే కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు.

డిండికి నీళ్లు తీసుకురావడం

సందర్శించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత మాట్లాడుతూ.. బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి ఉల్పర, శివన్నగూడెంకు నేరుగా గోదావరి నీళ్లు ఇవ్వవచ్చని చెప్పారు. తాము తీసుకొచ్చిన ప్రతిపాదన ఎలాంటిదో, ఎంత ఉపయోగకరమైనదో ఈ జిల్లాకు చెందిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలుసుకోవాలని అన్నారు. అవసరమైతే ఇంజినీర్లతో తనిఖీ చేయించుకోవాలని సూచించారు. ఎస్ఎల్‌బీసీ పనులు నత్తనడకన సాగుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్ల సొరంగంలో కార్మికులు మృతిచెందారని ఆరోపించారు. గత ప్రభుత్వం టన్నెల్‌ను కొంత నిర్లక్ష్యం చేసిందని, అందుకు తాను క్షమాపణలు చెబుతున్నట్లు కవిత చెప్పుకొచ్చారు.గోదావరి, కావేరి నదుల అనుసంధానం తుపాకులగూడెం వద్దే జరగాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేసుగుర్రం అనుకుంటే కీలు గుర్రం అయ్యిందని, సీఎం రేవంత్ చెప్పిందే మళ్లీ మళ్లీ చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని, బీఆర్ఎస్ నిద్రమత్తును వదిలించాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను గెలిపించాలని కవిత కోరారు. మరోవైపు, పంటలు వేయొద్దంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏమి ఇస్తుందో చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.

దీపావళి తర్వాత తెలంగాణవ్యాప్తంగా

భారత్ సమ్మిట్ నిర్వహణకు మేము వ్యతిరేకం కాదు. తెలంగాణకు పరిశ్రమలు, పెట్టుబడులు వస్తే మేము ఆహ్వానిస్తాం. కానీ రైతులను ఇబ్బంది పెడితే మాత్రం ఊరుకోము. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యతను పక్కనపెట్టి.. ఢిల్లీలో రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం మంచి పద్ధతి కాదు. రైతులపై గల బాధ్యతలను మరచి.. రాష్ట్రం కేంద్రంపై నేరాలను నెట్టేందుకు ప్రయత్నిస్తోంది' అంటూ రాంచందర్ రావు తీవ్రంగా విమర్శించారు.

విశాఖ వేదికగా గ్లోబల్ సమ్మిట్ ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా

ఈ సదస్సులో 59 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొననున్నారు. ప్రపంచ దేశాల ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలు, సాంకేతిక నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం.ఈ సదస్సు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు సీఐఐ ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఈ సదస్సు ద్వారా ప్రపంచానికి తెలియజేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలు, అంకుర సంస్థలను అనుసంధానించడం ద్వారా చర్చలను వాణిజ్య, సాంకేతిక భాగస్వామ్యాల దిశగా నడిపించాలని సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు సురక్షితం, సులభతరం అనే భరోసాను ప్రపంచ పారిశ్రామికవేత్తలకు కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, సెమికండక్టర్ రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.ఈ సదస్సులో మొత్తం 1,250 మందికి పైగా దేశ, విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని అంచనా. వీరిలో 15 మంది విదేశీ మంత్రులు, 40 మందికి పైగా అంతర్జాతీయ వక్తలు, 350 మంది విదేశీ ప్రతినిధులు, 900 మంది భారతీయ ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్, నేపాల్, యూఏఈ, కెనడా, ఈజిప్ట్ వంటి అనేక దేశాల నుంచి ప్రభుత్వ ప్రతినిధులు, మంత్రులు హాజరుకానున్నారు. అలాగే, ప్రపంచ ఆహార కార్యక్రమం, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొంటారు.
రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ఆరు కీలక అంశాలపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి. వాణిజ్యం-పెట్టుబడులు, వ్యవసాయం-ఆహార భద్రత, నైపుణ్యాలు-అంతర్జాతీయ ఉపాధి, టెక్నాలజీ-భవిష్యత్ పరిశ్రమలు, స్వచ్ఛ ఇంధనం-సుస్థిర వృద్ధి వంటి అంశాలపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. వ్యాపార సంస్థల మధ్య కొత్త ఒప్పందాలు, భాగస్వామ్యాలను ప్రోత్సహించేందుకు 400కు పైగా బిజినెస్ టు బిజినెస్ (బీటుబీ), ప్రభుత్వాలతో పరిశ్రమల సంప్రదింపుల కోసం బిజినెస్ టు గవర్నమెంట్ (బీటుజీ) సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊపు వస్తుందని, రాష్ట్ర యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల కుటుంబాల్లో

రెండో దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను వారం పది రోజుల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడం లబ్ధిదారుల కుటుంబాలకు ఎంతో సంతోషకరమైన విషయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

17 ఏళ్ల నిరీక్షణకు తెర



చెల్లింపుల్లో జాప్యం జరిగిన వారి నుంచి 14 శాతం వడ్డీ వసూలు చేయాలా? వద్దా? అనే అంశాన్ని హైకోర్టు తేల్చే వరకు వేచి చూడాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే, వడ్డీ వివాదం తేలే వరకు కొనుగోలుదారులను ఇబ్బంది పెట్టకూడదని పేర్కొంటూ, తక్షణమే రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. హైకోర్టులో కేసు పరిష్కారమయ్యే వరకు ఈ ఇళ్లను ఇతరులకు విక్రయించడం లేదా బదిలీ చేయడం వంటి చర్యలు చేపట్టరాదని అటు హౌసింగ్ బోర్డుకు, ఇటు కొనుగోలుదారులకు న్యాయస్థానం ఆంక్షలు విధించింది. 2009లో హౌసింగ్ బోర్డు 'సంపూర్ణం' పథకం కింద కేపీహెచ్‌బీలో ఇళ్లను కేటాయించింది. తొలుత ఫ్లాట్ ధరను రూ.30.80 లక్షలుగా నిర్ణయించి, ఆ తర్వాత దానిని రూ.47.85 లక్షలకు పెంచడంతో వివాదం మొదలైంది. నిర్మాణంలో జాప్యం, అదనపు ధరల వసూలుపై కొనుగోలుదారులు వినియోగదారుల ఫోరం నుంచి జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ) వరకు న్యాయపోరాటం చేశారు. బోర్డు వైపు నుంచే జాప్యం జరిగిందని నిర్ధారించిన ఎన్‌సీడీఆర్‌సీ, కొనుగోలుదారుల నుంచి 14 శాతం వడ్డీ వసూలు చేయడం సమర్థనీయం కాదని గతంలో తీర్పునిచ్చిందిఈ తీర్పును సవాలు చేస్తూ హౌసింగ్ బోర్డు తొలుత హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా.. తమ వైపు నుంచి జరిగిన ఆలస్యానికి 6 శాతం వడ్డీ చెల్లిస్తామని, అయితే కొనుగోలుదారుల నుంచి మాత్రం 14 శాతం వడ్డీ వసూలుకు అనుమతించాలని బోర్డు కోరింది. బోర్డు వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, బాధితుల 17 ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది.

64 టెస్టులు, 229 వికెట్లు.. అరంగేట్రం చేసిన రోజే వీడ్కోలు చెప్పిన టీమిండియా స్టార్ ప్లేయర్..!



మహ్మద్ షమీ శుక్రవారం (నవంబర్ 6) టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. టెస్ట్ అరంగేట్రం వార్షికోత్సవం రోజునే, ఓ భావోద్వేగ వీడియో సందేశంతో ఈ నిర్ణయాన్ని వెల్లడించాడు. "నేను వైట్ జెర్సీని వదులుతున్నాను, కానీ దానితో ముడిపడిన జ్ఞాపకాలను ఎప్పటికీ వదలను" అని అతడు పేర్కొన్నాడు. తన ఎదుగుదలకు సహకరించిన బీసీసీఐ, క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగల్ (జూదీ)కు కృతజ్ఞతలు తెలిపాడు. కలల అరంగేట్రం.. షమీ 2013 నవంబర్‌లో కోల్‌కతాలో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌తో టెస్ట్ అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్‌లోనే తొమ్మిది వికెట్లు తీసి భారత్‌ను గెలిపించాడు. నిర్ణయాత్మక ఇన్నింగ్స్‌లో కేవలం 47 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా గడ్డపై 2019 ఆరంభంలో భారత్ సాధించిన చారిత్రక టెస్ట్ సిరీస్ విజయంలో షమీ కీలక సభ్యుడు. చివరి టెస్టు.. షమీ ఆడిన చివరి టెస్టు 2023 జూన్‌లో లండన్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన 2023-25 డబ్ల్యూటీసీ ఫైనల్. ఆ మ్యాచ్‌లో భారత్ 209 పరుగుల తేడాతో ఘోరంగా ఓడింది. ఆ తర్వాత టెస్ట్ జట్టు ఎంపికల్లో అతడిని పరిగణించలేదు. మూడేళ్లకు పైగా ఎదురుచూసిన షమీ, చివరికి ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు ప్రకటించాల్సి వచ్చింది. దేశవాళీ క్రికెట్‌లో మాత్రం పదును తగ్గలేదు.. భారత దేశవాళీ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో, ముఖ్యంగా రంజీ ట్రోఫీలో షమీ ఇప్పటికీ వికెట్లు తీసే బౌలరే. ఈ ఏడాది ఆరంభంలో ముగిసిన 2025-26 రంజీ సీజన్‌లో బెంగాల్ తరపున 13 ఇన్నింగ్స్‌ల్లో 37 వికెట్లు తీసి, టోర్నీలో ఆరో అత్యంత విజయవంతమైన బౌలర్‌గా నిలిచాడు. ఇక వైట్ బాల్ క్రికెట్‌పై దృష్టి.. గత ఏడాది దుబాయ్‌లో 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటి నుంచి షమీ

గ్రౌండ్ నుంచి డైరెక్ట్ ఆస్పత్రి బెడ్ మీదకి.. బంగ్లాదేశ్‌కు బిగ్ షాక్



స్వదేశంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న కీలకమైన రెండో టెస్టు మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. సిల్హెట్ వేదికగా సాగుతున్న ఈ పోరులో ఆ జట్టు ఓపెనర్ షాద్మాన్ ఇస్లాం భయంకరమైన ప్రమాదానికి గురయ్యాడు. ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో జరిగిన ఈ ప్రమాదం కారణంగా అతడు మైదానంలోనే నొప్పితో విలవిలలాడిపోయాడు. ప్రఖ్యాత క్రీడా వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం అతని చీలమండ తీవ్రంగా దెబ్బతింది. దీంతో సహచర ఆటగాళ్ళు వెంటనే అతనికి ఫస్ట్ ఎయిడ్ చేసి మైదానం బయటకు తీసుకువచ్చారు. జారిపడిన షాద్మాన్ వెస్టిండీస్ ఇన్నింగ్స్ 78వ ఓవర్‌లో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. కరీబియన్ బ్యాటర్ అమీర్ జంగూ ఫైన్ లెగ్ దిశగా కొట్టిన బంతిని ఆపడానికి షాద్మాన్ స్లిప్ ప్రాంతం నుంచి వేగంగా పరుగెత్తుకుంటూ వెళ్లాడు. అయితే ఔట్‌ఫీల్డ్‌లో పేరుకుపోయిన మంచు ప్రభావంతో అతడు ఒక్కసారిగా జారి అదుపుతప్పి కింద పడిపోయాడు. కింద పడుతున్న సమయంలో అతని ఎడమ చీలమండ పూర్తిగా ముడుచుకుపోవడంతో తీవ్రమైన గాయమైంది. నడిచే పరిస్థితి కూడా లేకపోవడంతో సిబ్బంది అతడిని అత్యవసరంగా స్ట్రెచర్‌పై మోసుకుంటూ బయటకు తీసుకువచ్చారు. స్కానింగ్ కోసం ఆసుపత్రికి తరలింపుతక్షణ వైద్య సహాయం అందించినప్పటికీ నొప్పి తగ్గకపోవడంతో వైద్యుల సూచన మేరకు షాద్మాన్‌ను హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఫిజియో బేజెదియుల్ ఇస్లాం వెల్లడించిన వివరాల ప్రకారం అతనికి ఎంఆర్ఐ స్కానింగ్ నిర్వహించారు. రిపోర్టు వచ్చిన తర్వాతే గాయం ఎంత తీవ్రమైనదనే అంశంపై స్పష్టత రానుంది. ప్రస్తుత మ్యాచ్‌లో అతను మళ్లీ బ్యాటింగ్‌కు దిగే అవకాశం లేదని జట్టు మేనేజ్‌మెంట్ స్పష్టం చేసింది. పది మందితోనే పోరాడాల్సిన దుస్థితిక్రికెట్ నిబంధనల ప్రకా ఇది తలకు తగిలిన గాయం కాకపోవడంతో బంగ్లాదేశ్ జట్టుకు ప్రత్యామ్నాయ ఆటగాడిని (సబ్‌స్టిట్యూట్) తీసుకునే అవకాశం లేదు. దీనివల్ల బంగ్లాదేశ్ జట్టు

కిలో వెండి ధర 10 గ్రాముల బంగారంతో సమానమవుతుందా?



బంగారం, వెండి మార్కెట్లు కొంతకాలంగా నిరంతర అస్థిరతను ఎదుర్కొంటున్నాయి. ఇటీవలి వరకు, వెండి ధరలు వేగంగా పెరుగుతూ పోయాయి. దీంతో పెట్టుబడిదారులు మంచి రాబడులను ఆశించారు. అయితే మార్కెట్ పరిస్థితులు మారిపోయాయి. ఇప్పుడు ధరలు క్రమంగా పడిపోతున్నాయి. ఒక కిలోగ్రాము వెండి ధరకూ, 10 గ్రాముల బంగారం ధరకూ మధ్య వ్యత్యాసం వేగంగా తగ్గిపోతున్న పరిస్థితి ఏర్పడింది. భవిష్యత్తులో ఒక కిలోగ్రాము వెండి ధర 10 గ్రాముల బంగారం ధర స్థాయికి చేరుకోగలదా? బంగారం, వెండి ధరల మధ్య తేడా ఏమిటి? శుక్రవారం నాడు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో వెండి ఫ్యూచర్స్ కిలోకు రూ.10,500 మేర తగ్గి రూ.178,900కి చేరాయి. 10 గ్రాముల బంగారం ఫ్యూచర్స్ రూ.4,347 మేర తగ్గి రూ.138,419కి చేరాయి. దీనివల్ల సుమారు రూ.40,500 ధరల వ్యత్యాసం ఏర్పడింది. బంగారం ప్రస్తుత ధరకు చేరుకోవాలంటే వెండి ధర సుమారుగా 22.6% తగ్గాల్సి ఉంటుంది. అయితే, బంగారం ధర స్థిరంగా ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. బంగారు రుణం వర్సెస్ వ్యక్తిగత రుణం.. ఈ రెండింటిలో ఏది మీకు బెస్ట్‌ండి దాని రికార్డు స్థాయి నుండి ఎంత పడిపోయింది? జనవరి 2026లో వీజశలో వెండి ధర కిలోకు రూ.420,048 వద్ద రికార్డు స్థాయికి చేరుకుంది. అయితే, శుక్రవారం నాటి ధర ప్రకారం, ఇది తన గరిష్ట స్థాయి నుండి సుమారు 57% పడిపోయింది. అదే సమయంలో, జనవరిలో 10 గ్రాములకు రూ.180,779 రికార్డు ధరకు చేరుకున్న బంగారం ధర కూడా సుమారు 23% పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ధరలు కూడా తీవ్రంగా పడిపోయాయి. శుక్రవారం స్పాట్ వెండి దాదాపు 6% తగ్గి ఔన్సుకు వి49కి చేరగా, బంగారం ఔన్సుకు సుమారు వి3,875 వద్ద ట్రేడవుతోంది. వెండి ధరలు ఎందుకు పడిపోయాయి? వెండి ధరల తగ్గుదలకు అనేక కారణాలు చెబుతున్నారు. అమెరికా స్టాక్ మార్కెట్‌లో టెక్ స్టాక్‌ల అమ్మకాలు, అధిక ముడి చమురు ధరలు, అమెరికాలో వడ్డీ రేట్లు పెరుగుతాయనే భయాలు బంగారం, వెండిపై ఒత్తిడిని పెంచాయి. వెండికి ఉన్న డిమాండ్‌లో అధిక భాగం పారిశ్రామిక అవసరాల నుండే వస్తుంది కాబట్టి, అది ఎక్కువగా నష్టపోయింది. అందువల్ల ఆర్థిక వృద్ధి మందగిస్తుందనే భయాలు పెరిగినప్పుడు దాని ధర ఎక్కువగా ప్రభావితమవుతుంది.

ధంతేరస్ రోజున బంగారం, వెండి కొంటున్నారా.. ఈ టైమ్ మిస్ కావొద్దు.



ప్రతి సంవత్సరం దీపావళికి ముందు వచ్చే ధంతేరస్ రోజున బంగారం కొంటే మంచిదని చాలామంది నమ్ముతారు. ఈ ఏడాది నవంబర్ 8వ తేదీన దీపావళి వస్తుండగా.. నవంబర్ 6న శుక్రవారం ధంతేరస్ వస్తుంది. లక్ష్మీదేవి, కుబేరుడికి ఈ పండుగను అంకితం చేశారు. దీంతో నవంబర్ 6న బంగారం కొంటే శుభం జరుగుతుందని, సంపద, ఆరోగ్యం, శ్రేయస్సు కలుగుతుందని బాగా నమ్ముతారు. ముఖ్యంగా స్త్రీలు ఈ రోజున బంగారం కొనుగోలు చేయడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తుంటారు. ధంతేరస్ రోజున బంగారం కొనుగోలు చేయడానికి మంచి ముహూర్తం ఏంటనేది ముందే తెలుసుకుంటారు. ఆ సమయానికి వెళ్లి బంగారం, సిల్వర్ లాంటివి కొనుగోలు చేసే సాంప్రదాయం దేశంలో కొనసాగుతోంది. ఈ క్రమంలో ధంతేరస్ రోజున బంగారం కొనుగోలు చేయడానికి మంచి సమయం ఏంటనేది తెలుసుకుందాం. హైదరాబాద్‌లో మంచి సమయం ఇదే.. ధంతేరస్ రోజున బంగారం, వెండి కొంటే శ్రేయస్సు, సమృద్ధి, అదృష్టం కలుగుతుందనే నమ్మకం చాలామందిలో ఉంటుంది. ఈ రోజున బంగారు ఆభరణాలు, నాణెలు లేదా వెండి పాత్రలు, ఇతర విలువైన లోహాలను కొనుగోలు చేసే సాంప్రదాయం ఇప్పటికీ ఉంది. కొనుగోలు చేసిన వస్తువులను పూజ గదిలో పెట్టి పూజలు నిర్వహిస్తారు. ఈ రోజున బంగారం, వెండి కొనుగోలు చేసేందుకు మంచి సమయం, ముహూర్తం ఏంటనేది ముందే పండితుల ద్వారా తెలుసుకుని తమ కొనుగోళ్లను ప్లాన్ చేసుకుంటారు. అయితే మంచి సమయాలు అనేవి ప్రాంతాన్ని బట్టి మారుతుంటాయి. హైదరాబాద్ విషయానికొస్తే.. నవంబర్ 6న ఉదయం 10.30 గంటల తర్వాత ఎప్పుడైనా బంగారం కొనుగోలు చేసేందుకు మంచి సమయమని పండితులు చెబుతున్నాయి. అయితే సాయంత్రం 6.15 గంటల నుంచి 8.13 గంటల వరకు మధ్య కొనుగోలు చేస్తే మరింత మంచిదని అంటున్నారు. సాయంత్రం షాపుల్లో ఎక్కువ జనం రద్దీ ఉంటుంది గనుక ఉదయం 10.30 గంటల తర్వాత ఎప్పుడైనా కొనుగోలు చేయవచ్చని సూచిస్తున్నారు. ఈ వస్తువులను కూడా కొనుగోలు చేసే సాంప్రదాయం ఇక ధంతేరస్ రోజున బంగారం, వెండితో పాటు ఇత్తడి, రాగి, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలను ఎక్కువగా కొనుగోలు చేస్తారు. కొత్తగా కొన్న

: దీపావళికి ముందురోజే భారీ ఊరట.. బంగారం ధరలు మళ్లీ పతనం..



దీపావళి పండక్కి ముందురోజే పసిడి ధరలు పతనమయ్యాయి. ధంతేరస్ సందర్భంగా నవంబర్ 6వ తేదీన శుక్రవారం గోల్డ్ రేట్లు పడిపోగా.. శనివారం కూడా అదే తగ్గుదల కొనసాగింది. దీపావళికి ముందు రోజే ఇవాళ కూడా గోల్డ్ రేట్లు క్రాష్ అయ్యాయి. పండుగ వేళ ధరలు పడిపోవడం పెద్ద ఊరటగా చెప్పవచ్చు. అంతర్జాతీయంగా పరిణామాల్లో మార్పుల వల్ల ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్ భారీ ఓటమి తర్వాత అంతర్జాతీయంగా పరిణామాలు మారుతున్నాయి. ఇరాన్‌తో యుద్ధాన్ని ట్రంప్ ముగిసే అవకాశముందని, శాంతి ఒప్పందం దిశగా అడుగులు పడొచ్చనే వార్తలు బలపడుతున్నాయి. దీంతో ఉద్రిక్తతలు తగ్గితే అంతర్జాతీయంగా ముడి చమురు సరఫరా మరింత మెరుగుపడనుంది. దీని వల్ల ద్రవ్యోల్బణం అదుపులో ఉంటుందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ కారణంతో పసిడి ధరల్లో భారీ ఒడిదొడుకులు నమోదవుతున్నాయి. నవంబర్ 7వ తేదీన దేశంలోని వివిధ ప్రాంతాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.

బంగారం ధరలు ఇవాళ ఎలా ఉన్నాయంటే..

-- దేశీయ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,450 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,31,490గా ట్రేడవుతోంది.

-హైదరాబాద్ బహిరంగ మార్కెట్లో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,43,450 వద్ద ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,31,490 వద్ద ట్రేడవుతోంది.

-విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,450 పలుకుతుండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,31,490 వద్ద కొనసాగుతోంది.

-దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,43,600కు లభిస్తోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,31,640 వద్ద ట్రేడవుతోంది. -చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,450గా ట్రేడవుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,31,490కు లభిస్తోంది.

-బెంగళూరులో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,43,450 వద్ద ట్రేడవుతోండగా.. 22 క్యారెట్ల రేటు రూ.1,31,490గా కొనసాగుతోంది.

వెండి ధరలు ఇవే.. -ఢిల్లీలో కిలో వెండి ధర రూ.2,04,900 వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ రేటు రూ.2,05,000 వద్ద స్థిరపడింది

-హైదరాబాద్‌లో కేజీ సిల్వర్ ధర రూ.2,04,900 వద్ద ట్రేడవుతోంది

-చెన్నైలో కేజీ వెండి ధర రూ..2,04,900 పలుకుతోంది.



రెమ్యునరేషన్ తక్కువైందని సీత పాత్రను రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్.



బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిన 'రామాయణం' ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్ గా మారిపోయింది. రూ. 4,000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా గురువారం (నవంబర్ 05) ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే ఈ సినిమాకు బ్లాక్ బస్టర్ టాక్ వచ్చింది. నటీనటుల యాక్టింగ్, నితేష్ తివారీ టేకింగ్ అన్నిటికీ మించి హాలీవుడ్ సినిమాలను తలదన్నేలా విజువల్ ఎఫెక్ట్స్ వెరసి.. నేటి ఆడియెన్స్ కు ఆధునిక హంగులతో రామాయణాన్ని అద్భుతగా చూపించారు. నమిత్ మల్హోత్రాకు చెందిన 'ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్', యష్‌కు చెందిన 'మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్', 'డీఎన్ఈజీ' సంస్థలు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించాయి. రణ్ బీర్, సాయి పల్లవి, యశ్ ల తో పాటు సన్నీ డియోల్, శోభన, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, హరీశ్ ఉత్తమన్, ఫైసల్ మాలిక్, వివేక్ ఒబెరాయ్, కునాల్ కపూర్, ముకేశ్ తివారి, అనుపమ్ ఖేర్, సౌరబ్ సచ్‌దేవ్, రవి దూబే, ఆదినాథ్ కొఠారే, నితీశ్ శర్మ.. ఇలా ఎంతో మంది స్టార్స్ ఈ సినిమాలో నటించారు. కాగా ఈ సినిమాలో రణ్ బీర్ కపూర్ రాముడిగా ఒదిగిపోయారు. అలాగే సీతమ్మ పాత్రలో సాయి పల్లవి అభినయం నెక్స్ట్ లెవెల్ అని చెప్పవచ్చు. ఇదిలా ఉంటే ఈ రామాయణ సినిమాలో సాయి పల్లవి కంటే ముందు సీత పాత్ర కోసం పలువురు హీరోయిన్లు సంప్రదించారని వార్తలు వచ్చాయి. అయితే వివిధ కారణాలతో వారు ఈ పాత్రను తిరస్కరించారని రూమర్లు వినిపించాయి. అందులో బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ కూడా ఉంది. తాజాగా ఇదే విషయంపై ఆమె పూర్తి క్లారిటీ ఇచ్చింది.కాగా సాయి పల్లవి కంటే ముందే కరీనా కపూర్‌కు సీత పాత్రను ఆఫర్ చేశారని, అయితే ఆమె ఎక్కువ పారితోషికం అడిగారని, అందుకే ఆమెను తీసుకోలేదని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలు పూర్తిగా అబద్ధమని నటి కరీనా స్వయంగా ఖండించింది. సీత పాత్ర కోసం తనకు ఎటువంటి ఆఫర్ రాలేదని కరీనా స్పష్టం చేసింది. అసలు ఈ సినిమా కోసం తనతో ఎలాంటి చర్చలు జరగలేదని కూడా ఆమె పేర్కొంది. తద్వారా రెట్టింపు పారితోషికం డిమాండ్ చేసినందుకే కరీనా కపూర్‌ను సినిమా నుంచి తొలగించారన్న వదంతులలో ఏమాత్రం నిజం లేదని స్పష్టమైంది.కాగా కేజీఎఫ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి కూడా సీత పాత్ర కోసం ఆడిషన్స్ ఇచ్చింది. అయితే దర్శక నిర్మాతలు ఆమెను సెలెక్ట్ చేయలేదు. ఈ విషయాన్ని శ్రీనిధి శెట్టినే స్వయంగా చెప్పుకొచ్చింది. రామాయణం సినిమా రిలీజ్ మరోసారి ఈ వార్తలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

సీన్ మూవీ రివ్యూ.. అదరగొట్టిన సూర్య.. మైండ్ గేమ్..!



వరుస విజయాలతో జోరు మీదున్న సూర్య.. సీన్ అంటూ ఒకే ఏడాది మూడో సినిమాతో వచ్చేసారు.. మలయాళ దర్శకుడు జీతూ మాధవన్ తెరకెక్కించిన ఈ చిత్రం ఎలా ఉందో పూర్తి రివ్యూలో చూద్దాం..ప్రేమ్ రాజ్ (సూర్య) నేరాలను ఇట్టే పసిగట్టే షెర్లాక్ హోమ్స్ లాంటి తెలివైన పోలీస్ ఆఫీసర్. కానీ అతనికి ఒక పెద్ద బలహీనత ఉంటుంది. అది ఎవరికీ తెలియకుండా ఉండటానికి తను చేస్తున్న పోలీస్ జాబ్‌కు రిజైన్ లెటర్ పంపిస్తాడు ప్రేమ్ రాజ్. కానీ దాన్ని ఒప్పుకోడు ఆయన సుపీరియర్ (లాల్). మరోవైపు ఈశ్వరన్ (నస్లెన్) చాలా తెలివైన సీరియల్ కిల్లర్, అలాగే డబ్బు కోసం హత్యలు చేసే కాంట్రాక్ట్ కిల్లర్. తనకున్న లోపాన్ని పక్కనపెట్టి, అంతటి ప్రమాదకరమైన హంతకుడిని ఈ పోలీస్ ఆఫీసర్ ఎలా పట్టుకున్నాడు.. దానికోసం మాయ (నజ్రియా నజీమ్) ప్రేమ్ రాజ్‌కు ఎలా సాయం చేసింది.. ఈ ఇద్దరి మధ్య ఉన్న రిలేషన్ ఏంటి..? అసలు ప్రేమ్ రాజ్‌కు ఉన్న లోపమేంటి అనేది ఈ చిత్ర ప్రధానాంశం'రోమాంచం', 'ఆవేశం' లాంటి సినిమాలతో హారర్, గ్యాంగ్‌స్టర్ జానర్లకు కొత్త మలుపులు ఇచ్చిన దర్శకుడు జీతూ మాధవన్.. ఇప్పుడు ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌ను ఎంచుకుని అందులో కూడా అద్భుతమైన వినోదాన్ని పండించాడు. సీరియల్ కిల్లర్ కాన్సెప్ట్ అనగానే 'రాక్షసన్' లాంటి భయపెట్టే హింసాత్మక దృశ్యాలు ఉంటాయని ఊహిస్తాం. కానీ ఇక్కడ అందుకు పూర్తి భిన్నంగా కామెడీ, మాస్ ఎలిమెంట్స్ జోడించి చాలా కూల్ గా కథను నడిపించాడు. హీరో తన ఇన్వెస్టిగేషన్ కోసం ఎంచుకున్న టీమ్ అంతా ఏదో ఒక లోపం ఉన్నవారే కావడం విశేషం. హీరోయిన్ నజ్రియా ఫహద్‌కు ఒక మైనస్ ఉన్నప్పటికీ, ఆమె హీరోకి కళ్ళులాగా సహాయపడుతుంది. హీరో తల్లిదండ్రులు కూడా వైకల్యంతో బాధపడుతుంటారు. ఈ విభిన్నమైన పాత్రలతోనే దర్యాప్తు సరదాగా సాగుతుంది. దర్శకుడు భారీ సెట్టింగులకు వెళ్లకుండా, కథలో ఎక్కువ భాగాన్ని హీరో ఇంట్లోనే నడిపించాడు. ఈశ్వరన్ నేరాలు చేసే తీరు కూడా చాలా సాధారణంగా ఉన్నప్పటికీ, అది స్క్రీన్ మీద చాలా ఎఫెక్టివ్ గా వర్కౌట్ అయింది. అయితే సినిమా మొదలైన కాసేపు కథ కాస్త నెమ్మదిగా సాగుతుంది, లాల్ కామెడీ సీన్స్ బాగా పండాయి. కానీ ఎప్పుడైతే హీరో బలహీనత రివీల్ అవుతుందో, అక్కడి నుంచి స్క్రీన్ ప్లే ఊపందుకుంటుంది. ఆ తర్వాత కిల్లర్ కు, పోలీసులకు మధ్య జరిగే క్యాట్ అండ్ మౌస్ గేమ్ ప్రేక్షకులను కుర్చీ అంచున కూర్చోబెడుతుంది. అనవసరమైన హంగామా లేకుండానే, హీరో హీరోయిన్ల ఇద్దరికీ విజిల్స్ వేసే రేంజ్ మాస్ ఎలివేషన్స్ ఇవ్వడం కథనంలో మరో ప్లస్ పాయింట్.నటీనటులు:సూర్య ఈ సినిమాలో చాలా రిలాక్స్‌డ్‌గా కనిపించి తనదైన నటనతో ఆకట్టుకున్నాడు. ఆయన పాత హిట్ సినిమాలు కాక కాక, సింగం, సెవెంత్ సెన్స్, సూర్య సన్నాఫ్ కృష్ణన్ రిఫరెన్సులు అభిమానులను అలరిస్తాయి. కానీ అవి ఎక్కడా అతిగా అనిపించవు. సీరియల్ కిల్లర్ గా నస్లెన్ నటన చాలా కూల్ గా, నేచురల్ గా ఉంది. ఈ కుర్రాడు పూర్తిగా సర్‌ప్రైజింగ్ ప్యాకేజ్. నజ్రియా ఫహద్ తన పాత్రకు పూర్తి న్యాయం చేసింది, ఆమెకు కూడా ఒక అదిరిపోయే మాస్ సీన్ దక్కింది. హీరో తండ్రి పాత్రలో పెదరాయుడు ఫేమ్ ఆనందరాజ్‌తో పాటు మిగతా వారు తమ పరిధి మేర బాగానే నటించారు.టెక్నికల్ టీంసుషిన్ శ్యామ్‌కు ఇది తొలి తమిళ చిత్రం. సీరియల్ కిల్లర్ సినిమాల్లో ఉండే రెగ్యులర్ లౌడ్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ లా కాకుండా, చాలా ప్రశాంతమైన సంగీతాన్ని అందించాడు. అజ్మల్ సబు ఎడిటింగ్

దిల్ మూవీతో వచ్చిన ప్రాఫిట్ అంతా తరుణ్ సినిమాతో పోయింది



ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన సినీ ప్రస్థానంలోని ఒడిదుడుకులను, ముఖ్యంగా తన మొదటి బ్లాక్‌బస్టర్ దిల్ సినిమా విజయం, ఆ లాభాన్ని హీరో తరుణ్ నటించిన నిన్నే ఇష్టపడ్డాను చిత్రం ఎలా హరించివేసిందో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. తొలినాళ్లలో దిల్ రాజు డిస్ట్రిబ్యూటర్‌గా మూడు వరుస ప్లాపులు చవిచూశారు. దీనివల్ల పరిశ్రమలో చేయి మంచిది కాదు అనే సెంటిమెంట్‌తో ఆయనను ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఈ దశలో ఆయన దిల్ సినిమా నిజాం హక్కులను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారు. ఆరు లక్షల రూపాయలు చెల్లించి, మొత్తం 60 లక్షల రూపాయల డీల్‌ను పూర్తి చేయడానికి చాలా మంది ఆఫీసుల చుట్టూ తిరిగారు. అయితే ఆయన గత రికార్డు, సినిమా కాన్సెప్ట్‌కారణంగా ఎవరూ పెట్టుబడి పెట్టడానికి ముందుకు రాలేదు. ఇలాంటి సమయంలో, సినీ దిగ్గజం ఎం.ఎస్. రెడ్డి (తలంబాలు, ఆఫుతి, అంకుశం వంటి చిత్రాల నిర్మాత) ఒక మీడియేటర్ ద్వారా దిల్ రాజును సంప్రదించారు. ఎం.ఎస్. రెడ్డి భాగస్వామ్యం అడగడం దిల్ రాజుకు ఆశ్చర్యాన్ని, సంతోషాన్ని కలిగించింది. హైదరాబాద్‌లో జరిగిన చర్చల అనంతరం, ఎం.ఎస్. రెడ్డి దిల్ సినిమాలో 50% వాటా తీసుకునేందుకు అంగీకరించారు. దిల్ రాజు చెల్లించిన ఆరు లక్షల రూపాయలకు అదనంగా, ఎం.ఎస్. రెడ్డి మరో ఆరు లక్షలు చెల్లించి, వారి భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత దిల్ రాజుతో కలిసి చెన్నై వెళ్లి, సుబ్రమణ్యేశ్వర ఫిలిమ్స్ పేరు మీద అగ్రిమెంట్‌ను పూర్తి చేయించారు.దిల్ చిత్రం

వామ్మో.. ఈ టాలీవుడ్ హీరోయిన్ మాములిది కాదు



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి అతుల్య చంద్ర. మలయాళం, తెలుగులో పలు చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా ఈ హీరోయిన్ ఒక సంచలన కేసులో చిక్కుకోవడం సినీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. కొచ్చికి చెందిన ఒక వైద్యుడిని బెదిరించి, దోపిడీకి పాల్పడిందట. ఆమె పై వచ్చిన ఈ తీవ్ర ఆరోపణల నేపథ్యంలో కేరళ పోలీసులు ఆమెను అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ వార్త ప్రస్తుతం టాలీవుడ్ , మలయాళ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సమాచారం ప్రకారం.. కొచ్చిలోని ఒక ప్రముఖ వైద్యుడిని లక్ష్యంగా చేసుకుని ఈ రాబరీ జరిగినట్లు తెలుస్తోంది.కేరళలోని కొచ్చిలో అతుల్య చంద్ర.. నటుడు, నిర్మాత బిబిన్ పెరుంబిల్లితో కలిసి సోమవారం తన అపార్ట్ మెంట్ నుంచి స్థానిక వైద్యుడికి ఫోన్ చేసింది. తన బంధువుకు అత్యవసర వైద్యసాయం అందించేందుకు ఇంటికి రావాలని ఆయనను పిలిచింది. ఉదయం ఆరున్నరకు డాక్టర్ వాళ్ల ఫ్లాట్ కు వెళ్లేసరికి అక్కడ దాదాపు 12 మంది యువతి యువకులు ఉన్నారు. అందరూ కలిసి సదరు డాక్టర్ పై దాడి చేసి అతడి దగ్గరున్న నగదు, ఫోన్, వాచ్, వైర్ లెస్ ఇయర్ ఫోన్స్ లాక్కున్నారు. ఇదంతా పోలీసులకు చెబితే వైద్యం కోసం వచ్చి మ బంధువుపై అత్యాచారానికి ప్రయత్నించావని కేసు పెడతామి బెదిరించారు. అక్కడి నుంచి తప్పించుకున్న బాధిత డాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన కొచ్చి పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టి, ఆధారాల ఆధారంగా అతుల్య చంద్రతో పాటు ఆమెతో ఉన్న అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. బాధితుడి నుంచి భారీ మొత్తంలో నగదు లేదా విలువైన వస్తువులను బెదిరించి గుంజినట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.శ్రీసింహా కోడూరి కథానాయకుడిగా పరిచయమైన క్రైమ్ హాస్య చిత్రం 'మత్తు వదలరా' లో అతుల్య చంద్ర ఒక కీలకమైన పాత్రలో కనిపించి తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ సినిమాలో తన్న మలయాళ ప్రాజెక్టులలోనూ నటించారు. సినీ కెరీర్ ఆశాజనకంగా సాగుతున్న సమయంలోనే ఆమె ఇలాంటి నేరపూరిత ఉదంతంలో అరెస్ట్ కావడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోందని, దోపిడీ వెనుక ఉన్న అసలు కారణాలు ,ఇతర వ్యక్తుల ప్రమేయంపై విచారిస్తున్నామని కేరళ పోలీసులు స్పష్టం చేశారు.

వాళ్లు నాశనం అవ్వాలనే కోరుకుంటా..




జబర్దస్త్ కామెడీ షో ద్వారా బుల్లితెరపై విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్నాడు చలాకీ చంటి. ఆ తర్వాత సినిమాల్లో హాస్య నటుడిగా కనిపించిన చంటి.. ఇప్పుడు అంతగా మూవీస్ చేయడం లేదు. ఇదిలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో నటుడు చలాకీ చంటి మాట్లాడుతూ తన జీవితంలోని బాధలు, మోసాలు, సినీ పరిశ్రమలో ఎదురైన అనుభవాలపై తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. "నా ఎదుగుదలను అడ్డుకున్నవారు, నాకు జరగాల్సిన సమయాల్లో అవకాశాలు ఆగిపోవడానికి ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ కారణమైన ప్రతి ఒక్కడూ సర్వనాశనం అయిపోవాలి" అని ఆగ్రహంగా, శాపనార్థం చేస్తూ మాట్లాడారు. తన కడుపుమండితోనే ఈ మాటలు చెబుతున్నానని, ఎదుటివారికి చెడు కోరుకోవద్దు అని చెప్పడం తప్పు అని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. తన చెడును కోరుకున్నప్పుడు తాను ఎందుకు వారి చెడును కోరుకోకూడదని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం మానవ సహజ స్వభావమని, "నేను బాగుంటేనే నువ్వు బాగుండాలని కోరుకుంటా, నేను నాశనం అవ్వడానికి కారణమైనవాడు నాశనం అవ్వాలి" అని ఆయన స్పష్టం చేశారు.తన సినీ ప్రయాణంలో ఎదురైన కష్టాలు, ముఖ్యంగా ఇండస్ట్రీలో తనకు "ఈగో" ఉందనే అపవాదుపై చంటి వివరణ ఇచ్చారు. ఒక ఆర్టిస్టుగా ప్రతిసారీ వంగి వంగి రావడం సాధ్యం కాదని, అది కొందరికి నచ్చకపోవచ్చని అన్నారు. కో-డైరెక్టర్లు లేదా ఇతర టీమ్ సభ్యులు తమకు నచ్చకపోతే అవకాశాలను ఎలా అడ్డుకుంటారో తెలిపారు. "నెంబర్ రాసుకున్నాను భయ్యా, తొందరగా ఫోన్ వస్తుంది" అని చెప్పి, ఆ అవకాశాన్ని వేరొకరికి ఎలా కట్టబెడతారో ఆయన ఉదాహరణలతో చెప్పారు. కో-డైరెక్టర్ లేదా టీమ్ సభ్యులకు తనను నచ్చకపోతే, లేదా వారికీ వేరొకరితో వంద రకాల లావాదేవీలు ఉంటే తన స్థానంలో వేరొకరిని తీసుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త డైరెక్టర్లతో పని చేసేటప్పుడు ఎదురయ్యే సమస్యలను చలాకీ చంటి ప్రస్తావించారు. తనకు ఏజ్ తక్కువ ఉన్నా, తన తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చి హిట్ కొట్టి డైరెక్టర్లు అయినవారు కొంతమంది అన్న అని పిలుస్తారని, మరికొందరు "అన్న వద్దన్నా, పేరుతో పిలవండి" అని అంటారని చెప్పారు. అలా పేరుతో పిలిచినప్పుడు, పక్కన ఉన్న టీమ్ సభ్యులకు అది నచ్చక, తన పాత్రను తీసేసిన సంఘటనను వివరించారు. "ఒక దర్శకుడి తండ్రి పక్కన నుంచుని సిగరెట్ తాగినందుకు నా పాత్రను తీసేశారు. ఆయన డైరెక్టర్ తండ్రి అని నాకు తెలిస్తే నేను అక్కడ ఉండను కదా" అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు తనకే కాకుండా చాలా మంది ఆర్టిస్టులకు ఎదురవుతాయని ఆయన అన్నారు.

ప్రతి రోజూ బెండకాయ కూర ఉండాల్సిందే



అక్కినేని నాగార్జున ఎప్పుడూ యంగ్‌గా, ఫిట్‌గా కనిపించడానికి గల కారణాలను ఆయన వ్యక్తిగత మేకప్ మ్యాన్ చంద్ర ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. నాగార్జున కేవలం తన రిచ్‌నెస్‌తో కాకుండా, తన క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శరీర నిర్వహణతో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని చంద్ర తెలిపారు. నాగార్జున వారంలో ఐదు రోజులు సాధారణ ఆహారాన్ని మితంగా తీసుకుంటారు. ఉదాహరణకు, అల్పాహారంగా ఒక ఇడ్లీ లేదా ఒక వడ, ఒక గారె మాత్రమే తింటారు. ఆయనకు ఆకలి వేస్తేనే తింటారని, ఆకలి లేనిది ఎప్పుడూ ఆహారం తీసుకోరని చంద్ర స్పష్టం చేశారు. చాలామందిలాగా ఆకలి ఉన్నా లేకపోయినా ఎవరో పెడితే తినే అలవాటు ఆయనకు లేదని పేర్కొన్నారు. ప్రతిరోజూ బెండకాయ కూర ఉండాలి. హాట్ చిప్స్, రసం, ఒక అరటిపండు కూడా తప్పనిసరి. అన్నం విషయానికి వస్తే, ఆయన మన సాధారణ బియ్యంతో వండిన అన్నం తినరని అన్నారు. పాత రోజుల్లో ఉండే తవుడు తీయని దంపుడు బియ్యం అన్నాన్ని మాత్రమే తింటారు. ఈ అన్నం చాలా మెత్తగా, ముద్దలాగా ఉండాలని ఆయనకు ఇష్టమని చంద్ర వివరించారు. ఈ నాలుగు రకాలు కంపల్సరీగా ఉంటాయి, కానీ అన్నీ తక్కువ

శనీశ్వర స్వామికి విశేష పూజలు



➔ శని త్రయోదశి సందర్భంగా తైలాభిషేకం.. భక్తులతో కిటకిటలాడిన శని ఘాట్

జహీరాబాద్, నవంబర్ 7 ప్రజాబలం ప్రతినిధి : ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని దత్తగిరి క్షేత్రం శ్రీ శని ఘాట్‌లో శని త్రయోదశి సందర్భంగా శనివారం శనీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు, తైలాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదమంత్రోచ్ఛరణల నడుమ అర్చకులు స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ భక్తులకు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంతరావు పాటిల్, వేణుగోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ రాజు పటేల్, కర్ణాటక రాష్ట్రం గాణగాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, సిద్దు, దత్తు, సంతోష్, శంకర్, రాములు, వెంకట్ రెడ్డి, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాల దర్శనానికి ఆర్టీసీ అద్దె బస్సులు

➔ 40 మంది ప్రయాణికులు ఉంటే కాలనీ వద్దకే బస్సు



జహీరాబాద్, నవంబర్ 7 ప్రజాబలం ప్రతినిధి: కార్తీక మాసం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రాల దర్శనానికి ఆర్టీసీ ఆధ్వర్యంలో అద్దె ప్రాతిపదికన ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు జహీరాబాద్ డిపో మేనేజర్ రాజేశ్వరి తెలిపారు. ఒకే ప్రాంతానికి చెందిన 40 మంది ప్రయాణికులు బృందంగా ముందుకు వస్తే వారి కాలనీ వద్దకే బస్సును పంపించే సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు తమకు నచ్చిన పుణ్యక్షేత్రాలను ఎంపిక చేసుకుంటే పర్యాటక ప్యాకేజీ విధానంలో యాత్రలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జహీరాబాద్ డిపో పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బస్సుల బుకింగ్, ఇతర వివరాల కోసం 9959226269, 8309106357 నంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ ఒక ప్రకటనలో కోరారు.

దీపావళి శుభాకాంక్షలు ఇలా సింపుల్‌గా చెప్పేయండి!



దీపావళి అంటే కేవలం దీపాల కాంతులే కాదు, దూరమైన మనసులను దగ్గర చేసే మధురమైన ఆత్మీయతల పండుగ. మిఠాయిల తియ్యదనం, చిన్న పిల్లల బాణసంచా కేరింతల నడుమ ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం ఉరిమినట్లవుతుంది. రోజువారీ రోటీన్ జీవితం నుంచి ఉపశమనం పొందుతూ కుటుంబ సభ్యులంతా ఒక్కటై నవ్వులు పంచుకునే గొప్ప సమయం ఇది. ప్రేమ, అనురాగాలను పరస్పరం పంచుకునే గొప్ప సమయం ఇది. ప్రేమ, అనురాగాలను పరస్పరం పంచుకుంటూ పాత పగలు, పట్టింపులను మరిచి బంధాలను మరింత బలపరుచుకునే వేడుక. మన ప్రియమైన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి జీవితాల్లో సంతోషాలు నింపడానికి ఈ పర్వదినం సరికొత్త వేదిక. చెడుపై మంచి సాధించిన విజయానికి, చీకటిని తరిమేస్తూ వెలుగులు విరజిమ్మే కాంతుల పండుగ దీపావళి. ఆశ్వయుజ అమావాస్య నాడు లక్ష్మీదేవి అనుగ్రహం కోసం, ఇంటి ముంగిట ప్రమిదలతో దీపాలు వెలిగించి సిరిసంపదలను ఆహ్వానించడం మన భారతీయుల సాంప్రదాయం. ఈ పండుగ కేవలం కాంతుల విందు మాత్రమే కాదు. మన మనసులోని అజ్ఞానమనే చీకట్లను తొలగించి జ్ఞానమనే వెలుగులను నింపే ఒక దివ్యమైన పర్వదినం.ప్రతి ఇంటా నవ్వులు, చిరునవ్వుల బాణసంచా వెలుగులు, మిఠాయిల తియ్యదనంతో పండుగ వాతావరణం సంతరించుకుంటుంది. కష్టాలు తొలగిపోయి, కొత్త ఆశలతో కొత్త వెలుగుల వైపు అడుగులు వేయడానికి దీపావళి నిదర్శనంగా నిలుస్తుంది. ప్రేమానురాగాలు పంచుకుంటూ, బంధాలను మరింత బలపరుచుకోవడానికి ఈ దివ్య కాంతుల పండుగ ఒక గొప్ప వేడుక. ఈ నేపథ్యంలో మీ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈ పవిత్రమైన పండుగ రోజున ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేయండి.దీపావళి శుభాకాంక్షలు 20261. ఈ దీపావళి కాంతులు మీ జీవితంలోని అజ్ఞానమనే చీకట్లను పారదోలి, సుఖసంతోషాల వెలుగులు నింపాలని ఆశిస్తూ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు 2026.2. ధనధాన్యాలు, సకల ఐశ్వర్యాలు ప్రసాదించే లక్ష్మీదేవి దివ్య అనుగ్రహం మీపై, మీ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ దీపావళి శుభాకాంక్షలు 20263. ప్రమిదల్లో వెలిగే ప్రతి దీపం మీ జీవితంలో కొత్త ఆశలను, అపరిమితమైన విజయాలను తీసుకురావాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను.4. ఈ కాంతుల పండుగ మీ ఇంట ఆనంద నిలయాన్ని చేసి మీ అందరికీ ఆయురారోగ్యాలు, ప్రశాంతత అందించాలని కోరుకుంటున్నాను. మీకు మీ కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు 20265. బాణసంచా వెలుగులలా మీ భవిష్యత్తు ఎంతో ప్రకాశవంతంగా, విజయావకాశాలతో నిండిపోవాలని ఆశిస్తున్నాను. మీకు దీపావళి శుభాకాంక్షలు6. దీపావళి మిఠాయిల తీపిదనంతో మీ బంధాలు మరింత తియ్యగా, బలంగా మారాలని కోరుకుంటూ శ్రేయోభిలాషులకు పండుగ శుభాకాంక్షలు. శ్రీవల్లి అఘాయిత్యం.. నర్మద కళ్ల ముందే ఘోరం

ఇది చదివారా: శ్రీవల్లి అఘాయిత్యం.. నర్మద కళ్ల ముందే ఘోరం7. ఈ దీపావళి మీ జీవితంలో చింతలన్నీ తొలగించి, నిరంతరం చిరునవ్వులు చిందించే ప్రశాంతతను అందించాలి. హ్యాపీ దీపావళి 20268. మీరు చేపట్టే ప్రతి పనిలోనూ విజయం సాధించి, మీ ఇల్లు లక్ష్మీ కటాక్షంతో సమృద్ధిగా అలరారాలని ఆకాంక్షిస్తూ దీపావళి శుభాకాంక్షలు 20269. చీకటిని తరిమికొట్టే దీపపు కాంతిలా మీ జీవితంలో ప్రతిక్షణం సంతోషాల కాంతులతో నిండిపోవాలని కోరుకుంటూ దీపావళి శుభాకాంక్షలు.10. ఈ పవిత్రమైన పండుగ రోజున మీ జీవితంలో కొత్త అధ్యాయం మొదలై.. లక్ష్మీనారాయణుల ఆశీస్సులతో నిత్యం శుభాలు కలగాలని కోరుకుంటున్నాను. శ్రేయోభిలాషులందరికీ దీపావళి శుభాకాంక్షలు 2026.ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. వీటిని ఎంత వరకు విశ్వసించాలన్నది, పాటించాలన్నది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.

కిషోర్ రెడ్డిరచయిత గురించికిషోర్ రెడ్డికిషోర్ రెడ్డి సమయం తెలుగులో డిజిటల్ కంటెంట్ ప్రొడ్యూసర్‌గా పని చేస్తున్నారు. ఆయనకు జర్నలిజంలో 10 ఏళ్లకుపైగా అనుభవం ఉంది. 2020లో సమయం తెలుగులో చేరిన కిషోర్ రెడ్డి లైఫ్‌స్టైల్‌కి సంబంధించిన న్యూట్రిషియన్, డైట్ ప్లాన్, రోగాలు – లక్షణాలు, ఫిట్‌నెస్, ఇంటి చిట్కాలు, ఫ్యాషన్, హోమ్ డెకార్, రిలేషన్‌షిప్ వార్తలతో పాటు వివిధ ఆరోగ్య అంశాలపై ఆరోగ్య నిపుణులు, న్యూట్రిషనిస్ట్, డైటీషియన్లు, ఆయుర్వేద నిపుణులు ఇచ్చిన సలహాలు, సమాచారం ఆధారంగా విస్తృత స్థాయిలో వార్తల్ని రాశారు. అంతేకాకుండా క్లీవ్ ల్యాండ్ క్లినిక్, మాయో క్లినిక్, ఔనూ, హార్వర్డ్ వంటి పరిశోధనలు ఆధారంగా కూడా కంటెంట్ అందించారు. ఈ సమాచారాన్ని నిజమో కాదో తెలుసుకోవడానికి నిపుణుల సలహా తీసుకోమని కూడా వివరించారు. ఈ ఆర్టికల్స్ పాఠకులకు అర్థమయ్యేలా సరళమైన భాషలో రాస్తారు.కిషోర్ రెడ్డి 2015లో సాక్షి జర్నలిజం స్కూల్‌లో జర్నలిజం కోర్సును పూర్తి చేశారు. అనంతరం సాక్షి న్యూస్ ఛానెల్‌లో (20.08.2016 నుంచి 23.03.2020 వరకు) సబ్ ఎడిటర్‌గా పనిచేశారు. ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్, విద్య, ఉద్యోగం వార్తలు రాశారు. ముఖ్యంగా ఎడ్యుకేషన్ / జాబ్స్ సెక్షన్ చూసుకునేవారు. ఆ తర్వాత 02.04.2020 నుంచి సమయం తెలుగులో విద్య, ఉద్యోగ వార్తలతో పాటు టెక్నాలజీ న్యూస్, అడ్వర్టయిజ్‌మెంట్స్ కూడా రాశారు. ఖాళీ సమయంలో పుస్తకాలు చదవడం, ప్రముఖుల ఇంటర్వ్యూలు చూడటం, కొత్త కొత్త అంశాల గురించి తెలుసుకోవడానికి ఆయన ఇష్టపడతారు.... ఇంకా చదవండిసంభాషణను ప్రారంభించండ

*కామెంట్‌ను పోస్ట్ చేయండి

*వశ్రీబద్ధ చీవఘంూజూజూ: ఏపీ, తెలంగాణకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్స్, జాతీయ, అంతర్జాతీయ, ఎడ్యుకేషన్, బిజినెస్, సినిమా, ఆధ్యాత్మికం, స్పోర్ట్స్, వైరల్ కథనాల కోసం తెలుగు సమయం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి.తాజా వార్తల అప్డేట్ల కోసం ఫేస్‌బుక్‌పేజీను లైక్ చెయ్యండి.

దీపావళి వేళ పేకాట ఆడితే కఠిన చర్యలు

➔ ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి: ఎస్సై లవకుమార్



జహీరాబాద్, నవంబర్ 7 ప్రజాబలం ప్రతినిధి: దీపావళి పండుగ సందర్భంగా జహీరాబాద్ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎవరైనా పేకాట, జూదం ఆడినా, నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్సై లవకుమార్ హెచ్చరించారు. పండుగ వేళ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. దీపావళి పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. టపాసులు పేల్చే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎస్సై స్పష్టం చేశారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఇసుక లారీ

➔ ద్విచక్ర వాహన దారుడికి తీవ్ర గాయాలు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 07మంగపేట :మంగపేట మండల కేంద్రం లోని బోర్ నర్సాపూర్ వద్ద ద్విచక్ర వాహన దారుడినీ అతివేగంతో వచ్చిన ఇసుక లారీ ఢీకొట్టడంతో కొత్తపేట కు చెందిన అరుణ్ 25 సంవత్సరాలు తీవ్ర గాయాల పాలయ్యారు దీనితో అక్కడ ఉన్న వారు 108 కాల్ చేసి ఏటూరు నాగారం ఏరియా ఆసుపత్రికి తరలించారు సంబంధిత వైద్యులు డాక్టర్ రాకేష్ గాయాలైన అరుణ్ పరీక్షించి చూడగా అతనికి ఒక చెయ్యి విరిగి తలకు గాయాలైనట్టు తెలియడంతో
ఇతనిని మెరుగైన వైద్యం
కోసం ఎంజిఎం తరలించినట్లు
డాక్టర్ రాకేష్ తెలియజేశారు

దీపావళి పిండివంటలు తింటూనే షుగర్ కంట్రోల్‌లో ఉండాలా? నిపుణులు చెబుతున్న చిట్కాలివే!



షుగర్ పేషంట్లు తినే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే పండగను ఆస్వాదించవచ్చు. డయాబెటిస్ నిర్వహణ అంటే పండగ వేడుకలకు దూరంగా ఉండటం కాదు. నిపుణులు చెప్పినట్టు పాటిస్తే పిండి వంటకాలు తింటూనే షుగర్ పేషంట్లు పండుగను ఎంజాయ్ చేయొచ్చు.

దీపావళి సమయం ఆసన్నమైంది. దీపావళి అంటేనే సందడి వాతావరణం. టపాసులు, స్వీట్లు, పిండి వంటలు, జిలేబీలు ఇలా చెప్పుకుంటే పోతే ఎంజాయ్‌కి కొదవమేం ఉండదు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి విందులు, ఉత్సవాలతో దీపావళి ఘనంగా జరుపుకుంటారు. అయితే, ఈ సమయంలోనే నియంత్రణ కోల్పోయి అతిగా తినే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా మధుమేహం, ప్రీ డయాబెటిస్ ఉన్నవారికి పండగ రోజుల్లో రక్తంలో షుగర్ లెవల్స్‌ని స్థిరంగా ఉంచుకోవడం ఒక పెద్ద సవాల్‌తో కూడుకున్న పని.

పండుగ వేళ డయాబెటిస్ నిర్వహణ అంటే వేడుకలకు దూరంగా ఉండటం కాదు. కొలత ప్రకారం తినడం, ఆహారంలో ప్రోటీన్-ఫైబర్‌ను చేర్చడం, దినచర్యను పాటించడం, శారీరక శ్రమను కొనసాగించడం ద్వారా పండుగను ఆస్వాదిస్తూనే బ్లడ్ షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. పండగల సమయంలో షుగర్ ఉన్నవారు వచ్చే ముప్పు ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన చిట్కాలు గురించి డాక్టర్ మహేష్ డి. ఎం. (సీనియర్ కన్సల్టెంట్ – ఎండోక్రైనాలజీ, ఆస్టర్ సిఎమ్ఐ హాస్పిటల్, బెంగళూరు) పూర్తి వివరాలు అందించారు.

బొత్స కుటుంబానికి ఎదురుదెబ్బ... వైసీపీ అభ్యర్థి బొత్స అనూష ఓటమి.. టీడీపీ అభ్యర్థి నీరజ విజయంరాప్తాడు ఘటన.. స్నేహం కోసం ప్రాణాలకు తెగించిన లక్ష్మి.. బాలికకు ఆనంద్ మహీంద్రా అండమలబద్ధకం తగ్గడానికి సాయపడే 3 రకాల పండ్లు, సాఫీగా విరేచనం కావాలంటే ఏం తినాలో తెలుసా?భారతదేశంలో పండుగల సమయంలో మధుమేహ బాధితులకు రెండు రకాల సమస్యలు వస్తుంటాయి.

ముఖ్యంగా ఇన్సులిన్ మందులు వాడేవారు ఉపవాసం ఉన్నప్పుడు షుగర్ ఒక్కసారిగా పడిపోయే ముప్పు ఉంటుంది. ఆ తర్వాత విందుల్లో ఒకేసారి అధికంగా కార్బోహైడ్రేట్లు తీసుకోవడం, లేదా మందులు-ఇన్సులిన్ మానేయడం వల్ల 'డయాబెటిక్ కీటోయాసిడోసిస్' వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తుతాయి.

షుగర్-ఫ్రీ మిఠాయిల పట్ల జాగ్రత్త: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ హెచ్చరిక ప్రకారం, మార్కెట్లో లభించే అనేక "షుగర్-ఫ్రీ" స్వీట్లలో ఉపయోగించే మాల్టిటాల్ వంటి షుగర్ ఆల్కహాల్స్ కూడా రక్తంలో గ్లూకోజ్ స్థాయిల్ని పెంచుతాయి.బ్లడ్ షుగర్ చెకింగ్: పండుగ రోజుల్లో రోజుకు కనీసం 2 నుంచి 3 సార్లు రక్తంలో గ్లూకోజ్ స్థాయిల్ని చెక్ చేయాలి. ఉపవాస సమయంలో షుగర్ లెవల్ 70 ఎమ్జీ/డీఎల్ కంటే తగ్గితే వెంటనే ఉపవాసాన్ని విరమించాలి.ఇన్సులిన్ ఆపొద్దు: టైప్ 1 డయాబెటిస్ ఉన్నవారు ఉపవాసం ఉన్నప్పటికీ వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఇన్సులిన్ అస్సలు ఆపకూడదు.

భోజనం మానేయకండి: రాత్రి విందులో స్వీట్లు తినాలనే ఆలోచనతో పగటి పూట భోజనం మానేయకూడదు. స్వీట్లను ఎప్పుడూ పరగడుపున తినకూడదు. సమతుల్య భోజనం తర్వాతే తీసుకోవాలి. తిన్న వెంటనే తప్పనిసరిగా నడవాలి.నెమ్మదిగా జీర్ణమయ్యే ఆహారాలు: శరీరానికి రోజంతా నిలకడైన శక్తిని అందించి, గ్లూకోజ్ లెవల్స్ హఠాత్తుగా పెరగకుండా ఉండేందుకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాలకు ప్రాధాన్యత ఇవ్వండి.ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండేవి: కూరగాయలు, పనీర్, టోఫు, తాజా పెరుగు, గుడ్లు, స్కిన్‌లెస్ చికెన్ వంటివి రక్తంలో గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తాం ఐ.కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, తృణధాన్యాలు: మైదా, తెల్ల బియ్యం వంటి రిఫైన్డ్ ఆహారాలకు బదులుగా బ్రౌన్ రైస్, గోధుమలు, కొర్రలు లేదా సామలు వంటి చిరుధాన్యాలు (మిల్లెట్స్), ఓట్స్, పొట్టుతో కూడిన పప్పుల్ని ఎంచుకోండి.

ఆరోగ్యకరమైన చిరుతిళ్లు: నూనెలో వేయించిన స్నాక్స్ బదులుగా వేయించిన బాదం, వాల్‌నట్స్, చియా లేదా గుమ్మడి గింజలు, రోస్టెడ్ మఖానా, శనగల చాట్ వంటివి స్నాక్స్‌గా తీసుకోండి.ఇంట్లోనే ఆరోగ్యకరమైన స్వీట్లు: ఇంట్లో స్వీట్లు తయారుచేసేటప్పుడు చక్కెర పరిమాణాన్ని గణనీయంగా తగ్గించండి. ఎండుద్రాక్ష లేదా ఖర్జూరాల కంటే బాదం, పిస్తా, వాల్‌నట్స్, అవిసె గింజల్ని అధికంగాడటం వల్ల ఫైబర్, హెల్తీ ఫ్యాట్స్ శరీరానికి అందుతాయి.స్వీట్ల పరిమాణం: నచ్చిన మిఠాయిని ఏదైనా ఒక్కదాన్ని మాత్రమే సుమారు 25 గ్రాములకు మించకుండా, అది కూడా భోజనం ముగిసిన తర్వాతే తినాలి.

వేయించిన పిండివంటలు: నూనెలో దట్టంగా వేయించిన జంతికలు, చెక్కలు, సమోసాలు వంటి వాటిని తగ్గించండి. ఇవి కేలరీలను పెంచడమే కాకుండా ఇన్సులిన్ నిరోధకతను పెంచుతాయి.షుగరీ డ్రింక్స్, సోడాలు: కూల్‌డ్రింక్స్, ప్యాక్ చేసిన పండ్ల రసాలు పూర్తిగా మానేయండి. పండ్ల రసాలకు బదులుగా ఫైబర్ లభించే తాజా పండ్లను (జామ, ఆపిల్, బొప్పాయి వంటివి) పరిమితంగా తినండి.స్వీట్లలోని ప్రత్యామ్నాయాలు: తేనె, బెల్లం, బ్రౌన్ షుగర్ వంటివి సహజమైనవే అయినప్పటికీ, అవి కూడా సాధారణ చక్కెర లాగే రక్తంలో గ్లూకోజ్ స్థాయిల్ని పెంచుతాయని గుర్తుంచుకోండి.భోజన సమయాలు దాటవేయొద్దు: విందులకు కడుపు ఖాళీగా ఉంచడం వల్ల తర్వాత అతిగా తినడం, బ్లడ్ షుగర్‌లో తీవ్రమైన హెచ్చుతగ్గులు ఏర్పడతాయి.మందుల సమయపాలన: రాత్రిపూట వేడుకలు ఎంత ఆలస్యమైనా డాక్టర్ సూచించిన డయాబెటిస్ మందులు లేదా ఇన్సులిన్‌ను నిర్దిష్ట సమయానికే వేసుకోవాలి.రెగ్యులర్ మానిటరింగ్: పండుగ రోజుల్లో గ్లూకోమీటర్ ద్వారా తరచుగా రీడింగ్స్ చెక్ చేస్తూ ఉండండి.భోజనం తర్వాత వాకింగ్: భారీ భోజనం చేసిన తర్వాత 15 నుంచి 30 నిమిషాల పాటు సాధారణ వేగంతో నడవండి. ఇది కండరాలు గ్లూకోజ్‌ను నేరుగా గ్రహించేలా చేసి పోస్ట్-మీల్ షుగర్ స్పైక్స్ రాకుండా అడ్డుకుంటుంది.

పుష్కలంగా నీరు తాగడం: శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా తగినంత నీరు తాగాలి. తగినంత హైడ్రేషన్ ఉంటే మూత్రపిండాలు రక్తంలోని అదనపు చక్కెరను మూత్రం ద్వారా సమర్థవంతంగా
బయటకు పంపుతాయి.

రాత్రుళ్లు ఎక్కువ లైట్స్ వెలుగులో ఉంటున్నారా, అయితే మీ గుండె జాగ్రత్త ఎందుకంటే

గుండె ఆరోగ్యం బాగుండాలని ప్రతీ ఒక్కరూ ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు. ఎందుకుంటే గుండె మన బాడీలో ముఖ్యమైన అవయవం. గుండెకి ఏమైనా అయితే మన ప్రాణాలకి ప్రమాదమే. అందుకే, గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం, వర్కౌట్ చేయడం, బీపిని కంట్రోల్ చేయడం వంటివన్నీ చేస్తారు. అయితే, ఇవి చేసినప్పటికీ మీకు తెలియకుండా చేసే ఓ తప్పు వల్ల గుండె ప్రమాదంలో పడుతుంది. అదే రాత్రుళ్లు లైట్స్ వెలుగుల్లో నిద్రపోవడం.?రాత్రి నిద్ర అనేది మనిషి ఆరోగ్యానికి చాలా ముఖ్యం. రాత్రుళ్ళు ఎంత బాగా నిద్రపోతే ఆ మనిషి మరుసటి రోజు అంత యాక్టివ్‌గా ఉంటాడు. యాక్టివ్‌గా ఉండడమే కాదు వారి మానసిక, శారీరక ఆరోగ్యాలు మెరుగ్గా మారతాయి. అందుకే, పడుకునే ముందు గది వాతావరణం నిద్రకి అనుకూలంగా ఉండాలి. ముఖ్యంగా, రాత్రుళ్ళు వెలుగులు అస్సలు ఉండొద్దు. ఈ నేపథ్యంలోనే రాత్రుల్లో ఎక్కువ కాంతిలో నిద్రపోవడం అనేది హార్ట్‌పై ఎఫెక్ట్ చూపిస్తుందని యూరోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ అధ్యయనం వెల్లడించింది. స్మార్ట్ ఫోన్స్ స్క్రీన్స్, లైట్స్ వల్ల వచ్చే అధిక వెలుగు అనేది గుండె ఆకారం దగ్గర్నుంచి, పనిచేసే విధాన్నాని మార్చి గుండె సమస్యలకి కారణంగా మారుతుందని అధ్యయనంలో పేర్కొన్నారు.

రాత్రుళ్లు వెలుతురులో పడుకుంటే గుండెలోని ప్రధాన పంపింగ్ చాంబర్ గోడలు మందంగా మారతాయి. దీంతో లోపల రక్తం స్టోర్ చేయడానికి స్థలం తగ్గుతుంది. అక్కడితో ఆగకుండా గుండె కొట్టుకునేటప్పుడు రక్త హృదయ కండరాలు ఫ్లెక్స్ అయ్యే సామర్థ్యం తగ్గి ఫ్యూచర్‌లో హార్ట్ ఫెయిల్ అయ్యే ఛాన్స్ ఉంది.మనం నిద్రపోయినప్పుడు వెలుగు ఉండడం అనేది ప్రతికూల కార్డియాక్ రీమోడలింగ్‌తో ముడిపడి ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. దీంతో ఒత్తిడి పెరిగి గాయాలు అవ్వడం, గుండె ఆకారం, పనితీరులో మార్పులొస్తాయి. ఈ కారణాలన్నీ కూడా గుండెని వీక్ చేసి గుండె ఫెయిల్ అవ్వడానికి కారణమవుతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.శాస్త్రవేత్తలు చెప్పేదేంటంటే ఎక్కువ వెలుగులో ఉండడం అనేది కాంతి కాలుష్యంగా మారుతుందని, ఇది గుండెసంబంధ సమస్యలకి ప్రమాద కారకంగా మారుతుందని చెబుతున్నారు. ప్రజలు ఎంతసేపు గుండె ఆరోగ్యం కోసం ఆరోగ్యకరమైన ఆహారం, వర్కౌట్స్‌పై మాత్రమే ఫోకస్ చేస్తున్నారు తప్పా రాత్రుళ్లు లైట్స్ వెలుగులో నిద్రపోవడాన్ని పట్టించుకోవట్లేదని చెబుతున్నారు.రాత్రిపూట కృత్రిమ కాంతి అనేది జీవశాస్త్రపరంగా చురుకైన పర్యావరణ ఒత్తిడి కారకం, ఇది



మెలటోనిన్‌ని అణచివేస్తుంది. నిద్ర చక్రాలకు అంతరాయం కలిగిస్తుంది. జీవక్రియ, వాపు, లయలని మారుస్తుంది. మొత్తంగా దాదాపు ప్రతి హృదయ సంబంధ కణ రకాన్ని ఎఫెక్ట్ చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ధూమపానం, హైబీపి, వర్కౌట్ చేయకపోవడంతో పాటు బెడ్‌రూమ్‌లో వెలుగు కూడా గుండె సంబంధ సమస్యలకి కారకంగా గుర్తించాలి. వాటిని అవాయిడ్ చేయాలి.గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చీకటిలో నిద్రపోయేలా జాగ్రత్తలు తీసుకోండి. కిటికీలని మూయండి. అన్ని లైట్స్ ఆఫ్ చేయండి, వెలుగు వచ్చే ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌ని దూరం పెట్టండి. అయినప్పటికీ కాంతి లోపలికి వస్తుంటే బెడ్‌రూమ్‌లో బ్లాకౌట్ కర్టెన్స్ వాడడం, ఐ మాస్క్ వాడడం చేయండి. నైట్ షిఫ్ట్ చేసేవారు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మొత్తంగా, రాత్రుళ్ళు ఎక్కువ కాంతిలో లేకుండా మన గుండెని మనం కాపాడుకోవడం మన బాధ్యతగా భావించాలి.ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు వైద్య నిపుణుల సలహా తీసుకో వడం మంచిది. అలాగే వీటిని పాటించడం, పాటించకపోవడం పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.

ముసాయిదా ఓటరు జాబితాలో పేరు చేరని అర్హులకు మరో అవకాశం

- నిర్దేశిత ప్రకటనతో ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలి.
- ఇప్పటికే ఫారం--6 సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు.
- నవంబర్ 21 నాటికి ప్రక్రియ పూర్తి చేయాలి.
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 07కలెక్టరేట్:శనివారం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో 2026 ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయడం, గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్ల వివరాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా మరో ఏడు రాష్ట్రాల్లో 2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించిందని తెలిపారు. ఈ అవకాశంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గైర్హాజరు, చిరునామా మార్పు, మరణం, తదితర కారణాలతో ముసాయిదా జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.


ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 109--ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో మొత్తం 27,842 మంది ఓటర్లను ఏఎస్డీడీ కేటగిరీ కింద గుర్తించినట్లు తెలిపారు. వీరిలో మరణించిన వారిగా 8,354 మంది, శాశ్వతంగా నివాసం మారిన వారిగా 14,207 మంది, డూప్లికేట్గా 4,015 మంది, ఆచూకీ లభించని వారిగా 1,219 మంది ఉన్నట్లు పేర్కొన్నారు.గతంలో ఎన్యుమరేషన్ ఫారాలు జారీ అయినప్పటికీ, అవి తిరిగి అందక గైర్హాజరు, నివాసం మార్పు, మరణం, డూప్లికేట్ (ఏఎస్డీడీ)గా గుర్తించడం వల్ల ముసాయిదా జాబితాలో పేర్లు చేరని అర్హులైన ఓటర్లకు ఈ అవకాశం వర్తిస్తుందని తెలిపారు. సంబంధిత ఓటర్లు తమ ప్రస్తుత సాధారణ నివాస ప్రాంతానికి చెందిన ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), సహాయ ఎన్నికల నమోదు అధికారి (ఏఈఆర్వో)లను సంప్రదించాలని సూచించారు.

నివాసం మారకుండా అదే ప్రాంతంలో ఉంటున్న సంబంధిత ఓటర్లు పూర్తిచేసిన ఎన్యుమరేషన్ ఫారంతో పాటు, గతంలో ఫారం సమర్పించలేకపోవడానికి గల కారణాలను అనుబంధం--బీలో పేర్కొని సమర్పించాలని తెలిపారు. ఈ పత్రాలను సంబంధిత ఈఆర్వో, ఏఈఆర్వో లేదా బీఎల్వోకు స్వయంగా లేదా కుటుంబ సభ్యుల ద్వారా అందించవచ్చని పేర్కొన్నారు. ఈసీఐనెట్ ద్వారా ఈ--సంతకంతో ఆన్లైన్లో సమర్పించే సదుపాయాన్ని కూడా కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మరో ప్రాంతానికి నివాసం మారి, ఈ ప్రత్యేక అవకాశం పరిధిలోకి వచ్చే ఓటర్లు ఫారం--8 సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎన్యుమరేషన్ ఫారంతో పాటు అనుబంధం--సీలో పాత, కొత్త చిరునామాలు, కొత్త నియోజకవర్గ వివరాలను నమోదు చేసి, నివాస ధృవీకరణ పత్రంతో ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతానికి సంబంధించిన ఈఆర్వో లేదా ఏఈఆర్వోకు సమర్పించాలని సూచించారు. అవసరమైన సహాయం కోసం కొత్త నివాస ప్రాంతంలోని బీఎల్వోను సంప్రదించవచ్చని తెలిపారు. చిరునామా ధృవీకరణ పత్రాలు లేని నిరాశ్రయులకు బీఎల్వో క్షేత్రస్థాయి పరిశీలన నివేదికను నివాస రుజువుగా పరిగణిస్తారని పేర్కొన్నారు.సంబంధిత ఓటర్లు తమ పాత ఓటరు గుర్తింపు కార్డు సంఖ్యను ఉపయోగించి భారత ఎన్నికల సంఘం వెబ్సైట్ లేదా ఈసీఐనెట్ యాప్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారాన్ని పొందవచ్చని తెలిపారు. ఇప్పటికే ఎస్ఐఆర్ ప్రక్రియలో కొత్త ఓటరు నమోదుకు ఫారం--6 సమర్పించిన వారు తిరిగి ఎన్యుమరేషన్ ఫారం, అనుబంధ ప్రకటన సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

సంబంధిత ఓటర్ల జాబితాలను పేరు చేరకపోవడానికి గల కారణాలతో సహా పోలింగ్ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాలు, సంబంధిత ఇతర కార్యాలయాల్లో మళ్లీ ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. ఈ జాబితాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్సైట్లోనూ అందుబాటులో ఉంచాలని ఆదేశాల్లో పేర్కొన్నట్లు తెలిపారు.

బీఎల్వోలు రాజకీయ పార్టీల బూత్స్థాయి ఏజెంట్ల సహకారంతో ఇంటింటికీ వెళ్లి సంబంధిత ఓటర్లను సంప్రదించి, ఫారాలు అందజేయడంతో పాటు వాటిని సమర్పించే విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. అందుబాటులో ఉన్న సంప్రదింపు వివరాల ఆధారంగా వాట్సాప్, ఈమెయిల్, ఎస్ఎంఎస్ తదితర మార్గాల ద్వారా కూడా ఫారాలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అందిన దరఖాస్తులపై అర్హత, సాధారణ నివాసం తదితర వివరాలను నిబంధనల మేరకు పరిశీలించి, ఆమోదించిన పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఆమోదం పొందిన ఓటర్లకు గతంలో కేటాయించిన ఓటరు గుర్తింపు కార్డు సంఖ్యనే తిరిగి కేటాయిస్తారని పేర్కొన్నారు.

ఈ ప్రక్రియను నవంబర్ 21 నాటికి అన్ని విధాలా పూర్తి చేసి, వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను తుది ఓటరు జాబితాలో చేర్చుకునేందుకు అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించాలని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు,
తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరు తమ బ్యాంక్ అకౌంట్ కెవైసీ అప్డేట్ చేసుకోవాలి



- ఆండోల్ డివిజన్ ఆర్బిఐ కౌన్సిలర్ మురళీకృష్ణ

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబరు 07 (ప్రజాబలం) : సంగారెడ్డి జిల్లా:ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ యొక్క కేవైసీ అప్డేట్ చేసుకోవాలని ఆందోల్ డివిజన్ ఆర్బిఐ కౌన్సిలర్ మురళీకృష్ణ" అన్నారు. ఈరోజు ఆదివారం ఎస్,ఇటిక్యాల, గ్రామంలో వారు మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరు కెవైసీ అప్డేట్ చేసుకోవాలని చెప్పారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండి అకౌంట్లను సురక్షితంగా ఉంచుకోవాలి,ఏదైనా అపరిచిత నంబర్ నుంచి ఫోన్ కాల్స్ వస్తే ఓటీపీలు కానీ బ్యాంక్ సంబంధించిన వివరాలు కానీ ఇతరులకు చెప్పకూడదు,అని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ఇన్సూరెన్స్ ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన మరియు జీవన్ జ్యోతి బీమా యోజన గురించి తెలిపారు, సైబర్ మోసాల గురించి అప్రమత్తంగా ఉండాలన్నారు, అకౌంటు కు, సంబంధించి సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయాలనుకుంటే 1930 కి కాల్ చేసి అకౌంట్ ను సురక్షితంగా కాపాడుకోవాలి అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలతోపాటు గ్రామస్తులు,
యువకులు, పాల్గొన్నారు.....

ఉపాధి హామీ పనుల అమలులో మేట్ల పాత్ర కీలకం

- కూలీలకు, అధికారులకు మధ్య సమన్వయంతో పనిచేయాలి

సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 07: ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో మేట్లు కీలక పాత్ర పోషించాలని సత్తుపల్లి ఎంపీడీవో సూచించారు. సత్తుపల్లి మండలంలో ఎఁడీ-పథకానికి సంబంధించి మేట్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రారంభించారు.ఈ సందర్భంగా కల్లూరు క్లస్టర్ ఏపీడీ చలపతి మాట్లాడుతూ.. మేట్లకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. కూలీలకు, అధికారులకు మధ్య సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.పథకంలో భాగంగా కూలీల చీవీమీ హాజరు నమోదు, మస్టర్ల నిర్వహణ, రోజుకు రూ.308 వేతనం అందేలా పనులకు మార్కింగ్ ఇవ్వడం, కొలతల ప్రకారం పనులు చేయించడం, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. జాబ్ కార్డులు లేని వారికి కార్డులు ఇప్పించడం, పాత జాబ్ కార్డులను అప్డేట్ చేయించడం, పనుల కొలతలకు అనుగుణంగా కూలీలతో పని చేయించడం వంటి బాధ్యతలను



వివరించారు.ప్రతి పని ప్రదేశంలో మేట్లు అందుబాటులో ఉంటూ గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లకు సహకరించాలని, గ్రామాల్లో చేపట్టాల్సిన ఉపాధి పనులను గుర్తించడంలో చురుకుగా వ్యవహరించాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఏపీవో నరసింహారావు, ఈసీ శ్రీను, టీఏలు, సీఓలు, మేట్లు పాల్గొన్నారు.

ఎట్టకేలకు డ్రైనేజీ పైప్లైన్ లీకేజీ సమస్యకు మరమ్మత్తు పనులు

- ప్రజల సమస్యల పరిష్కారంలో మాజీ వార్డు మెంబర్స్
- మాజీ వార్డు మెంబర్స్ నిర్మల ముదిరాజ్ , మంద జగన్లను అభినందించిన స్థానిక ప్రజలు

హైద్రాబాద్ నవంబర్ 7:ఎట్టకేలకు డ్రైనేజీ పైప్లైన్ లీకేజీ సమస్యకు మరమ్మత్తు పనులకు మోక్షం లభించింది.ప్రజల సమస్యల పరిష్కారంలో మాజీ వార్డు మెంబర్స్ ముందుకు వచ్చారుబౌద్దనగర్ డివిజన్ లోని అంబర్ నగర్ కు చెందిన మాజీ వార్డు మెంబర్స్ నిర్మల ముదిరాజ్ , మంద జగన్ లు .బౌద్దనగర్ డివిజన్ పరిధిలోని అంబర్ నగర్ బస్తీలో గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ పైప్లైన్ లీకేజీ సమస్య ను స్థానిక ప్రజల అనేక ఇబ్బందులు ఎదురుకొంటున్నారు.

స్థానిక బస్తీవాసుల విజ్ఞప్తి మేరకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. దీంతో డ్రైనేజీ పైప్లైన్ లీకేజీ సమస్యకు పరిష్కారం లభించింది. ఎన్నో రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ సమస్య పరిష్కారం



కావడంతో అంబర్ నగర్ బస్తీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్మల ముదిరాజ్ ,మంద జగన్కు, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ లకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో రాజు యాదవ్. కృష్ణా రవి. పురుషోత్తం. రామ్. సింగ్. పీటర్. ఫ్రేమ్. సాయి. వినోద్ తదితరులు పాల్గొన్నారు

గ్రీన్ఫీల్డ్ హైవేపై తప్పిన పెను ప్రమాదం..



- నిద్రమత్తులో రైలింగ్ను ఢీకొట్టిన లారీ.. డ్రైవర్కు స్వల్ప గాయాలు

సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 07: గ్రీన్ఫీల్డ్ హైవేపై తృటిలో పెను ప్రమాదం తప్పింది. కల్లూరు సమీపంలో వెళ్తున్న ఓ లారీ డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న రైలింగ్ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. భారీ ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.
డ్రైవర్లు నిద్రమత్తులో వాహనాలు నడపకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాహన దారులు సూచిస్తున్నారు.

టపాసులు కాల్చేటప్పుడు జరభద్రం ప్రొఫెసర్ లిల్లీ మేరి

హైదరాబాద్ నవంబర్ 7: దీపావళి టపాసులు పేల్చినప్పుడు శబ్దముతో పాటు పొగలు ఆలుముకుంటాయి. టపాసులు తయారీలో వాడే అత్యధిక మెగ్నీషియం, కార్బైట్ లే ఇంత దట్టమైన పొగలకు కారణం. టపాసుల పొగ చర్మాన్ని తాకినప్పుడు ఈ రసాయనాలు చర్మం మీద అతుక్కుని దురద,మంట,కెమికల్ బర్న్అలర్జీలను కలుగజేస్తాయి. ఇక పొగతో పాటు టపాసులు తయారీలో ఉపయోగించే రాళ్లు కూడా చర్మానికి తగిలి గాయాలు చేస్తాయి. కొన్నిసార్లు బాంబులు, రాకెట్లు చాలా దగ్గర నుంచి పేలినప్పుడు వాటి నిప్పు రవ్వలు చర్మం మీద పడి అంటుకుపోతాయి. కొన్ని బాంబులు చేతుల్లోనే పేలతాయి. ఇలా దీపావళి టపాసుల పేలుళ్లు, పొగల వల్ల చర్మానికి జరిగే నష్టం ఎక్కువే! కాబట్టి కొన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలి అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు. ఒళ్ళు జర భద్రంఒళ్లంతా కప్పి ఉంచే కాటన్ దుస్తులు ధరించాలి. పేలే టపాసులకు దూరంగా ఉండాలి. మీది సున్నిత మైన చర్మం అయితే టపాసులు పేల్చే సమయంలో ముఖానికి, చేతులకు కాటన్ స్కార్ఫ్ చుట్టుకోవాలి. టపాసులు కాల్చిన తర్వాత సబ్బు నీటితో చేతులు, ముఖం కడుక్కోవడం మర్చిపోకూడదు. శుభ్రంగా కడిగిన తర్వాత తప్పనిసరిగా మాయిశ్చరైజర్ రాసుకోవాలి. గాయాలు శుభ్రంగా కడిగి యాంటీబయాటిక్ క్రీమ్ పూసుకుంటే సరిపోతుంది. గాయం తీవ్రంగా ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి. ఆస్పత్రికి చేరేవరకు గాయాలను



శుభ్రమైన బట్టతో కప్పి ఉంచాలి. లోతైన గాయాల మీద దూదితో కట్టు కడితే అది గాయానికి అతుక్కుపోయి, దాని తొలగించిన ప్రతిసారి కొత్తగా మానిపోతున్న గాయం మళ్ళీ తిరగబెడుతూ ఉంటుంది. కాబట్టి దూది జోలికి వెళ్ళకూడదు. కంటి పాపలు పదిలంగాటపాసులు పేలుతూనే నిప్పు రవ్వలను విరజిమ్ముతాయి. అవి చిన్నవి అయితే గాల్లోకి లేచి నేలను తాకే లోపే ఆరిపోతాయి. అవే పెద్దవైతే మాత్రం జాగ్రత్తగా ఉండాల్సిందే! పెద్ద శబ్దంతో పేలి టపాసుల రవ్వలు ఒళ్ళేటితో పాటు కళ్ళలో కూడా ఎగురొచ్చి పడతాయి. కనుగుడ్డుకు రవ్వలుతగిలి గాయాలు అవుతాయి. ఇలాంటప్పుడు కనుగుడ్డులోని కార్నియాకు నష్టం జరగవచ్చు. గాయం తీవ్రతను బట్టి రెటీనా నరం దెబ్బ తినవచ్చు. ఒకవేళ కా టరాక్ట్ ఏర్పడితే దాన్ని తొలగించి కుట్లు వేసి సరి చేయవచ్చు. కంటిలో దెబ్బ తగిలిన భాగాన్ని బట్టి చికిత్స చేయాల్సి ఉంటుంది. అసలు ఈ సమస్యలేవీ రాకుండా ఉండాలంటే టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ప్రొఫెసర్ లిల్లీ మేరి అన్నారుసురక్షిత పద్ధతులు ముక్కుకి, నోటికి కాటన్ స్కార్ఫు చుట్టుకోవాలి. రంగుల పొగలు వెదజల్లే టపాసులు మరింత ప్రమాదకరమైనవి. వాటిని కాల్చిక పోవడం మంచిది.తక్కువ పొగలు వెదజల్లే టపాసులకు పరిమితం అవ్వటం మేలు. టపాసులు కాల్చేటప్పుడు వాటి మీదకు వంగి చూడకుండా, చేతిని దూరంగా చాపి ఉంచాలి. ఇంట్లోకి పొగ వెళ్లకుండా తలుపులు మూసి ఉంచాలి. టపాసులు కాల్చిన మరునాడు ఉదయాన్నే వాకింగ్ చేయడం మానుకోవాలి. ఆ సమయంలో వాతావరణంలో కాలుష్యాల పరిమాణం ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ పొగలు వెదజల్లే చిచ్చుబుడ్లు, మతాబులు, భూ చక్రాలు లాంటి టపాసుల కాల్చకూడదు. మరీ ముఖ్యంగా ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు ఉన్నవాళ్లు టపాసులకు దూరంగా ఉండాలి అని ప్రొఫెసర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

బిఎస్ఎన్ఎల్ టవర్ విద్యుత్ షాక్ తో 5 పందుల మృతి పందుల విలువ 70000 ఉంటాయని అంచనా

ములుగు జిల్లా ఏటూరునాగారం ప్రజాబలం ప్రతినిధి 07:ఏటూరు నాగారం మండల కేంద్రంలో నిర్మించిన బిఎస్ఎన్ఎల్ టవర్ విద్యుత్ షాక్ తాకడంతో ఐదు పందులు మృతి చెందినట్లు పందుల యజమాని సల్ల లక్ష్మయ్య సల్ల రాము తెలియజేశారు నిన్న సాయంత్రం పందుల కోసం వెతుకులాట చేయడంతో బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద విద్యుత్ షాక్ తలిగి మృతి చెందినట్లు తెలిపారు వెంటనే సంబంధిత బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ కు ఫోన్ చేసి తెలుపగా కరెంటు నిలిపివేసి పర్యవేక్షించగా ఎర్త్ తగిలి



మృతి చెందినట్లు తెలిపారు దీనితో బాధితులు మాకు నష్టపరారం చెల్లించాలని బి ఎస్ ఎన్ ఎల్ టవర్ నిర్వాహకులపై
పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

మర్పల్లి మండలం ప్రజలకు జై భవాని క్లాత్ వారి దీపావళి శుభాకాంక్షలు ప్రొప్రైటర్ వెంకట్ రామ్ బ్రదర్స్



7 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం మర్పల్లి మండల ప్రజల అక్క చెల్లెళ్లకు అన్నదమ్ములకు నాయకులకు ప్రజలకు జై భవాని క్లాత్ ప్రొప్రైటర్ వెంకట్ రామ్ బ్రదర్స్ దీపావళి శుభాకాంక్షలు తెలియప రిచారు దీపావళి పండుగ అక్క చెల్లెళ్లతో సిరిసంపదలతో కొత్త వెలుగులతో ఘనంగా సంతోషంగా పండగ జరుపుకోవాలని మర్పల్లి జై భవాని క్లాత్ షోరూం ప్రొప్రైటర్ వెంకట రామ్ బ్రదర్ శ్రీకాంత్ తెలిపారు

జోగిపేటను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దు కుందాం

- అందోల్ -జోగిపేట పట్టణ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు
- అందోల్ - జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ (చిట్టిబాబు)

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 07 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా: చెడుపై మంచి చీకటిపై వెలుగు సాధించిన విజయానికి, ప్రతికగా జరుపుకునే దీపావళి,పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులునింపాలని , అందోల్ - జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ(చిట్టిబాబు) ఆకాంక్షించారు, ఈ సందర్భంగా జోగిపేట పట్టణ ప్రజలకు, వారి కుటుంబ సభ్యులకు, హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు, ఈ పర్వదినం ప్రతి కుటుంబంలో



ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, వెల్లి విరియా లని ఆకాంక్షించారు, జోగిపేట పట్టణాన్ని పరిశుభ్రంగా సుందరంగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు, ప్రజలందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు, ప్రజలు నీటిని వృధా చేయకుండా, పొదుపుగా వినియోగించాలని, తమ ఇళ్లతో పాటు పరిసర ప్రాంతాలను, వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సూచించారు, పర్యావరణానికి హాని కలగకుండా, కాలుష్య రహిత వాతావరణంలో సురక్షితంగా దీపావళి వేడుకలు జరుపుకోవాలని కోరారు, పట్టణ అభివృద్ధి అనేది కేవలం పాలకవర్గం బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు, ప్రజల సహకారం ఐకృత సామాజిక బాధ్యతతో జోగిపేటను, పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన, ఆదర్శ పట్టణంగా తీర్చి దిద్దుకుం దామని,మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)పిలుపునిచ్చారు...

వికారాబాద్ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 7 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: వికారా బాద్ జిల్లా ప్రజలకు ఎన్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థా పకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ కొండల్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు, వికారాబాద్ జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కొత్త వెలుగులతో సంతోషంగా దీపావళి పండగ జరుపుకోవాలని వికారాబాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ కొండల్ రెడ్డి తెలిపారు

పట్లూర్ గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు గ్రామ సర్పంచ్ పరుశురాం

వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 7 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం పట్లూర్ గ్రామ ప్రజలకు అనుబంధ గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియ పరచిన గ్రామ సర్పంచ్ పరుశురాం, గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో కొత్త వెలుగులతో దీపావళి పండుగ ఘనంగా సంతోషంగా జరుపుకోవాలని గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు



దళితులపై దాడులను అరికట్టాలి,దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

- పి, మొగులయ్య మహనీయుల ఉత్సవ కమిటీ నాయకుడు

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 07 (ప్రజాబలం) : సంగారెడ్డి జిల్లా:దళిత మహిళలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకురక్షణ కల్పించాలి పి.మొగులయ్య, ఇటీవలకా లంలో దళితమహిళలపై దళిత ప్రజాప్రతినిధులు మరియు అధికారులపై జరుగుతున్న దాడులు అవమానకర ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, మహనీయుల ఉత్సవ కమిటీ నాయకుడు పి, మొగులయ్య, అన్నారు,సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం, ఆత్మగౌరవంతో జీవించే స్వేచ్ఛ ఉన్నప్పటికీ దళితులపై దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు దళిత మహిళలపై



దాడులు చేయడం దళిత ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులను విధుల నిర్వహణలో అడ్డుకోవడం అవమానాలకు గురిచేయడం వంటి ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామ నితెలిపారు, దళితులపై దాడులుచేసే వారిపై చట్టంకరి నంగా,వ్యవహరించాలి, బాధ్యులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని బాధితులకు న్యాయం జరిగేలా సమగ్ర విచారణ చేపట్టి చట్ట ప్రకారం కఠిన శిక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత మహిళలకు దళిత ప్రజా ప్రతినిధులకు అధికారులకు తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు,దళితుల ఆత్మగౌరవంపై దాడి అంటే సమాజ న్యాయంపై దాడిఅణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కుల వివక్షకు తావులేని సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పి, మొగులయ్య, పిలుపునిచ్చారు..

సిపిఐ పార్టీ మేకల రవి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి

- గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

హైద్రాబాద్ నవంబర్ 7:సిపిఐ పార్టీ మేకల రవి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ రాజనాల శ్రీహరి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు మేకల రవి శివనగర్ చెందిన విద్యార్థి విభాగం నుండి క్రియాశీల రాజకీయంలోకి వచ్చి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నో ఆందోళనలు చేసి ప్రజలపై చేసిన మైక్రో ఫైనాన్స్ దౌర్జన్యాన్ని ఎండగట్టి నిలిపివేసిన యువత తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అనేక సార్లు జైలుకు వెళ్లిన వ్యక్తి ఇతని తల్లిదండ్రులు మాజీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా ప్రతిసారి ఎలక్షన్లలో పనిచేశారు సిపిఐ పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పోతులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గెలుపు కు కీలక పాత్ర పోషించాడు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు



ప్రస్తుతం ఆయన కుటుంబ సభ్యులు ఆర్థిక సంక్షోభంలో ఉన్నారు ఇతనికి భార్య ముగ్గురు ఆడపిల్లలు వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆ దుకోవాలని అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను సీఎం రేవంత్ రెడ్డిని
రాజనాల శ్రీహరి కోరారు.

పుచ్చుపళ్ళు కాకుండా క్రాన్‌బెర్రీ జ్యూస్ హెల్ప్ చేస్తుందా, నిపుణులు ఏమంటున్నారంటే

దంతాలపై బ్యాక్టీరియా పెరిగితే అది కేవలం దంత ఆరోగ్యాన్ని నోటి శుభ్రతనే దెబ్బతీయదు. మన ఆరోగ్యాన్ని కూడా పాడుచేస్తుంది. అలా కాకుండా ఉండేందుకు చాలా మంది ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటారు. ఏ టూత్‌పేస్ట్ వాడాలి, మరే మౌత్ వాష్ మంచిదంటూ వెతుకుతుంటారు. వీటితో పాటు దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు సరైన డైట్ కూడా ఫాలో అవ్వాలి. దంత ఆరోగ్యాన్ని కాపాడే ఫుడ్స్ తీసుకోవాలి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ జ్యూస్ కూడా దంతాల ఆరోగ్యాన్ని కాపాడడంలో హెల్ప్ చేస్తుందని చెబుతున్నారు సైంటిస్టులు. అదే క్రాన్‌బెర్రీ జ్యూస్.నోటి శుభ్రత, దంతాలని కాపాడుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే, దంతాలపై బ్యాక్టీరియా పెరిగితే అది నోటి ఆరోగ్యాన్ని దెబ్బతీసి బాడీలోని ఇతర భాగాలపై కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. దంతాలపై హానికరమైన బ్యాక్టీరియా పెరిగినప్పుడు పుచ్చుపళ్ళు ఏర్పడడం, చిగుళ్ళ సమస్యలు, నోటి దుర్వాసన వంటి సమస్యలు వచ్చి చివరికి పళ్ళు ఊడిపోతాయి. అలాంటి సమస్యలు రాకుండా ఉండేందుకు ముందునుంచే జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిది. కేవలం ఓరల్ కేర్ తీసుకుంటే సరిపోదు. మనం లోపలి నుంచి దంతాలని కాపాడే ఫుడ్స్, విటమిన్స్‌ని తీసుకోవాలి. అలాంటి వాటిలో క్రాన్‌బెర్రీ జ్యూస్ ఉందంటున్నారు సైంటిస్టులు.

యూనివర్సిటీ ఆఫ్ ఇల్లినాయిస్ చికాగోకి చెందిన శాస్త్రవేత్తలు స్వచ్ఛమైన క్రాన్‌బెర్రీ జ్యూస్ తీసుకుంటే దంతాలపై హానికరమైన బ్యాక్టీరియా నుండి పంటిని కాపాడుతుందనే విషయంపై పరిశోధనలు జరిపారు. ఇందులో కొన్ని ఆశ్చర్యపరిచే విషయాలు తెలిశాయి.క్రాన్‌బెర్రీ జ్యూస్‌ని ఇప్పటికే మూత్రనాళ ఇన్ఫెక్షన్స్‌ని దూరం చేయడానికి చాలా మంది సజెస్ట్ చేస్తుంటారు. దీనికి కారణం అందులోని ప్రోయాంథోసైనిడిన్స్ అనే సమ్మేళనాలు. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కాబట్టి. ఇవి ఈ.కోలి సహా కొన్ని రకాల బ్యాక్టీరియా కణాలకు అంటుకునే సామర్థ్యాన్ని తగ్గిస్తాయి. ఈ బ్యాక్టీరియా ఆహారం, డ్రింక్స్‌లోని చక్కెరని ఆహారంగా తీసుకుని యాసిడ్స్‌ని రిలీజ్ చేస్తాయి. ఆ యాసిడ్స్ దంతాల ఎనామెల్‌ని బలహీన పరిచి కావిటీస్‌కి కారణమవుతాయి.కొంతమంది పెద్దవారు,



చిన్నవారిని పరిశోధనకి ఎంచుకున్న శాస్త్రవేత్తలు వారిని స్వచ్ఛమైన క్రాన్‌బెర్రీ జ్యూస్‌ని పుక్కిలించమని చెప్పారు. అలా చేయడంవల్ల పెద్దవారిలో పాచి బ్యాక్టీరియా పెరగడం 44 శాతం తగ్గిందని, అదే పిల్లల్లో 33 శాతం తగ్గినట్లుగా గుర్తించారు. దీనిపై పరీక్ష జరిపిన కొన్ని ముఖ్య విషయాలని చెబుతున్నారు.

క్రాన్‌బెర్రీ జ్యూస్ మన దంతాలకి ఎన్నో లాభాలని అందిస్తుందని చెబుతున్నారు పరిశోధకులు. స్వచ్ఛమైన తీపిని లేని ఈ క్రాన్‌బెర్రీ జ్యూస్ దంతాలపై పాచి పేరుకుపోవడాన్ని నెమ్మదింపజేసి దంతక్షయానికి కారణమయ్యే యాసిడ్ ఉత్పత్తిని తగ్గిస్తుందని పరిశోధనల్లో తేలింది. ఈ జ్యూస్‌లో నోటి ఆరోగ్యాన్ని కాపాడే సహజ సమ్మేళనాలు ఉన్నట్లుగా పరిశోధకులు చెబుతున్నారు.అయితే, క్రాన్‌బెర్రీ జ్యూస్ తాగే ముందు ఏది పడితే అది తాగొద్దు. స్వచ్ఛమైన అందులోనూ పంచదార కలపని జ్యూస్‌ని తీసుకుంటేనే బెనిఫిట్స్ ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఈ జ్యూస్‌తో పుక్కిలించడం వల్ల పిల్లలు, పెద్దల దంతాలపై ప్లాక్ ఉత్పత్తి తగ్గినట్లు గుర్తించినప్పటికీ, పూర్తి వివరాలకోసం మరిన్ని అధ్యయనాలు అవసరమని చెబుతున్నారు.

క్రాన్‌బెర్రీ జ్యూస్ తాగడం వల్ల దంతాలపై పాచి పేరుకుపోవడం తగ్గుతుంది. అయితే, కేవలం దీని వల్ల సమస్య తగ్గదు. స్వీట్స్, చాక్లెట్స్ వంటివాటిని తక్కువగా తినడం, రోజుకి రెండుసార్లు బ్రష్ చేయడం, రెగ్యులర్‌గా డెంటల్ చెకప్స్, ఫ్లాసింగ్ వంటి వాటిని డెంటల్ డాక్టర్ సజెస్ట్ చేసిన ట్లుగా ఫాలో అయితే మన నోటి, దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని ఎంత వరకు పాటించాలనేది, విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.??

ఈనెల 9న జిల్లెల్లగూడలో యాదవ సమ్మేళనం



హైదరాబాద్ నవంబర్.7: జిల్లెల గూడ యాదవ 12వ సదర్ సమ్మేళన వేడుకలు ఈనెల 9న వివేకానంద ఎక్స్ రోడ్ జిల్లేలగూడలో నిర్వహిస్తున్నారు. సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రంగా రెడ్డి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ బి సిద్దేశ్వర చారి హాజరుతున్నట్లు సమ్మేళన కమిటీ అధ్యక్షులు ఐచ్చబోయిన రమేష్ యాదవ్, కమిటీ సభ్యులు కాశీరాం యాదవ్, నరసింహ యాదవ్, సైదులు యాదవ్, గడ్డం జగన్ ముదిరాజులు తెలిపారు ఈ మేరకు నేడు సిద్దేశ్వర చారిని కలిసి ఆయన నివాసంలో ఆహ్వాన పత్రికను
అందజేశారు.

ఈ నెల 19 నుంచి ఉచిత చీరల పంపిణీ - రేషన్ కార్డుంటే చాలు - ఈసారి రంగు మారింది



హైదరాబాద్:తెలంగాణలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 19న నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. దీనిని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాజధాని శివార్లలోని మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.చీరల పంపిణీ పథకానికి రూ.334 కోట్లు కేటాయింపు

రాష్ట్రంలో 2026 సంవత్సరానికి ఉచిత చీరల పంపిణీ పథకం కోసం ప్రభుత్వం రూ.334 కోట్లను కేటాయించింది. గతంలో చీరలు పాల పిట్ట రంగులో ఉండగా, ఈసారి ఎరుపు జరీ అంచుతో కూడిన చిలక పచ్చ రంగును ఎంపిక చేశారు. ఏప్రిల్ నుంచి సిరిసిల్లతో పాటు మరో 13 కేంద్రాల్లో చీరల ఉత్పత్తి ప్రారంభమైంది. మొత్తం 95 లక్షల మందికి పంపిణీ చేయాలన్న లక్ష్యంతో, ఇప్పటి వరకు 65 లక్షల చీరలను తయారు చేశారు.ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొనిఈ చీరలను ఇప్పటికే జిల్లాలకు పంపారు. దాదాపు 2 నెలల క్రితమే సగానికి పైగా చీరలు సిద్ధమైనప్పటికీ, దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 19న చీరలను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో దీనికి ఆమోదం తెలిపారు.చీరల పంపిణీ కోసం ప్రత్యేక యాప్తెల్ల రేషన్?కార్డులు ఉన్న కుటుంబాల్లోని మహిళలకు వారం రోజుల పాటు ఈ చీరలను పంపిణీ చేయనున్నారు. చీరల పంపిణీ కోసం ఓ ప్రత్యేక యాప్‌ను సిద్ధం చేశారు. మహిళలు పంపిణీ కేంద్రాలు లేదా ఇళ్ల వద్ద పంచాయతీ అధికారులకు తమ ఆధార్ కార్డులను చూపించాలి. యాప్ ద్వారా ఫొటో తీసి, వివరాలను ధ్రువీకరించిన తర్వాత చీరలను పంపిణీ చేస్తారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది, సెర్ప్? ఉద్యోగులకు ప్రభుత్వం పంపిణీ బాధ్యతలను అప్పగించింది.అధికారులకు సూచనలు ఇందిరమ్మ చీరల పంపిణీపై ఉన్నతాధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి పలు సూచనలు చేశారు. అర్హులైన మహిళందరికీ ఇందిరమ్మ చీరను అందించాలని అధికారులకు తెలిపారు. మహిళలకు ఇచ్చే చీరల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడొద్దని స్పష్టం చేశారు. సాంకేతికతను మహిళలకు ఇచ్చే చీరల నాణ్యత విషయంలో వినియోగించుకుని ఇందిరమ్మ చీరల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

పాత గుడ్డలతో తయారు చేసిన బెడ్ షీట్స్‌ను రేవంత్ రెడ్డి మనవడు కప్పుకుంటాడా..?



హైదరాబాద్ :గురుకుల టెండర్లను టెస్కో ద్వారానే ఇవ్వాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్లజ్జగా, నిస్సిగ్గుగా ఒక దోపిడీ వ్యవస్థను ఎట్ల నడుపుతుందనడానికి సోదాహరణంగా మీకు పత్రికా సమక్షంలో ఇవన్నీ ముందు పెట్టామన్నారు.మన చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రం (కార్పెట్). మరమగ్గాల మీద పాత వస్త్రాలను రీసైకిల్ చేసి తద్వారా యార్‌ను తయారు చేసిన వస్త్రం. దాదాపు ఇది రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది పేదింటి బిడ్డలకు కార్పెట్లుగా ఇచ్చే పథకం ద్వారా అటు చేనేత కార్మికుల నుంచి ఇటు మఫత్‌లాల్ గుజరాత్‌కు చెందిన కంపెనీ, రకరకాల కంపెనీల దగ్గర నుండి తీసుకున్నారు. వాళ్లేమో సిల్క్ మిక్స్‌డ్ రీసైకిల్డ్‌తో తయారు చేసిన కార్పెట్ ఒకటి.. మన తెలంగాణ చేనేత కార్మికులు కష్టించి సాంచల మీద గంటల తరబడి కాళ్లు, చేతులు ఆడిస్తూ వాళ్లకున్న సృజనా తృకత, మేథా శక్తిని మొత్తం కలగలిపి తయారు చేసిన కార్పెట్ ఇంకోటి.. ఇంకోటేమో బొచ్చు అంటుకుంటదని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ వివరించారు.

రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్‌రెడ్డికి మెమొరీ లాస్.



హైదరాబాద్ : రేవంత్ రెడ్డి తమ్ముళ్లకు ఇంత ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చినయ్ బీఆర్ ఎస్ నాయకులు మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తమ్ముళ్ల ఆస్తుల గురించి అసలు విషయం చెప్తా మీకు.. 2023లో బిజినెస్ స్టాండర్డ్ పేపర్‌లో వచ్చిన జాబితా ఇది.. హెచ్ డీఎఫ్‌సీ బ్యాంక్ ఒక నోటీస్ ఇచ్చింది. పేపర్‌లో ఎగవేతదారులది నోటీస్ ఎప్పుడొస్తది.. మొదట సమాచారమిస్తరు.. ఒకసారి ,రెండుసార్లు ఫోన్ చేస్తరు బ్యాంకుల వాళ్లు నువ్వు అప్పు తీసుకున్నవ్.. పైసలు కట్టు అంటరు. తర్వాత మెయిల్స్ వస్తది.. ఆ తర్వాత మనుషులను పంపుతరు.. ఆ తర్వాత ఇట్లా పేపర్లు వస్తయన్నారు.అనుముల కొండల్ రెడ్డి ఇంటికి నోటీస్ పెట్టారు.. రూ.2.89 కోట్లు అప్పు తీసుకున్నవ్.. గచ్చిబౌలి, శేరిలింగంపల్లిలోని 300 గజాల జాగా తనఖా పెట్టి రూ.2.89 కోట్లు అప్పు తీసుకున్నవ్.. ఎప్పుడిస్తవ్ వాపస్ అని హెచ్‌డీఎఫ్‌సీ ఇంత పెద్ద అడ్వర్టైజ్‌మెంట్ వేసిందని మన్నె క్రిశాంక్ తెలిపారు. 2023లో మీరు తీసుకున్న రూ.2.89 కోట్లు అప్పు తీర్చడానికి డబ్బులు లేవు కానీ.. ఇవాళ మీరు 50 వేల కోట్ల ఆస్తులు ఎట్లా నిర్మాణం చేస్తరు.. ఎట్లా రక్షణ వైమానిక శాఖ చైర్మన్ అయిపోతవు.. ఎట్లా నీకు రూ.200 కోట్ల జాగాను ప్రభుత్వం ఇస్తది.. ఇంకా దారుణమేంటంటే.. ఇది 2025 కోర్టు డాక్యుమెంట్.. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ వర్సెస్ అనుముల కొండల్ రెడ్డి బ్రదర్ ఆఫ్ చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి. ఈ ఆర్డర్ వచ్చింది 2025 నవంబర్ 26. ఈ కేసు ఏంటంటే..రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్ రెడ్డి ఇన్‌కం ట్యాక్స్ ఎగ్గొట్టేసి.. ఇన్‌కం ట్యాక్స్ కట్టకుండా కొన్ని సంవత్సరాలు దాటవేస్తుంటే.. ఆస్తులు పెరుగుతుంటే ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ కేసు వేశారు.

ధరణి అక్రమాలపై సీఐడీ కీలక ఆపరేషన్ - 9 మంది అరెస్ట్



హైదరాబాద్ :తెలంగాణలో ధరణి పోర్టల్ భూ రికార్డుల అక్రమాల వ్యవహారంపై సీఐడీ తన దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో తాజాగా మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. తొలుత నలుగురిని అరెస్ట్ చేసిన సీఐడీ, తాజా చర్యలతో ఈ కేసులో ఇప్పటివరకు బాధ్యులైన తొమ్మిది మందిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్లయింది. ధరణి అక్రమాల గుట్టు రట్టు చేసేందుకు సీఐడీ అధికారులు రెండు రోజుల పాటు (గురువారం రాత్రి, శుక్రవారం) రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించారు. ఇందుకోసం 15 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి ఏకకాలంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.ధరణి పోర్టల? అక్రమాలపై ఆరా!రాజధాని హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్, భువనగిరి, గజ్వేల్ తదితర కీలక ప్రాంతాల్లో ఈ సోదాలు సాగాయి. ధరణి పోర్టల్ రోజువారీ నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన ఆపరేటర్లను, డేటా ఎంట్రీ సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని సీఐడీ అధికారులు క్షుణ్ణంగా విచారించారు. పోర్టల్‌లోకి అక్రమంగా లాగిన్ అయి, విలువైన భూముల యాజమాన్య హక్కులను మార్చినట్లు సీఐడీ ప్రాథమికంగా ఆధారాలు సేకరించింది. సీఐడీ ప్రాథమిక విచారణ అనంతరం వీరిలో నలుగురి పాత్రపై స్పష్టత రావడంతో వారిని అరెస్ట్ చేసింది.ముఖ్యంగా న్యాయస్థానాల్లో ఉన్న కోర్టు కేసులు, కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఆసరాగా చేసుకుని రికార్డుల్లో అక్రమ మార్పులు చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు అత్యంత విలువైన భూదాన్ భూములకు అక్రమంగా బై నంబర్లు సృష్టించి, వాటి యాజమాన్య హక్కులను ఇతరులకు కట్టబెట్టిన ఉదంతాలపై సీఐడీ దర్యాప్తు బృందాలు ప్రత్యేకంగా దృష్టి సారించాయి. అయితే ఈ ఆపరేషన్ గురించి సీఐడీ ఉన్నతాధికారులు గోప్యతను పాటిస్తున్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో ఈ అంశానికి సంబంధించి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.దర్యాప్తు వేగవంతం చేసిన సీఐడీఈ భారీ కుంభకోణంపై సమగ్ర విచారణ కోసం సీఐడీ డీజీ చారుసిన్హా నేతృత్వంలో ఏడుగురు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఫోరెన్సిక్ ఆడిట్‌లో వెలుగు చూసిన డిజిటల్ ఆధారాలు, ఐపీ అడ్రస్‌లు, పోర్టల్ లాగిన్ హిస్టరీ ఆధారంగా ఈ కమిటీ దర్యాప్తును వేగవంతం చేసింది. రికార్డుల మార్పు వెనక ఉన్న అసలు సూత్రధారులు, పాత్రధారుల చిట్టాను బయటకు తీసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.సీఐడీ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుండటంతో ఈ వ్యవహారంలో మరిన్ని కీలక విషయాలు, అక్రమార్కుల పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. చేశారనే విషయంలో డిజిటల్ ఫుట్‌ప్రింట్స్‌ను ఫోరెన్సిక్ ఆడిట్‌లో కనుగొన్నట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే సీఐడీ తాజా ఆపరేషన్ నిర్వహించినట్లు సమాచారం.

ఫుట్‌పాత్ జీవనం నుంచి ముఠా నాయకుడిగా - సంపన్న కాలనీలే 'బ్రూస్‌లీ' టార్గెట్



హైదరాబాద్ పనికోసమని నగరానికి వచ్చిన అతనికి ఏ ఉపాధి దొరకలేదు. దీంతో ఫుట్‌పాత్‌లపై జీవిస్తూ పని కోసం పగలంతా వివిధ ప్రాంతాల్లో తిరిగేవాడు. అలా తిరుగుతూ పలు ప్రాంతాల రూట్‌మ్యాప్‌పై పట్టు సాధించాడు. అలా ఎక్కువగా అతని చూపు సంపన్నులుండే కాలనీలను ఆకర్షించింది. ఒకరి కింద పని చేయడం ఇష్టం లేని అతను సొంతంగా ఓ ముఠాను ఏర్పాటు చేసుకున్నాడు. అంతే ఇక అతను పట్టిందల్లా బంగారమే అయ్యింది. జేబులు రూ.లక్షల కట్టలతో నిండాయి. అలా తన చేతివాటంతో ముఠా నాయకుడిగా చలామణీ అవుతూ పోలీసులకు కొరకరాని కొయ్యగా తయారయ్యాడు. ఎన్నిసార్లు జైలుకెళ్లొచ్చినా బుద్ధి మార్చుకోకుండా పదే పదే దొంగతనాలకు పాల్పడుతున్నాడు. అలా తన చేతివాటంతో మరోసారి పోలీస్ రికార్డుల్లో తన పేరు ఎక్కించుకున్నాడు. పోలీసులకు కొరకరాని కొయ్యగా మారిన ఆ కేటుగాడు ఎవరు? అతగాడి గురించి పోలీసులు ఏం చెబుతున్నారుతాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలుఉపాధి వేట కోసం కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు వచ్చిన అతను చేతివాటానికి అలవాటు పడ్డాడు. ఓసారి తప్పు చేసి జైలుకెళ్లినా, బుద్ధి మార్చుకుని సక్రమంగా ఉంటాడనుకుంటే జైలునే తన అడ్డగా మార్చుకుని ముఠా ఏర్పాటు చేసుకున్నాడు. తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా రూ.లక్షల సొమ్ము కాజేశాడు. దారి దోపిడీలతో చెలరేగిపోయాడు. పీడీ యాక్ట్ కింద శిక్ష అనుభవించాక కూడా బయటకు వచ్చి మళ్లీ అదే తీరుతో పోలీసులకు కొరకరాని కొయ్యగా మారాడు. బ్రూస్‌లీ గ్యాంగ్ పేరుతో అంతర్రాష్ట్ర దొంగల ముఠాగా మారాడు. సరిగ్గా మూడు నెలల క్రితం ఓ దారిదోపిడీ కేసులో పట్టుబడ్డ బ్రూస్‌లీ అలియాస్ దార్ల నెహెమ్యా మరోసారి హైదరాబాద్ నగరంలో చోరీకి పాల్పడి పోలీసులకు సవాల్ విసిరాడు.బంగారు ఆభరణాలు, లక్షన్నర నగదు మాయంఅక్టోబర్ 31న సికింద్రాబాద్ అల్వాల్‌లోని జానకీనగర్ కాలనీలో నివాసముండే నరసింహమూర్తి తన కుటుంబంతో కలిసి దమ్మాయిగూడలోని తమ బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లాడు. ఉదయాన్నే ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో స్థానికుడు అతనికి సమాచారమిచ్చాడు. తిరిగొచ్చిన నరసింహమూర్తి ఇంటి పరిస్థితిని చూసి నిర్ఘాంతపోయాడు.ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో బంగారు ఆభరణాలు, రూ.లక్షన్నర నగదు మాయమయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇంటి సమీపంలోని సీసీ కెమెరాల ఆధారంగా ఇది బ్రూస్‌లీ గ్యాంగ్ పనేనని నిర్ధారించారు. బ్రూస్‌లీ మరో ఎపాల్పడి పోలీసులను ఆశ్చర్యపరిచాడు. ఇతనిపై దాదాపు 60కి పైగా కేసులున్నాయి.

డిఫెన్స్ మద్యం అక్రమ దందాలో భార్యాభర్తలు.. ఆల్వాల్‌లో గుట్టురట్టు



హైదరాబాద్, నవంబర్ 7: నగరంలోని ఆల్వాల్‌లో డిఫెన్స్ మద్యం అక్రమ విక్రయాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. మాజీ సైనికుల కోటా మద్యం బాటిళ్లను అక్రమంగా విక్రయిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. డిఫెన్స్ క్యాంటీన్ల నుంచి తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఈరోజు(శనివారం) ఆల్వాల్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ రెండు కేసుల్లో మొత్తం 163 డిఫెన్స్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.2.11 లక్షలు ఉంటుందని అంచనా.మొదటి కేసులో సరస్వతీనగర్ లోతుకుంటలో మన్యం నాగప్రసన్న, రామాంజనేయులు ఇంట్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. డిఫెన్స్ మద్యం అక్రమ విక్రయాలపై సమాచారంతో ఈ దాడులు చేపట్టారు. ఇంట్లో నుంచి దాదాపు 96 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. భర్త రామాంజనేయులు డిఫెన్స్ క్యాంటీన్ నుంచి మద్యం తీసుకొస్తుండగా.. వాటిని భార్య నాగప్రసన్న విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. భార్య నాగప్రసన్నను అరెస్ట్ చేసి... మద్యం అక్రమంగా విక్రయిస్తున్న మహిళను అరెస్ట్ చేశారు. రెండు కేసుల్లో నిందితులను ఆల్వాల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు అధికారులు అప్పగించారు. కేసు నమోదు చేసిన ఎక్సైజ్ అధికారులు.. డిఫెన్స్ కోటా మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భార్యను హత్య చేసి గోదావరిలో పడేసిన ఏఆర్ కానిస్టేబుల్.. అరెస్ట్



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 7:

భార్యను అతికిరాతకంగా హత్య చేసిన ఏఆర్ కానిస్టేబుల్‌ను కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రోహిత్ రాజు (శనివారం) మీడియాకు వెల్లడించారు. కొత్తగూడెం ప్రగతినగర్‌లో నివాసముంటున్న ఏఆర్ కానిస్టేబుల్ బొడా నరేందర్ ఈనెల 3న భార్య భవానిని హత్య చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఆపై మృతదేహాన్ని గోదావరి నదిలో పడేసినట్లు చెప్పారు. అతడు ఉంటున్న అద్దె ఇంట్లో భార్య గొంతును చున్నీతో బిగించి చంపేశారని అన్నారు. తండ్రి బొడా హరిలాల్ సహాయంతో ద్విచక్ర వాహనంపై డెడ్‌బాడీని తీసుకెళ్లి భద్రాచలం బ్రిడ్జి వద్ద గోదావరిలో పడేసినట్లు వెల్లడించారు.మృతదేహాన్ని తీసుకెళ్తున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అయినట్లు ఎస్పీ తెలిపారు. ఈ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని అన్నారు. గోదావరిలో భవాని మృతదేహాన్ని గుర్తించి శవ పరీక్ష నిమిత్తం భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. అలాగే నిందితుడు నరేందర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం నిందితుడి తండ్రి బొడా హరిలాల్ పరారీలో ఉన్నాడని.. అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు.ఈ కేసు వేసినప్పుడు ఎందుకు కట్టలేదు.. ఎందుకు అప్పీలు చేయలేదని అంటే కారణం ఏం చెప్పారో తెలుసా..? రేవంత్ రెడ్డి తమ్ముడు రక్షణ వైమానిక శాఖ చైర్మన్, టెసరాక్ట్ కంపెనీ చైర్మన్, కొండల్

ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్ - ఈసారి ఒక్కో పరీక్షకు 2 రోజుల వ్యవధి!



హైదరాబాద్:ఈ ఏడాది నుంచి ఇంటర్మీడియట్? విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించే దిశగా వార్షిక పరీక్షల మధ్య వ్యవధి పెంచాలని సర్కారు ప్రాథమికంగా నిర్ణయించింది. ప్రస్తుతం ఒకరోజు ప్రథమ, మరో రోజు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తుండడంతో ప్రతి ఎగ్జామ్?కు కనీసం ఒకరోజు వ్యవధి లభిస్తోంది. అయితే దీన్ని 2 రోజులకు పెంచాలన్నది ప్రభుత్వ యోచన.

ఈ మేరకు సాధారణ పద్ధతిలో ఒక టైమ్? టేబుల్, ఒక్కో పరీక్షకు 2 రోజుల వ్యవధితో మరో షెడ్యూల్?ను ఇంటర్? బోర్డ్? ప్రతిపాదించింది. దీనివల్ల పాఠ్యాంశాల పునశ్చరణకు సమయం లభిస్తుందని, విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తారని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా తెలిపారు. ఈ మేరకు వ్యవధి ఉండే టైమ్? టేబుల్?కు ఆమోదం లభించవచ్చని సమాచారం. వచ్చే ఏడాది ఫిబ్రవరి 24న పరీక్షలు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.ఎక్కువ వ్యవధి వల్లే ఫలితాల్లో ఉత్తీర్ణతగత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలు మార్చి 14న ప్రారంభమై ఏప్రిల్ 13న ముగిశాయి. నెల రోజుల సమయం తీసుకున్నారు. పండుగలు రావడంతో ఒకటి రెండు సబ్జెక్టులకు నాలుగైదు రోజుల వ్యవధి కూడా లభించింది. పదో తరగతికి అంత వ్యవధి అవసరం లేదన్న విమర్శలు, ఉపాధ్యాయ సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైనా విద్యాశాఖ వెనక్కి తగ్గలేదు. దాని కారణంగానే 95.15 శాతం మంది ఉత్తీర్ణుల య్యారని, అంతకు ముందు సంవత్సరంతో పోల్చుకుంటే ఉత్తీర్ణత 2.37 శాతం విద్యాశాఖ సమర్థించుకుంది.ఇప్పుడు రాయబోయే ఇంటర్?లోనూ పరీక్షల వ్యవధి పెంచాలన్నది విద్యాశాఖ ఆలోచన. ఇంటర్ విద్యార్థుల్లో ఎక్కువ మంది డిసెంబర్ లేదా సంక్రాంతి పండుగ వరకు జేఈఈ, నీట్? పరీక్షలకు సిద్ధమవుతుంటారు. వార్షిక పరీక్షల మధ్య వ్యవధి ఉండటం వల్ల విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సులభమవుతుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు పదో తరగతి పరీక్షల మధ్య వ్యవధిని కుదించాలని టీచర్లు కోరుతున్నారు. విద్యార్థులకు నిపుణుల సూచనలివేవిద్యార్థులు పరీక్షలకు ముందు ఆందోళనకర విషయాలకు ప్రాధాన్యం ఇవ్వొద్దు. ఒత్తిడికి గురికావొద్దు. పరీక్షలను సులువుగా రాస్తామనే భావనతో ముందుకు సాగాలి. ముందుగా కఠిన అంశాలపై దృష్టి పెట్టాలి. పునశ్చరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఏయే పాఠ్యాంశాలు చదివితే ఎక్కువ మార్కులు వస్తాయో వాటిపై దృష్టి పెట్టాలని అధ్యాపకులు సూచిస్తున్నారు. లక్ష్యం మరవకుండా నిత్యం సాధన చేస్తే శతశాతం ఫలితాలు వస్తాయని చెబుతున్నారు.

శ్రీకాళహస్తిలో టీడీపీ హవా.. మూడు మండలాల్లో కూటమి ఘన విజయం



తిరుపతి, నవంబర్ 7: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హవా కొనసాగుతోంది. ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించింది. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని రేణిగుంట, ఏర్పేడు, తొట్టంబేడు మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ ఆధిపత్యం చాటుకుంది. రేణిగుంట మండలంలో మొత్తం 21 స్థానాలకు గాను 17 స్థానాలు ఏకగ్రీవం కాగా, ఎన్నికలు జరిగిన నాలుగు స్థానాల్లో టీడీపీ 3, బీజేపీ ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి.
అలాగే ఏర్పేడు మండలంలో మొత్తం 16 స్థానాలకు గాను 15 స్థానాలు ఏకగ్రీవంఎన్నిక జరుగగా.. టీడీపీ అభ్యర్థి విజయం సాధించారు. ఇక తొట్టంబేడు మండలంలో మొత్తం 12 స్థానాలు ఉన్నాయి. వాటిలో 6 స్థానాలు ఏకగ్రీవం కాగా, ఎన్నికలు జరిగిన మరో ఆరు స్థానాల్లో టీడీపీ 4, బీజేపీ ఒకటి, వైసీపీ ఒక స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. మూడు మండలాల్లోనూ అత్యధిక ఎంపీటీసీ స్థానాలను టీడీపీ కైవసం చేసుకోవడంతో కూటమి శ్రేణుల్లో విజయోత్సాహం నెలకొంది.

ఎమ్మెల్సీపై డెకాయిటీ కేసులా?: చంద్రబాబు సర్కారుపై జగన్ ఫైర్

అమరావతి:ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్టును ఖండించిన జగన్ బ్యాలెట్ బాక్సుల తరలింపును ప్రశ్నించినందుకు అరెస్టు చేశారని ఆరోపణ టీడీపీ పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని విమర్శ వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్టును ఆ పార్టీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. ఎన్నికల అక్రమాలను ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన తెలిపిన వారిపై తప్పుడు కేసులు బనాయించి, నిర్బంధించడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపించే పాలన నడుస్తోందని, ఇది అత్యంత హేయమని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా విమర్శించారు.గురువారం పరిషత్ ఎన్నికల పోలింగ్ ముగిశాక, గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం నుంచి నాగార్జున యూనివర్సిటీలోని స్ట్రాంగ్‌రూమ్‌కు వెళ్లాల్సిన



బ్యాలెట్ బాక్సులను మధ్యలో నల్లపాడు వద్ద ఎందుకు దించారని జగన్ ప్రశ్నించారు. ఈ అక్రమాన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు. తప్పు చేసి, బ్యాలెట్ బాక్సులు మార్చే ప్రయత్నం చేస్తూ, మళ్లీ తమ వారిపైనే అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ఒక ఎమ్మెల్సీపై డెకాయిటీ, దొంగతనం కేసులు పెట్టడం కంటే దుర్మార్గం ఏముంటుందని నిలదీశారు.ఈ సందర్భంగా చంద్రబాబును ఉద్దేశించి, "ఈ స్థానిక ఎన్నికల్లో నామినేషన్ల నుంచి బ్యాలెట్ బాక్సుల వరకు అన్నింటినీ రిగ్గింగ్ చేస్తున్నారు. ఈ రకంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే, ప్రశ్నించిన వారిని అరెస్టు చేసి జైలుకు పంపుతారా? అధికార, పోలీసు బలంతో అక్రమాలు దాచిపెట్టలేరు. మీ అప్రజాస్వామిక పద్ధతులను దేశమంతా చూస్తోంది. ప్రజలు మీకు తగిన బుద్ధి చెబుతారు" అని జగన్ తన ట్వీట్‌లో హెచ్చరించారు.

ఏపీ పెట్టుబడులకు గ్లోబల్ వేదిక.. విశాఖ సీఐఐ సమ్మిట్‌పై సీఎం చంద్రబాబు ఫోకస్

అమరావతి,అమరావతి, నవంబర్ 7: విశాఖటలో జరగనున్న సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2026 ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సమ్మిట్‌లో చర్చించే అంశాలు, డిక్లరేషన్లపై సీఐఐ ప్రతినిధులు, అధికారులతో సీఎం రివ్యూ చేపట్టారు. విశాఖ సమ్మిట్ ద్వారా రాష్ట్రంలో అనేక రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను విశ్వవ్యాప్తం చేయాలన్నారు. విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, అంకుర సంస్థలను అనుసంధానిస్తూ... చర్చలను వ్యాపార, సాంకేతిక భాగస్వామ్యాల దిశగా తీసు కువెళ్లాలని సూచించారు. ప్రపంచ మార్కెట్లతో రాష్ట్ర పరిశ్రమలను అనుసంధానించడం, ఎంఎస్ఎంఈలకు కొత్త వ్యాపార పరిచయాలు కల్పించడం ప్రధాన లక్ష్యం కావాలన్నారు.సాంకేతిక సహకారాన్ని విస్తరించడం, యువత నైపుణ్యాలకు అంతర్జాతీయ అవకాశాలను పరిచయం చేయడం వంటి అంశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం పెంచేలా సదస్సు నిర్వహించాలని సీఎం వెల్లడించారు. ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక రాయితీల



చెల్లింపు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి విధానాలు ప్రపంచ వ్యాప్తం కావాలన్నారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, సెమికండక్టర్ వంటి రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అత్యుత్తమ పాలసీలు, సమర్థులైన నిపుణులు, మౌలిక సదుపాయాలు, నాలెడ్జ్, బలమైన నాయకత్వం వంటి అనుకూలతలు ఉన్న రాష్ట్రం ఏపీ అని చెప్పుకొచ్చారు. ఏపీలో పెట్టుబడి సురక్షితం, సులభతరం అనే విషయం పారిశ్రామికవేత్తలకు తెలియాలన్నారు. ఈ సమీక్షకు ప్రభుత్వ అధికారులు, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, ఇతర సీఐఐ ప్రతినిధులు హాజరయ్యారు.ప్రపంచ దేశాల ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలు, అంతర్జాతీయ సంస్థల ప్రముఖులు, సాంకేతిక నిపుణులను ఒకే వేదికపైకి విశాఖ సదస్సు తీసుకురానుంది. ఈ సదస్సుకు 40 మందికి పైగా అంతర్జాతీయ వక్తల భాగస్వామ్యం ఉండనుంది. అలాగే 350అంతర్జాతీయ సంస్థల ప్రముఖులు, సాంకేతిక మంది విదేశీ ప్రతినిధులు, 900 మంది భారతీయ ప్రతినిధులు హాజరుకానున్నారు. మొత్తంగా సుమారు 1,250 మంది దేశ, విదేశీ ప్రతినిధుల భాగస్వామ్యంతో సదస్సు జరగనుంది. వ్యాపార సంస్థల మధ్య భాగస్వామ్యాలను పెంపొందించేందుకు 400 బిజినెస్ టు బిజినెస్ (బీ టు బీ) సమావేశాలు జరగనున్నాయి. ప్రభుత్వాలతో పరిశ్రమల సంప్రదింపులకు బిజినెస్ టు గవర్నమెంట్ (బీ టు జీ) సమావేశాలు నిర్వహించనున్నారు. సింగపూర్ నేపాల్, కంబోడియా, మయన్మార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కెనడా, స్లోవాక్ రిపబ్లిక్, మారిషస్, మొజాంబిక్, ఈజిప్ట్, అల్జీరియా, టాంజానియా, గ్వాటెమాలా వంటి పలు దేశాల నుంచి ప్రభుత్వ ప్రతినిధులు హాజరుకానున్నారు.రెండు రోజులపాటు జరగనున్న సదస్సుకు వివిధ దేశాల రాయబారులు, ప్రపంచ ఆహార కార్యక్రమం, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమానికి చెందిన ప్రతినిధులు హాజరుకానున్నారు. రెండు రోజుల సదస్సులో 6 అంశాలపై ప్రధాన చర్చలు జరగనున్నాయి.

తిరుపతి జిల్లాలో మాజీ మంత్రి రోజా హంగామా.. పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు



తిరుపతి జిల్లా, నవంబరు: తిరుపతి జిల్లాలోని ఇల్లెత్తూరు ఎంపీటీసీ కౌంటింగ్ వద్ద మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత ఆర్కే రోజా హంగామా సృష్టించారు. ఈ కౌంటింగ్ కేంద్రం వద్ద ఆమె నిరసన తెలిపారు. రీకౌంటింగ్‌తో ఇల్లెత్తూరు ఎంపీటీసీ ఎన్నికల ఫలితం తారుమారైన విషయం తెలిసిందే. తొలుత 10 ఓట్ల మెజారిటీతో వైసీపీ అభ్యర్థి దేవి విజయం సాధించారు. ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జయప్రద రీకౌంటింగ్ కోరారు. రీకౌంటింగ్‌లో 3 ఓట్ల ఆధిక్యంతో టీడీపీ అభ్యర్థి విజయం సాధించారు. ఫలితం మారడంపై వైసీపీ అభ్యర్థి దేవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ నేతలు, కార్యకర్తలు ఆరోపించారు. తమ ఓట్లను టీడీపీ ఖాతాలో కలిపి లెక్కించారంటూ దేవి ఆరోపించారు. మరోసారి రీకౌంటింగ్ నిర్వహించాలని వైసీపీ శ్రేణులు డిమాండ్ చేశాయి. రీకౌంటింగ్‌కు అధికారులు అంగీకరించడం లేదని వైసీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కౌంటింగ్ కేంద్రం వద్ద రోజా ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఈ నేపథ్యంలోనే రోజా రెచ్చిపోయి పోలీసులను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. వెంటనే రోజాను జీపు ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించినట్లు సమాచారం.

విశాఖలో విషాదం.. సముద్రంలో ఇద్దరి గల్లంతు



విశాఖపట్నం, నవంబరు 7: విశాఖపట్నంలోని గోకుల్ పార్క్ బీచ్ వద్ద తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సముద్రంలో స్నానానికి దిగిన ఇద్దరు స్నేహితులు ఒక్కసారిగా ఎగిసిపడిన కెరటాల ధాటికి సముద్రంలో కొట్టుకుపోయారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పరవాడ ప్రాంతం నుంచి వచ్చిన ముగ్గురు యువతులు, ఇద్దరు యువకులు కలిసి గోకుల్ పార్క్ బీచ్‌కు వెళ్లారు. సరదాగా సముద్రంలో స్నానానికి దిగిన సమయంలో భారీ కెరటాలు ఐదుగురిని సముద్రంలోకి లాగేశాయి. వారు ప్రమాదంలో చిక్కుకున్న విషయాన్ని గమనించిన లైఫ్ గార్డులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు.వెంటనే రంగంలోకి దిగిన లైఫ్ గార్డులు ముగ్గురిని సురక్షితంగా రక్షించారు. అయితే మరో ఇద్దరు సముద్రంలో గల్లంతయ్యారు. వారి ఆచూకీ కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సమయంలో పర్యాటకులు నీటిలోకి వెళ్లవద్దని అధికారులు సూచించారు.

పల్లె, పట్టణం ఏకమై కూటమికి పట్టం కట్టాయి

అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో పట్టణాల నుంచి పల్లెల వరకు ప్రజలు కూటమి పాలనకే సంపూర్ణ మద్దతు ప్రకటించారని, పరిషత్ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయాన్ని అందించి తమపై విశ్వాసాన్ని మరోసారి చాటారని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పేర్కొన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజానీకానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఓటమిని జీర్ణించుకోలేకే జగన్ విమర్శలురాష్ట్రంలో సుమారు 2.6 కోట్ల మంది ప్రజలు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటే, "ఇవి అసలు ఎన్నికలేనా?" అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చులకనగా మాట్లాడటం అత్యంత బాధ్యతారాహిత్యమని గద్దె మండిపడ్డారు. గత రెండున్నర సంవత్సరాలుగా ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు సృష్టించేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. "2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తే, ఓటమిని జీర్ణించుకోలేక ఈవీఎంలపై నిందలు వేశారు. ఇప్పుడు బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు జరిగితే అంతకంటే ఘనమైన విజయాన్ని



ప్రజలు కూటమికి అందించారు. మరి ఇప్పుడు దేనిని తప్పుపడతారో జగన్ సమాధానం చెప్పాలి" అని గద్దె నిలదీశారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నేతలు వాస్తవాలను గ్రహించి, ఫలితాలను వక్రీకరించడం మానుకోవాలని హితవు పలికారు.పులివెందుల తీర్పుతోనైనా కళ్లు తెరవండినామినేషన్లు వేయనివ్వలేదంటూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పచ్చి అబద్ధమని గద్దె రామ్మోహన్ కొట్టిపారేశారు. సుమారు 9 వేలకు పైగా స్థానాలకు జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి 19 వేల మంది, వైసీపీ నుంచి 16 వేల మందికి పైగా నామినేషన్లు దాఖలు చేశారని గుర్తుచేశారు. ఇంత స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగినా అసత్యాలు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఇచ్చిన తీర్పునే, గ్రామీణ ప్రజలు పరిషత్ ఎన్నికల్లో పునరావృతం చేశారని తెలిపారు. "చివరకు జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలోనూ జడ్పీటీసీ స్థానాన్ని కూటమి భారీ మెజారిటీతో గెలుచుకుంది. ఈ ఫలితాలు ఎందుకు వచ్చాయో ఆత్మపరిశీలన చేసుకోవాల్సింది పోయి, ఎన్నికలనే ప్రశ్నించడం వారి అపరిపక్వతకు నిదర్శనం" అని ఆయన విమర్శించారు. గత ఐదేళ్ల వైసీపీ విధ్వంసకర పాలనను, అరాచకాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని, ఆ చేదు జ్ఞాపకాలే ఈ తీర్పునకు కారణమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంపై గౌరవం లేని వ్యక్తి జగన్‌జగన్ మోహన్ రెడ్డికి ప్రజాస్వామ్యంపైనా, ఎన్నికల ప్రక్రియపైనా ఏమాత్రం గౌరవం లేదని గద్దె రామ్మోహన్ తీవ్రంగా విమర్శించారు. "ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత సృష్టించాలనే కుట్రతో రోజూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఆయన తీరు చూస్తుంటే ఓటు వేయడానికి కూడా ఆసక్తి లేనట్లుంది. అలాంటి వ్యక్తి ఏ ముఖం పెట్టుకుని ప్రజలను ఓట్లు అడుగుతారు? రాజకీయాల్లో గెలుపోటములను సహజంగా స్వీకరించకుండా అబద్ధాలతో కాలం గడపలేరు" అని హెచ్చరించారు. లనిబద్ధతతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.

జగన్ సొంత ఇలాకాలో వైసీపీకి షాక్.. పులివెందుల, మైదుకూరు జడ్పీటీసీలు టీడీపీ కైవసం

కడప, నవంబర్ 7: కడప జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఏకంగా మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత ఇలాకాలో కూటమి అభ్యర్థులు విజయదుందుబి మోగించారు. పులివెందుల, మైదుకూరు జడ్పీటీసీలను టీడీపీ కైవసం చేసుకుంది. పులివెందులలో 1,463 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి భారతి విజయం సాధించగా.. మైదుకూరులో 18,903 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి కృష్ణకిషోర్ గెలుపొందారు. పులివెందుల నియోజకవర్గంలో మొత్తం 65 ఎంపీటీసీ స్థానాల్లో 64 స్థానాలను కూటమి కైవసం చేసుకుంది. వేంపల్లి మండలం రెడ్డిపల్లి ఎంపీటీసీకి మాత్రమే ఎన్నిక జరిగింది. అలిరెడ్డిపల్లిలో కూడా 29 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి గెలుపొందారు. అటు.. బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలం జడ్పీటీసీ టీడీపీ అభ్యర్థి ఓబులమ్మ ఘన విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థిపై 8391 ఓట్ల భారీ మెజారిటీతో టీడీపీ అభ్యర్థి గెలుపొందారు.కుప్పం నియోజకవర్గంలో బోణీ కొట్టని వైసీపీచిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో వైసీపీ ఖాతా తెరవలేకపోయింది. ఎంపీటీసీ ఫలితాల్లో టీడీపీ అభ్యర్థులు దూసుకుపోతున్నారు. రామకుప్పం మండలం మనేంద్రం ఎంపీటీసీ టీడీపీ అభ్యర్థి 712 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.



కుప్పం మండలం నడుమూరు టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి 1166 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. శాంతిపురం మండలం సి.బండపల్లి టీడీపీ అభ్యర్థి 718 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అనకాపల్లి జిల్లాలోని కోటవురట్ల మండలంలో రాజకీయ చరిత్రను అధికారిక కూటమి తిరగరాసింది. దశాబ్దాల నుంచీ కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలకు కంచుకోటగా ఉన్న కోటవురట్ల మండలంలో వోజ- 15 సెగ్మెంట్లలో కూటమి విజయ బావుటా ఎగురవేసింది. ఇక్కడ టీడీపీ ఏకంగా 14 స్థానాలు దక్కించుకోగా, జనసేన 1 స్థానం గెలుచుకుంది. వైసీపీ ఒక స్థానాకి పరిమితమైంది. దీంతో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు ఫుల్ జోష్‌లో ఉన్నారు.కాగా ఈనెల 5న జరిగిన ఆంధ్రప్రదేశ్ పరిషత్ ఎన్నికలకు ఈరోజు(శనివారం) కౌంటింగ్ జరుగుతోంది. మొదట బ్యాలెట్ బాక్స్‌ల లెక్కింపు జరుగగా... అత్యధికంగా కూటమి పార్టీ అభ్యర్థులే ఆధిక్యంలో నిలిచారు. రాష్ట్ర వ్యాప్తంగా 582 జడ్పీటీసీ, 7767 ఎంపీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికలకు కౌంటింగ్ కొనసాగుతోంది. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలవగా.. రాత్రి 8 గంటలలోపు పూర్తి అయ్యే అవకాశం ఉంది.

జగన్ అడ్డా కడపలో టీడీపీ హవా.. నాలుగు మున్సిపాలిటీలు కైవసం



కడప, నవంబర్ 3:
ఏపీలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతున్నాయి. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా కడపలో పలు మున్సిపాలిటీల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారు. జిల్లాలో మొత్తం నాలుగు మున్సిపాలిటీలను టీడీపీ కైవసం చేసుకుంది. బద్వేల్ మున్సిపాలిటీలో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు. రాజంపేట మున్సిపాలిటీలోనూ టీడీపీ విజయం సాధించి మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. రాయచోటిలో మున్సిపాలిటీని కూడా టీడీపీ కైవసం చేసుకుంది. మైదుకూరు మున్సిపాలిటీలోనూ టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు.ఇక ఎర్రగుంట్ల మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో నాలుగు చోట్ల టీడీపీ, ఒక చోట బీజేపీ గెలుపొందినట్లైంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో టీడీపీ, బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఆయా ప్రాంతాల్లో విజయం సాధించిన అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలకు సిద్ధమవుతున్నారు.

ఈ20 పెట్రోల్ వివాదం- కేంద్రంపై రాహుల్ గాంధీ ప్రశ్నల వర్షం



దేశంలో ఈ20 పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం అంశం రాజకీయ వివాదానికి దారితీసింది. పెట్రోల్‌లో నిర్దేశించిన 20 శాతం పరిమితికి మించి ఇథనాల్ కలుపుతున్న చమురు కంపెనీలపై కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు చర్యలు తీసుకుంటుందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కర్ణాటకలో నిర్వహించిన పరీక్షల్లో పలు పెట్రోల్ నమూనాల్లో ఇథనాల్ శాతం పరిమితిని మించినట్లు వెల్లడైందని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఎక్స్ వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేశారు.ఈ20 కాస్త 420గా మారింది: రాహుల్(పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలుపుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని రాహుల్ గాంధీ ఆరోపించారు. కర్ణాటక ప్రభుత్వం ఏడు జిల్లాల నుంచి పెట్రోల్ నమూనాలను సేకరించి గుర్తింపు పొందిన ప్రయోగశాలలో పరీక్షించిందని తెలిపారు. మొత్తం 14 నమూనాలను పరీక్షించగా, వాటిలో 11 నమూనాల్లో ఇథనాల్ శాతం 20 శాతానికి మించి ఉన్నట్లు పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్) పెట్రోల్ నమూనాలో 31.2 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పీసీఎల్) నమూనాలో 30.5 శాతం ఇథనాల్ ఉన్నట్లు పరీక్షల్లో తేలిందని ఆయన వెల్లడించారు.ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్‌తో పాటు భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), నయారా, షెల్ వంటి సంస్థలు కూడా నిర్దేశిత పరిమితిని మించి ఇథనాల్ కలుపుతున్నాయని ఆరోపించారు. ఆయా కంపెనీల సొంత ప్రయోగశాలలు సైతం ఇథనాల్ శాతానికి సంబంధించిన వివరాలను వెల్లడించలేదని విమర్శించారు. ఈ20 కాస్త 420గా మారిందని వ్యాఖ్యానిస్తూ, ప్రజల వాహనాల నుంచి పెట్రోల్ పేరుతో డబ్బులు వసూలు చేసి, అధికంగా ఇథనాల్ కలిపిన ఇంధనాన్ని అందిస్తున్నారని ఆరోపించారు.వాహనాలపై ప్రభావం ఉంటుందా? పెట్రోల్‌లో అధికంగా ఇథనాల్ కలపడం వల్ల వాహనదారులు నష్టపోతున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఖరీదైన పెట్రోల్ కొనుగోలు చేస్తున్న ప్రజలకు ఇంధనంలో ఎంత ఇథనాల్ కలిసిందనే విషయం తెలియడం లేదన్నారు. అధిక ఇథనాల్ మిశ్రమాన్ని తట్టుకునే సామర్థ్యం లేని వాహనాల్లో ఇలాంటి ఇంధనాన్ని ఉపయోగిస్తే సమస్యలు ఎదురవుతాయని వ్యాఖ్యానించారు. దీని వల్ల వాహనాల మైలేజీ తగ్గడంతో పాటు తరచూ మరమ్మతుల కోసం మెకానిక్‌ల వద్దకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. ఎంతో ఖర్చు పెట్టి కొనుగోలు చేసిన కార్లు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆరోపించారు. పెట్రోల్ బంకుల్లో ఇంధనంలో ఎంత శాతం ఇథనాల్ ఉందో తెలిపే సూచికలు కూడా అందుబాటులో లేవని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి రాహుల్ పలు ప్రశ్నలు సంధించారు.మోదీ, మాకు చెప్పండి. దేశపు ట్యాంకులో ఏమి పోస్తున్నారు? పెట్రోల్‌లో అసలు ఎంత ఇథనాల్ ఉంది? 20 శాతం కంటే ఎక్కువగా కలుపుతున్న కంపెనీలపై ఎప్పుడు చర్య తీసుకుంటారు? మనం చర్చించాలనే సవాలు ఇంకా మిగిలే ఉంది. ఆ చర్చల్లో మేము ఈ విషయాన్ని కూడా జోడిస్తాం. మీ విధానాల వల్ల నిజంగా ఎవరు ప్రయోజనం పొందుతున్నారు?- రాహుల్? గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేతచమురు కంపెనీల వాదన మరోలా మరోవైపు, కర్ణాటక ప్రభుత్వ ఆరోపణలను మూడు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు ఖండించాయి. రాష్ట్ర ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు, న్యాయ కొలమానాల శాఖ విడుదల చేసిన ప్రకటనను తాము గమనించినట్లు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ శుక్రవారం వెల్లడించాయి. రాష్ట్రం లోని కొన్ని పెట్రోల్ బంకుల్లో విక్రయిస్తున్న ఇంధనంలో 26 నుంచి 31 శాతం వరకు ఇథనాల్ ఉన్నట్లు కర్ణాటక శాఖ పేర్కొంది. అయితే, చట్టబద్ధమైన, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించిన పరీక్షల ఫలితాలు ఈ ఆరోపణలకు మద్దతు ఇవ్వడం లేదని చమురు కంపెనీలు తెలిపాయి. దేశవ్యాప్తంగా, కర్ణాటకలోనూ తాము సరఫరా చేస్తున్న ఈ20 పెట్రోల్, ఇథనాల్ మిశ్రమ మోటార్ గ్యాసోలిన్‌కు సంబంధించి బ్యూరో ఆఫ్ ఇండియన్ నిర్దేశించిన ఐఎస్ 17021 ప్రమాణాలకు అనుగుణంగా ఉందని స్పష్టం చేశాయి.

ఢిల్లీ వ్యాపార సంఘాల పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : నిరసనకారుల ఆందోళనల వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఢిల్లీలోని వ్యాపార సంఘాల వారు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నిరసన తెలిపే హక్కు అందరికీ ఉంటుందని.. ఆందోళనలను నిర్వహించేవారిని ఢిల్లీ ఢిల్లీ ప్రతివాదులుగా పిటిషన్‌లో పేర్కోవాలని ఆదేశించింది. ఈ మేరకు ఢిల్లీలో సుదీర్ఘ నిరసనలపై కేంద్ర ప్రభుత్వానికి, ఇతరులకు నోటీసులు జారీ చేసింది.నిరసనల వల్ల వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని.. పండుగల సీజన్‌లో ఆందోళనల వల్ల కన్నాట్ ప్లేస్ (జూ) వ్యాపారాలు దెబ్బతిన్నాయని.. 50 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. వ్యాపారాల సంఘాలు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లాయి. తమకు న్యాయం చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశాయి. కాగా.. పిటిషన్‌పై విచారణ చేసిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నిరసనకారులను, ఆందోళన నిర్వహించే వారిని పిటిషన్‌లో ప్రతివాదులుగా చేర్చకపోతే ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని.. వారి పేర్లను కూడా పిటిషన్‌లో చేర్చాలని సూచించింది.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 'ప్రాథమిక హక్కుల పేరుతో నిరసన ప్రాంతాలను.. నిరవధికంగా ఒక్కరే ఆక్రమించలేరు. ఇతరుల ఆవేదననూ గుర్తించాలి. సమాజంలో ఇతరులకు కూడా.. తమ సమస్యలపై గళమెత్తే హక్కు ఉంటుందని గుర్తించాలి' అని వ్యాఖ్యానించింది. కాగా.. మాస్ డిటెన్షన్లు, పోలీసు బలప్రయోగాలు, మెట్రో స్టేషన్లు, ఇంటర్నెట్ సేవల నిలిపివేతపై దాఖలైన పిటిషన్లను కూడా సుప్రీంకోర్టు విచారణ చేసింది.

అలాంటి శారీరక సంబంధం అత్యాచారం కాదు: సుప్రీంకోర్టు కీలక తీర్పు



న్యూఢిల్లీ: పరస్పర అంగీకారంతో కొనసాగిన శారీరక సంబంధాన్ని బంధం విఫలమైన తర్వాత అత్యాచారంగా పరిగణించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రేమ సంబంధం లేదా వివాహ బంధం కొన సాగిన సమయంలో ఇరువురి అంగీకారం తో జరిగిన శారీరక సాన్నిహిత్యాన్ని అత్యాచారంగా పేర్కొనలేమని తేల్చి చెప్పింది. బంధం ముగిసిందన్న కారణంతో దానిని నేరంగా మార్చడం సరికాదని అభిప్రాయపడింది. ఈ మేరకు జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం కీలక తీర్పునిచ్చింది. కేరళకు చెందిన సంతోశ్ కుమార్ అనే వ్యక్తిపై నమోదైన అత్యాచారం, మోసం కేసు నుంచి అతనికి విముక్తి కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది.విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరువురి మధ్య బంధం సజావుగా కొనసాగుతున్న సమయంలో జరిగిన శారీరక సాన్నిహిత్యాన్ని, ఆ బంధం ముగిసిన తర్వాత అత్యాచారంగా చిత్రీకరించడం చట్టపరంగా సమర్థనీయం కాదని పేర్కొంది. కేవలం సంబంధం విఫలమైందనే కారణంతో గతంలో ఇచ్చిన అంగీకారాన్ని నేరంగా పరిగణించలేమని తెలిపింది. వంటి అంశాలు ఉంటే వాటిని ంగా పరిగణించాల్సిందేనని స్పష్టం చేసింది. సంబంధాలు విఫలమైన ప్రతిసారీ క్రిమినల్ కేసులు నమోదు చేయడం వల్ల అత్యాచారం వంటి తీవ్రమైన నేరాల ప్రాధాన్యం తగ్గే ప్రమాదం ఉందని ధర్మాసనం హెచ్చరించింది. ఈ తీర్పు ద్వారా పరస్పర అంగీకార సంబంధాలు, లైంగిక నేరాల మధ్య స్పష్టమైన గుర్తించాలని సుప్రీంకోర్టు సూచించింది.

భారత వాయుసేన వరల్డ్ రికార్డు- 13,629 అడుగుల ఎత్తులో సైనిక రవాణా విమానం ల్యాండింగ్!



భారత వాయుసేన శనివారం రోజు ప్రపంచ రికార్డు సృష్టించింది. విమానయాన చరిత్రలోనే ఒక అసాధారణమైన మైలురాయిని అధిగమించింది. తూర్పు లద్దాఖ్‌లోని అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌లో ఐఏఎఫ్‌కు చెందిన భారీ సైనిక రవాణా విమానం ఐఎల్- 76ఎండి విజయవంతంగా ల్యాండింగ్ అయింది. ఈ రకమైన ఒక భారీ యుద్ధ విమానం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రాంతంలో సురక్షితంగా ల్యాండ్ కావడం ఇదే తొలిసారి. దీనితో భారత వైమానిక దళం సరికొత్త ప్రపంచ రికార్డు నమోదు చేసింది. సముద్రమట్టానికి దాదాపుగా 13,629 అడుగుల ఎత్తులో ఉన్న న్యోమా రన్‌వేపై జరిగిన ఈ చరిత్రాత్మక ల్యాండింగ్- భారీ సైనిక సామగ్రిని వేగంగా తరలించే భారత సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. ఎంతటి కఠినమైన భౌగోళిక వాతావరణ పరిస్థితుల్లో అయినా దేశ రక్షణ కోసం మన సైనిక, యుద్ధ విమానాలు సమర్థంగా పనిచేయగలవనే విషయం మరోసారి నిరూపితమైందని ఐఏఎఫ్ స్పష్టం చేసింది. విమానం అసాధారణ సామర్థ్యంతో పాటు సిబ్బంది నైపుణ్యం, సమష్టి పనితీరు, కఠోర శిక్షణ ఈ విజయానికి కారణమని పేర్కొంది. న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌లో ఐఎల్- 76వీణ విమానం ల్యాండ్ అయిన విషయాన్ని భారత వైమానిక దళం అధికార ప్రతినిధి ప్రకటించారు. అత్యంత సంక్లిష్టమైన పర్వత వాతావరణం, విపరీతమైన గాలుల మధ్య పైలట్లు అత్యంత కచ్చితత్వంతో ఈ రికార్డు సాధించారని ఐఏఎఫ్ ప్రతినిధి కొనియాడారు. సాధారణంగా అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు విమానాల రాకపోకలకు సవాళ్లు విసురుతుంటాయి. అలాంటి పరిస్థితుల్లో కూడా భారీ మిలిటరీ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ సురక్షితంగా ల్యాండ్ కావడం భారత సైనిక విమాన యాన సామర్థ్యాన్ని చాటిచెప్పింది. తూర్పు లద్దాఖ్‌లోని న్యోమా ప్రాంతం చైనా వాస్తవాధీన రేఖకు అత్యంత సమీపంలో ఉంది. ఈ నేపథ్యంలోనే అక్కడి వైమానిక స్థావరానికి వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యం ఉంది. 2020లో భారత్- చైనా మధ్య ఏర్పడిన సరిహద్దు ఉద్రిక్తతల అనంతరం ఉత్తర సరిహద్దు పొడవునా సైనిక మౌలిక వసతుల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీంట్లో భాగంగానే న్యోమా ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధికి పూనుకున్నారు. న్యోమా ఎయిర్‌ఫీల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు 2021లో రూ. 214 కోట్ల అంచనా వ్యయంతో ఆమోదం లభించింది. భారత సైనిక అవసరాలకు అనుగుణంగా ఎల్ఏసీ వెంట వేగంగా సామగ్రిని తరలించడం, బలగాలు, సైనిక పరికరాలను అత్యవసరంగా చేరవేయడం వంటి అవసరాలకు ఈ ఎయిర్‌ఫీల్డ్ కీలకంగా ఉంది. ఈ న్యోమా ఎయిర్‌ఫీల్డ్‌ను ఈ ప్రాంతంలోని ఎల్ఏసీకి అత్యంత సమీపంలో ఉన్న అడ్వాన్స్‌డ్ ల్యాండింగ్ గ్రౌండ్స్‌లో ఒకటిగా పరిగణిస్తున్నారు. ఇక్కడ సాధారణంగా సైనిక పరికరాల రవాణాకు రోడ్డు మార్గాలపైనా ఆధారపడాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు భారీ రవాణా విమానాలు దిగగలిగే సదుపాయం అందుబాటులోకి రావడం కీలక పరిణామం.

నేత్రదానం కోసం 28 ఏళ్లుగా అవిశ్రాంత పోరాటంనేత్రదానం కోసం 28 ఏళ్లుగా అవిశ్రాంత పోరాటం



మహారాష్ట్ర:పమాదాలు, పలు కారణాలతో చాలా మంది కంటి చూపును కోల్పోతున్నారు. అలాంటి వారికి తిరిగి చూపును ఇవ్వాలంటే నేత్రదానం చేసే వారు ఉండాలి. అందుకే నేత్రదానంపై అవగాహన కల్పించేందుకు గత 28 ఏళ్లుగా కృషి చేస్తున్నారు మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌కు చెందిన కిశోర్ సోనీ. నేత్రదానం కోసం ఒక ప్రత్యేక ఉద్యమాన్ని చేపడుతున్నారు. రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాల్లో గంటల తరబడి నిలబడి చేతిలో ప్లకార్డు పట్టుకుని, కలిసిన ప్రతి ఒక్కరికీ నేత్రదానం ప్రాముఖ్యతను వివరిస్తున్నారు. ఈ క్రమంలో సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న కిశోర్ సోనీపై ఈటీవీ భారత్ ప్రత్యేక కథనం.ఇంకా చాలా చేయాల్సి ఉంది : కిశోర్ సోనీతాను ఇప్పటి వరకు 90 లక్షల మందికి నేత్రదాన అవగాహన కరపత్రాలను పంపిణీ చేశానని కిశోర్ సోనీ వివరించారు. అయితే ఇంకా తాను చేయాల్సిన పని చాలా ఉందన్నారు. దేశంలో కోటి మందికి పైగా కంటిచూపు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అందులో 40 లక్షల మందికి కళ్లు దొరికితే, వారికి కొత్త జీవితం లభిస్తుందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో 1998లో 8,000 మంది నేత్రదానానికి ముందుకు రాగా, నేడు 'వెంకటేశ్ పరివార్' వంటి సంస్థల కృషి ఫలితంగా ఆ సంఖ్య 30,000కు పెరిగిందని చెప్పారు. అంటే ఇప్పుడు నేత్రదానానికి ముందుకొచ్చే వారి సంఖ్య నాలుగు రెట్లు పెరిగిందన్నారు. ఈ నేత్రదాన ప్రచారాన్ని గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.28 ఏళ్లుగా నిస్వార్థ సేవస్టాక్ మార్కెట్‌లో పనిచేసే కిశోర్ సోనీ నేత్రదానం నేటి కాలానికి ఎంతో అవసరమని గుర్తించి 28 ఏళ్ల క్రితం ఈ గొప్ప కార్యాన్ని మొదలుపెట్టారు. ఆయన రద్దీగా ఉండే ప్రాంతాల్లో గంటల తరబడి నిలబడి, ప్లకార్డు ప్రదర్శిస్తూ ప్రజలకు నేత్రదానం గురించి అవగాహన కల్పిస్తున్నారు. దివంగత సామాజిక కార్యకర్త బాబా ఆమ్టే చేపట్టిన సేవా కార్యక్రమాలను కిశోర్ సోనీ స్ఫూర్తిగా తీసుకున్నారు. దేశంలో నేత్రదానం చేసే వారి సంఖ్య చాలా తక్కువగా ఉందని ఒక వార్తాపత్రికలో చదివి చలించిపోయారు. అప్పుడే ప్రజల్లో నేత్రదానం గురించి అవగాహన కల్పించాలని నిర్ణయించుకున్నారు. ఆ దిశగానే గత 28 ఏళ్లుగా కృషి చేస్తున్నారు. మొదట ఛత్రపతి శంభాజీనగర్, గుల్మండి, ఔరంగ్‌పురా, క్రాంతి చౌక్ వంటి రద్దీగా ఉండే ప్రాంతాల్లో కంటి దానం ప్రాధాన్యతను వివరించారు. క్రమంగా ఆయన తన ప్రచారాన్ని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించారు. పండరీపుర్, శిర్డీ, తులజాపుర్ వంటి పుణ్యక్షేత్రాల్లో నేత్రదానం పట్ల అవగాహన కల్పించారు. అంతేకాకుండా, ఇతర రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాలకు కూడా తన ప్రచారాన్ని తీసుకెళ్లారు.

మహారాష్ట్రలో ఆహార కల్తీపై ఎఫ్‌డీఏ కొరడా.. 9 కోట్ల విలువైన సరుకు సీజ్



మహారాష్ట్ర : మహారాష్ట్రలో ఆహార కల్తీపై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) కొరడా ఝళిపించింది. కల్తీకి పాల్పడుతున్న 19 వ్యాపార సంస్థల లైసెన్సులను ఎఫ్‌డీఏ సస్పెండ్ చేసింది. లైసెన్సులు రద్దయిన వ్యాపార సంస్థల్లో పతంజలి ఆయుర్వేద్ కూడా ఉంది. అంతేకాకుండా రూ.9 కోట్ల విలువైన సరుకును కూడా సీజ్ చేసింది. స్పెషల్ ఫెస్టివ్ సీజన్‌లో భాగంగా ఏడు డివిజన్లలోని 114 చోట్ల ఎఫ్‌డీఏ సోదాలు చేసింది. 3.53 లక్షల కిలోల విలువైన కల్తీ సరుకును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో పతంజలి ఆయుర్వేద్ డిస్ట్రిబ్యూటర్ అయిన ఎంఎస్ దివ్యా మహావితారక్ నుంచి 2,279.7 లీటర్ల నెయ్యిని సీజ్ చేశారు. ఆ సరుకు విలువ రూ.20.20 లక్షలు. ఛత్రపతి సంభాజీనగర్‌లో ఆ సరుకును సీజ్ చేశారు.ఆహార భద్రత ప్రమాణాల చట్టం 2006 నిబంధనలను ఉల్లంఘించడంతో పాటు ఆహార కల్తీకి పాల్పడిన 19 వ్యాపార సంస్థల లైసెన్సులను సస్పెండ్ చేశామని అధికారులు తెలిపారు. ముంబై, అమరావతి, ఛత్రపతి శంభాజీనగర్‌లోని నమ్కీన్, స్వీట్‌మీట్, స్నైసీ తయారీ యూనిట్లలో సోదాలు చేశామని చెప్పారు. తయారీ యూనిట్లలో కంపెనీలు శుభ్రతను పాటించడం లేదని కనుగొనట్లు వెల్లడించారు. అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో ఆహార ఉత్పత్తి చేస్తున్నారని వివరించారు.

త్రిపురలో బీఎస్ఎఫ్ జవాన్లపై దాడి.. సీఎం మాణిక్ సాహా ఆగ్రహం



త్రిపుర :గర్ పరిధిలోని ఆశబరిలో సోమవారం ఉదయం ఈ దాడి జరిగింది. దాడిలో గాయపడిన జవాన్ల వద్ద నుంచి స్మగ్లర్లు తుపాకులను లాక్కునేందుకు ప్రయత్నించారు. అంతేకాకుండా ప్రభుత్వ వాహనాన్ని కూడా ధ్వంసం చేశారు. దీంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపుఉద్రిక్తత నెలకొంది. జవాన్లపై జరిగిన దాడిని త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా ఎక్స్‌లో తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. దేశ భద్రత కోసం పనిచేస్తున్న జవాన్లపై దాడి ఏమాత్రం సహించరానిదని ఆయన పేర్కొన్నారు. హింసాత్మక ఘటనలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

భారత్‌కు చేరిన 'ఐఎన్ఎస్ సుదర్శిని' నౌక: 22 వేల నాటికల్ మైళ్ల చరిత్రాత్మక యాత్ర పూర్తి!



సాహస యాత్ర 'లోకాయన్? 26'ను విజయవంతంగా పూర్తి చేసిన 'ఐఎన్?ఎస్? సుదర్శిని'కి భారత నౌకాదళం ఘనస్వాగతం పలికింది. ప్రపంచంలోని వివిధ మహాసముద్రాల గుండా 10 నెలల్లో 22వేల నాటికల్ మైళ్లకు పైగా సాగిన సుదీర్ఘ సాహసయాత్రను ముగించుకొని ఐఎన్?ఎస్? సుదర్శిని నవంబర్? 2న భారత్? తీరానికి వచ్చింది. భారత నౌకాదళ సామర్థ్యాలను, శిక్షణ ప్రమాణాలను, అంతర్జాతీయ సహకారానికి మన దేశం అందిస్తున్న ప్రాధాన్యతను చాటిచెబుతూ ఈ సుదీర్ఘయాత్ర జరిగింది."ఈ సుదీర్ఘ ప్రయాణంలో మేము 11 దేశాల్లోని 17 ఓడరేవులను సందర్శించాం. రెండు పెద్ద అంతర్జాతీయ ఈవెంట్లలో పాల్గొన్నాం. అందులో మొదటిది ఫ్రాన్స్?లో జరిగిన 'ఎస్కాల్ ఎ సెట్'. అది 400 ఏళ్ల ఫ్రాన్స్? నౌకాయాన ఉత్సవం. అదే విధంగా జులై 4న అమెరికా 250వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంది. ఇందులోనూ మేము పాల్గొన్నాం. వాస్తవానికి ఈ రెండు వేడుకలకు ఆహ్వానం అందుకున్న రెండు విదేశీ నౌకల్లో మన నౌక ఉండడం మనకు దక్కిన అతిపెద్ద గౌరవం. ఆసియా ఖండం నుంచి సగం ప్రపంచం దాటి అమెరికా వరకు ప్రయాణించిన ఏకైక నౌక ఐఎన్ఎస్ సుదర్శిని మాత్రమే. ఈ 10 నెలల్లో మేము దాదాపు 22 వేల నాటికల్? మైళ్లు ప్రయాణించాం. ఇందులో 214 రోజులు సముద్రంలోనే గడిపాం. భారతదేశానికి దూరంగా 287 రోజులు ఉన్నాం" అని ఐఎన్ఎస్ సుదర్శిని కమాండింగ్ ఆఫీసర్ రవికాంత్ నందూరి చెప్పారు.వాటర్ క్యానన్ సెల్యూట్‌సాహసయాత్ర పూర్తి చేసి స్వదేశానికి చేరుకున్న ఈ నౌకకు వాటర్ క్యానన్ సెల్యూట్ సమర్పించారు. నౌకాదళ బ్యాండ్ ప్రత్యేక ప్రదర్శనతో స్వాగతం పలికింది. మరోవైపు సుదీర్ఘ యాత్ర తర్వాత, తిరిగి వచ్చిన సిబ్బందికి స్వాగతం పలికేందుకు వారి కుటుంబ సభ్యులు జెట్టీ వద్దకు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఈ ఫ్లాగ్?-ఇన్? కార్యక్రమానికి సదరన్ నావల్? కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్?, కమాడింగ్-ఇన్-చీఫ్?, వైస్? అడ్మిరల్ సమీర్ సక్సేనా అధ్యక్షత వహించారు. నౌకా సిబ్బంది చూపిన అసాధారణ పట్టుదలను, వృత్తి నైపుణ్యాన్ని, కష్టాలను తట్టుకునే శక్తిని, విధి నిర్వహణ పట్ల వారికున్న అంకిత భావాన్ని ఆయన అభినందిం చారు. వాళ్లు మన దేశానికి, భారత నౌకాదళానికి ఎంతో కీర్తి, ప్రతిష్టలు తీసుకువచ్చారని కొనియాడారు. ఈ సాహసయాత్ర విజయవంతం కావడం అనేది మన నౌకాదళానికి ఉన్న ఉన్నత స్థాయి శిక్షణ, సముద్రయాన నైపుణ్యం, కార్యాచరణ సన్నద్ధతను ప్రతిబింబిస్తుందని సక్సేనా అన్నారు. భారతదేశపు సంపన్న నౌకాయాన వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ ప్రయాణం ఒక గొప్ప అవకాశాన్ని కల్పించిందని ఆయన పేర్కొన్నారు."లోకాయన్? 26 యాత్ర 2026 జనవరి 26న ప్రారంభమైంది. ఈ చారిత్రాత్మక ప్రయాణంలో ఐఎన్?ఎస్? సుదర్శిని ఆసియా, యూరప్?, ఆఫ్రికా, ఉత్తర అమెరికా ఖండాల్లోని 11 దేశాలను, 17 వేర్వేరు ఓడరేవులను సందర్శించింది. ఈ యాత్రలో రెండుసార్లు అట్లాంటిక్ మహాసముద్రాన్ని దాటడం జరిగింది. అంతేకాదు వివిధ రకాల సముద్ర వాతావరణాల గుండా ప్రయాణం సాగింది. మన సిబ్బందికి అందించింది" అని వైస్? అడ్మిరల్ సమీర్ సక్సేనా అన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com